


మార్గదర్శకులు
రూ॥ 120/-
పేజీలు: 130
నవచేతన పబ్లిషింగ్ హౌస్
ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 27, సంచిక: 341 | ఆదివారం | 01-06-2025 | హైదరాబాద్

Published from: **Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar** | పేజీలు: 12 | వెల రూ. 5.00


## గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ కుట్ర?

గతంలో పనిచేసినవారి కనుసన్నల్లోనే కొందరు పనిచేస్తున్నారు

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి



గురుకులాల్లో గతంలో పని చేసిన వారి కనుసన్నల్లో కొందరు పని చేస్తున్నారు. వారు తలుచుకుంటే ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతాయి. ఆహారంలో పురుగులు, ఎలుకలు కూడా వస్తాయి. ఎస్‌సి గురుకులాల్లో భారీ అవినీతి జరిగిందని ఆడిట్ రిపోర్ట్‌లో తేలింది. దీనిపైన విజిలెన్స్ విచారణను కోరుతాం. నిధులు పక్కదారి పట్టించేందుకు అడ్డగోలుగా ఖర్చు చేశారు.

05



## గోశాల ఏర్పాటుకు కమిటీ

- మొదటి దశలో వెటర్నరీ, వ్యవసాయ యూనివర్సిటీల్లో దేవాలయ భూముల్లో గోశాలలు
- కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గొద్దు
- నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని నియమించాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికను సమర్పించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని సిఎం సూచించారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, వ్యవసాయ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని, అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలని, కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గోవుల నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని తరువాయి 2లో

### రాజన్న గోశాలలో 20 కోడెలు మృతి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం : కలెక్టర్

ప్రజాపక్షం/వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న రాజన్న గోశాలలో కోడెల మృత్యువాత కలకలం రేపుతోంది. ఇప్పటికే సుమారు 20కి పైగా కోడెలు మృత్యువాత పడినట్లు సమాచారం. గోశాలలో అధికారుల పనితీరుపై పలు ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం తరువాయి 2లో




## వేగంగా కరోనా విజృంభణ

3000 చేరువలో కేసులు

అత్యధికంగా మహారాష్ట్ర, ఢిల్లీలో నమోదు

గత 24 గంటల్లో ఏడుగురు మృతి

**న్యూఢిల్లీ:** దేశంలో మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. దేశంలో మొత్తం 2,710 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. గత వారం రోజులుగా కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, తమిళనాడు, కర్నాటక వంటి రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నట్లు పేర్కొన్నారు. కేరళలో అత్యధిక కేసులు వస్తున్నట్లు తరువాయి 2లో



## పామ్ ఆయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు
# నిర్ణయం పునఃసమీక్షించాలి

- దిగుమతి సుంకాన్ని 27.5 నుంచి 40 శాతానికి పెంచాలని అభ్యర్థిస్తే తగ్గించడం బాధాకరం
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సరైంది కాదు
- కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖమంత్రి పియూష్ గోయల్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ



ప్రజాపక్షం/హైదరాబాద్

పామ్ అయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్‌కు లేఖ రాసినట్లు మంత్రి వెల్లడించారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతులపై సుంకాన్ని తగ్గించాలనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం సరైంది కాదన్నారు. ఇప్పటికే దేశీయ ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనార్థం దిగుమతి సుంకాన్ని 27.5 శాతం నుంచి 40 శాతనికి పెంచాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యర్థించినప్పటికి, దీనికి విరుద్ధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని తగ్గించడం బాధాకరమన్నారు. ఈ నిర్ణయం వల్ల ఆయిల్ పామ్ రైతులకు గెలల ధర తగ్గడంతో తరువాయి 2లో

### రైతులపై తీవ్ర ప్రభావం

రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి



కేంద్ర ప్రభుత్వం పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడం సరైంది కాదని తెలంగాణ వ్యవసాయం, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం.కోదండరెడ్డి అన్నారు. ఈ నిర్ణయం వల్ల పామ్ ఆయిల్ సాగుచేసే రైతులపై తీవ్ర ప్రభావం పడు తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పామ్ ఆయిల్ సాగును విస్తరించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తోందని, దీనితో తరువాయి 2లో



## సంక్షోభ సమయంలో దేశం ఐక్యం

ఆ ఘనత రాజ్యాంగానిదే

భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్.గవాయ్

**ప్రయాగ్‌రాజ్ (ఉత్తర్‌ప్రదేశ్) :** సంక్షోభాల సమయంలో దేశాన్ని ఐక్యంగా, బలంగాఉంచిన ఘనత రాజ్యాంగానిదే నని భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్.గవాయ్ అన్నారు. ఆయన శనివారం ఇక్కడి అలహాబాద్ హైకోర్టులో మల్టీ లెవల్ పార్కింగ్, అడ్వకేట్ ఛాంబర్స్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగించారు. రాజ్యాంగాన్ని తయారుచేసి, దాని తుది ముసాయిదాను రాజ్యాంగసభ ముందు సమర్పించినప్పుడు రాజ్యాంగాన్ని మిక్కిలి సమాఖ్య అని, మరికొంత మంది రాజ్యాంగాన్ని ఏకకేంద్రం అని అన్నారని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రం రాజ్యాంగం పూర్తిగా సమాఖ్య కానీ, పూర్తిగా ఏకకేంద్రం కానీ కాదని సమాధానం ఇచ్చారని బిఆర్.గవాయ్ తెలియజేశారు. శాంతి, యుద్ధ సమయాలలో మనల్ని ఐక్యంగా, తరువాయి 2లో



## వరంగల్ సిటీలో ఉగ్ర కదలికలు

రంగంలోకి ఎన్ఐఎ

అదుపులో ఓ వ్యక్తి

ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్

వివిధ రాష్ట్రాల్లో పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్టు దర్యాప్తు సంస్థలు గుర్తించగా, ఇప్పటికే హైదరాబాదుకు చెందిన సయ్యద్ సమీర్, విజయనగరానికి చెందిన సిరాజ్‌లను గుర్తించారు. అలహిందూఇత్తేహదుల్ ముసల్మాన్ అనే పేరుతో 38 మంది సభ్యులతో సిగ్నల్ యాప్ లో ఆ సంస్థకు చెందిన ఒక గ్రూప్ ఏర్పాటు చేయగా సౌదీలో ఉంటున్న అబూ ముసబ్ సూచనల మేరకు తరచుగా వీరంతా ఆ యాప్ లోనే మాట్లాడుకునేవారని అందులో వరంగల్, ఎల్బీనగర్ కు చెందిన పరహాన్ మొయినుద్దీన్ కూడా ఉన్నట్లు ఎన్ఐఏ సంస్థ గుర్తించినట్లు తెలుస్తోంది. సిరాజ్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఎస్సై శిక్షణ కోసం హైదరాబాద్ కు వెళ్లి విఫలం అయ్యాడని తెలుస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్ బోయగూడకు చెందిన తరువాయి 2లో

# యుద్ధ విమానం కోల్పోయాం

- పాకిస్థాన్‌తో జరిగిన సైనిక చర్యల్లో భారత్‌కు నష్టం జరిగింది
- మొదటిసారి అంగీకరించిన సిడిఎస్ చీఫ్ చౌహాన్
- విమానాల నష్టం సంఖ్య చెప్పేందుకు తిరస్కృతి
- భారత్ వ్యూహాలు మెరుగుపడాలని వెల్లడి
- దేశానికి నిజాలు చెప్పండిఃకాంగ్రెస్ డిమాండ్



**సింగపూర్ :** పాకిస్థాన్‌తో ఇటీవల జరిగిన సైనిక చర్యలో భారత్‌కు యుద్ధ విమాన నష్టం జరిగిందని భారత త్రివిధ దళాల ప్రధాన అధిపతి (డిఫెన్స్ స్టాఫ్ చీఫ్) జనరల్ అనిల్ చౌహాన్ మొదటిసారి అంగీకరించారు. ఐతే ఎంత నష్టం అనే విషయం చెప్పలేదు. సింగపూర్‌లో ఏటా జరిగే ''షాంగ్రిలా డైలాగ్'' సమావేశానికి హాజరైన చౌహాన్ బ్లూంబెర్గ్ టి.వికి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు. ''ఒక మంచి విషయం ఏమిటంటే, వ్యూహాత్మకంగా మేం చేసిన తప్పిదాలను అర్థం చేసుకోగలిగాం, పరిష్కారాలు కనిపెట్టాం, వాటిని సరిదిద్దుకుని రెండు రోజుల తర్వాత ఆ పరిష్కార మార్గాలను అమలు చేశాం, మన యుద్ధ విమానాలన్నీ సుదూరంగా లోలోపల ఉన్న లక్ష్యాలపై మళ్ళీ దాడిచేశాయి'' అని చెప్పారు. మే 7న జరిగిన ఆపరేషన్ సిందూర్–తర్వాత జరిగిన పరస్పర సైనిక చర్యలో జనరల్ చౌహాన్ కీలకపాత్ర పోషించారు. కాగా చౌహాన్ వ్యాఖ్యలపై రాజకీయ విమర్శలు చెలరేగాయి. కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అసలు ఎంత నష్టం జరిగిందో దేశానికి నిజాలు చెప్పాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. సమీక్షా కమిటీ ఏర్పాటు చేయాలని కోరింది.

''నా దృష్టిలో మన యుద్ధ విమానాన్ని వారు కూల్చివేయడం ముఖ్యం కాదు, అవి ఎందుకు కూలిపోయాయన్నది తెలుసుకోవడం ముఖ్యమైన విషయం, మన నైపుణ్యం పెరగాలి'' అని ఇంటర్వ్యూలో అనిల్ చౌహాన్ అన్నారు. భారత్ యుద్ధ వ్యూహాలు మెరుగుపడాలని అన్నారు. పాకిస్థాన్ లోలోపలికి ప్రవేశించిన భారత యుద్ధ విమానాలు గురిచూసి నిర్దేశిత లక్ష్యాలను దెబ్బతీసిన సమయంలో ఎన్ని విమానాలను భారత్ కోల్పోయిందన్న విషయాన్ని ఆయన ధృవీకరించలేదు. విదేశీగడ్డపై మొదటిసారి ఆయన చెప్పిన పాకిస్థాన్‌ను విజయవంతంగా దెబ్బతీసిన తర్వాత, ఈ సమస్యలను పునఃసమీక్షించుకున్నామన్నారు. ''మే నెలారంభంలో పాకిస్థాన్‌తో నాలుగురోజుల పాటు జరిగిన యుద్ధంలో తరువాయి 2లో

### నిజాలు రాబట్టేందుకు రివ్యూ కమిటీ

కాంగ్రెస్ డిమాండ్

సిడిఎస్ ప్రధానాధిపతి జనరల్ చౌహాన్ బ్లూంబెర్గ్ టీవీ ఇంటర్వ్యూ వెలువడిన కొద్దిసేపటికీ కాంగ్రెస్‌పార్టీ కేంద్ర ప్రభుత్వంపై 'ఎక్స్' వేదికగా ప్రశ్నలు సంధించింది. కార్గిల్ యుద్ధం తర్వాత చేసినట్టే ఇప్పుడు కూడా ఒక రివ్యూ కమిటీ నివేదిక ద్వారా అసలు నిజాలను వెల్లడించాలని కోరింది. నాలుగు రోజుల యుద్ధంలో ఎంత నష్టం జరిగిందో, ఎలాంటి నష్టాలు జరిగాయో దేశానికి నిజాలు వెల్లడించాలని కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ శనివారంనాడు డిమాండ్ చేశారు. యుద్ధ సమయంలో పాకిస్థాన్ మన విమానాలను కూల్చివేసిందా? కార్గిల్ యుద్ధం గురించి ఆయన గుర్తు చేసుకుంటూ, నాటి వాజ్‌పేయి ప్రభుత్వం 1999 జులైనెలలో కార్గిల్ సమీక్షా సంఘాన్ని నియమించిందని, ఈ కమిటీకి నాటి భారత వ్యూహాత్మక వ్యవహారాల గురు కె.సుబ్రమణ్యం నాయకత్వం వహించారని, ఆయన కుమారుడే ఈనాడు విదేశాంగమంత్రిగా వ్యవహరిస్తున్నారని జైరామ్ రమేశ్ పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధం ముగిసిన మూడు రోజులకే ఈ కమిటీ ఏర్పడిందని, చాలా వివరణాత్మకంగా ఐదు నెలల తరువాయి 2లో

## మిస్ వరల్డ్ - 25 విజేతగా ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ

ప్రజాపక్షం/హైదరాబాద్






హైదరాబాద్ వేదికగా శనివారం ప్రపంచ సుందరి ఎంపిక పోటీ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పోటీల్లో థాయిలాండ్‌కు చెందిన ఓపల్ సుచాత ప్రపంచ సుందరీమణిగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, మిస్ వరల్డ్ సిఈఓ జూలియా మోర్లీ, మాజీ ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవాలు ప్రపంచ సుందరి విజేత ఓపల్ సుచాతకు కిరీటాన్ని అలంకరించారు. ఈ పోటీలకు జ్యూరీలుగా మిస్ వరల్డ్ సిఇఓ జూలియా మోర్లీ, ప్రముఖ నటులు సోనూ సూద్, సుధారెడ్డి, రానా దగ్గుబాటి, ప్రభుత్వం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మనూషి చిల్లర్ , నమ్రత శిరోద్కర్ , మాజీ ప్రపంచ సుందరీ మణులు డోనా వాల్ష్, కరినా టర్రెల్ వ్యవహరించారు. 108 దేశాలకు చెందిన సుందరిరీమణుల క్యాట్ వాక్‌తో మొదలైన పోటీలను వివిధ విభాగాల్లో నిర్వహించారు. ఇందులో భాగంగా తరువాయి 12లో

## బిఆర్ఎస్, తెలంగాణ జాగృతి కెసిఆర్‌కు కళ్లలాంటివి

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడి

మాజీ సిఎంకు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ 4న ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటన

జూబ్లీహిల్స్‌లో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్



కెసిఆర్‌కు బిఆర్ఎస్,తెలంగాణ జాగృతి రెండు కూడా రెండు కళ్లలాంటివని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కెసిఆర్‌కు కాళేశ్వరం విషయంలో నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్టు ప్రకటించారు. జాగృతిని మరింత విస్తరిస్తామని, జాగృతి కమిటీలో కొత్తగా ఎస్‌సి, ఎస్‌టి, ముస్లిం, క్రిస్టియన్, సిక్కు విభాగాలను ఏర్పాటు చేసి, ఆయా వర్గాల కోసం ఉద్యమిస్తామని ప్రకటించారు తాను పోరాటాలు చేస్తుంటే కొంత మంది ఓర్వడం లేదని తరువాయి 2లో

## నంబాల మృతి నష్టమే

జూన్ 11 నుంచి ఆగస్టు మూడు వరకు స్మారక సభలు

**జూన్ 10న బంద్‌కు మావోయిస్టుల పిలుపు**



ప్రజాపక్షం/ఖమ్మం

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజ్ మృతి విప్లవోద్యమానికి తీవ్ర నష్టమేనని కానీ నష్టం శాశ్వతం కాదని మావోయిస్టు పార్టీ తెలిపింది. పలుమార్లు నాయకత్వాన్ని హతమార్చి రాజ్యం విప్లవోద్యమ పని అయిపోయిందని ప్రకటించిందని, కానీ అది నిజం కాలేదని ఇప్పుడు విప్లవోద్యమం బలపడుతున్నదని తెలిపారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో మీడియాకు ఒక లేఖను విడుదల చేశారు. మే 21న భారత విప్లవోద్యమ చరిత్రలో చీకటి రోజని ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి బసవరాజ్ సహా 27 మంది వివిధ స్థాయిల్లో ఉన్న నాయకత్వాన్ని, సభ్యులను భారత సైన్యం, పారామిలటరి, కమాండో బలగాలు హత్య చేశాయని ఆ లేఖలో తరువాయి 12లో




## ఆహారం, మందులు అడ్డుకోవడం దుర్మార్గం

- ఆకలితో అలమటిస్తున్న గాజా వాసులకు వెంటనే సాయం అందేలా ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తేవాలి
- పాలస్తీనా ప్రజలపై అమానవీయ బాంబు దాడులు తక్షణం నిలిపివేయాలి
- రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్

పాలస్తీనా ప్రజలపై కొనసాగిస్తున్న అమానవీయ బాంబుల దాడిని తక్షణమే ని లిపివేయాలని, ఆకలితో ఆలమటిస్తున్న ప్రజలకు తక్షణ సహాయం అందే విధంగా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలని రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. యుద్ధం పేరుతో గాజాలో పౌర నివాసాలు, ఆసుపత్రులపై తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## పాకిస్థాన్‌లో 34 మంది ఉగ్రవాదులు అరెస్ట్

**లాహోర్ :** పాకిస్థాన్‌లో భారీ దాడి సన్నద్ధమవుతున్న ఉగ్రవాదుల ప్రయత్నం విఫలమైంది. వివిధ భద్రతావిభాగాలు చేసిన గాలింపు చర్యల్లో 34 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. పాకిస్థాన్‌లోని పంజాబ్ రాష్ట్రంలో శాంతిభద్రతల సంస్థలు గూఢచారి కార్యకలాపాలను ఆధారంగా చేసుకుని వివిధ జిల్లాలలో 415 ఆపరేషన్స్ చేశాయి. ఈ దాడుల్లో అరెస్టయిన ఉగ్రవాదులలో ఎక్కువమంది నిషేధిత తెహ్రిక్ ఏ లాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) గ్రూప్‌కు చెందినవారే. అరెస్టయిన వారిలో ముగ్గురు అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాదులుగా పాకిస్థాన్ ఉగ్రవాద వ్యతిరేక విభాగం ప్రకటించింది. భద్రతాదళాలు, ఇతర రక్షణ వి భాగాలకు చెందినవారిపై దాడులు చేయడం లక్ష్యంగా ఉగ్రవాదులు భావించినప్పటికీ గాలింపు చర్యలవల్ల వారి ప్రయత్నం విఫలమైంది. వివిధ జిల్లాలలో శాంతి భద్రతల అధికారులు, ముఖ్యమైన భవనాలపై దాడులు చేయాలని ఉగ్రవాదులు ప్రణాళిక చేసుకున్నారని అధికారులు చెప్పారు. ఈ దాడుల్లో 5,841 గ్రాముల పేలుడు పదార్థాలను, 19 డెటొనేటర్లను, 51 అడుగుల సేఫ్టీ ఫ్యూజ్ వైర్‌ను, చేతి బాంబులను స్వాధీనం చేసుకున్నారు.

## నిందలు, సందేహాల మధ్య ఇస్తాంబుల్‌లో రేపు ఉక్రేన్—రష్యా చర్చలు





**ఇస్తాంబుల్ :** సందేహాలు, పరస్పర నిందలు, అనుమానాస్పద వాతావరణం మధ్య ఉక్రేన్—రష్యా మధ్య సోమవారం నాడు ఇస్తాంబుల్‌లో రెండో విడత ముఖాముఖీ చర్చలకు రంగం సిద్ధమైంది. ఇస్తాంబుల్‌లో తగిన ఏర్పాట్లు కూడా చేశారు. ఐతే తుర్కియే (టర్కీ) మధ్యవర్తిత్వాన్ని, చర్చల్లో జోక్యాన్ని అనుమతించేదిలేదని రష్యా నిర్ద్వంద్వంగా ప్రకటించింది. ఈ చర్చల్లో పాల్గొనేందుకు ఉక్రేన్ సుముఖత వ్యక్తం చేస్తున్నప్పటికీ అనేక సందేహాలు వ్యక్తం చేస్తోంది. ఉక్రేన్‌లో సమస్య మూలకారణాలు పరిష్కరించేందుకు రష్యా ఒక పూర్తిస్థాయి మెమొరాండంను సిద్ధం చేసింది. ఉక్రేన్ కూడా రెండో విడత చర్చలకు సంసిద్ధత ప్రకటించింది. రెండో విడత చర్చలను కూడా ఫలితం లేకుండా చేసేందుకు రష్యా ప్రయత్నం చేస్తోందని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ముందుగానే ఆరోపణలు ప్రారంభించారు. ఇస్తాంబుల్‌లో చర్చలకు సంబంధించిన షరతులు, నిబంధనలు సంబంధిత లిఖితపూర్వక మెమొరాండంను ఇప్పటివరకూ రష్యా తమకు ఇవ్వలేదని జెలెన్స్కీ విమర్శించారు. ''ఏదైనా ఒక సమావేశం అర్థవంతంగా జరగాలి, ఎజెండా స్పష్టంగా ఉండాలి, సంప్రదింపులకు సంబంధించిన ఎజెండాను స్పష్టంగా రూపొందించాలి, ఉక్రేన్ తన సంసిద్ధతను, ప్రతిపాదనలను రష్యాకు పంపింది, కాల్పుల విరమణకు సంసిద్ధత ప్రకటించింది'' అని జెలెన్స్కీ పేర్కొన్నారు. 2022 ఫిబవరిలో ఉక్రేన్‌పై రష్యా పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించింది. 2014లో రష్యా స్వాధీనం చేసుకున్న దక్షిణ క్రిమియా పెనిన్‌సులా ప్రాంతంలోసహా ఇప్పటివరకూ 20 శాతం ఉక్రేన్ భూభాగం రష్యా ఆక్రమణలో ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్యవర్తిగా రష్యాను ఒప్పించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఐతే చర్చలకు పుతిన్ పెద్ద ఆటంకంగా ఉన్నారన్న విషయాన్ని ట్రంప్ తిరస్కరించారు.

### 24 గంటల్లో 1425 మంది ఉక్రేన్ దళాలు మృతి

గడచిన ఇరవైనాలుగు గంటల్లో ఉక్రేన్‌పై చేసిన దాడుల్లో 1,425 మంది ఆ దేశ సైనికులు మరణించి ఉంటారనిఇ రష్యా రక్షణశాఖ ప్రకటించింది. టాస్ వార్తాసంస్థ శనివారం నాడు ఈ ఈ విషయం వెల్లడించింది. ఈ దాడుల్లో రెండు యుద్ధ టాంకులు, 18 సాయుధబలగాల వాహనాలు కూడా ధ్వంసమైనట్లు తెలిపింది. దాడుల్లో భాగంగా ఉత్తర ప్రాంతంలో 225 మంది ఉక్రేన్ సైనికులను వధించినట్లు పేర్కొంది. ఉక్రేన్‌పై రష్యా శనివారంనాడు చేసిన దాడుల్లో ఇద్దరు పౌరులు మరణించారు. వీరిలో తొమ్మిదేళ్ళ బాలిక ఉంది. ఒకవైపు చర్చలకు సన్నాహాలు జరుగుతుండగా మరోవైపు దాడులు కొనసాగుతున్న దశలో ఉక్రేన్ ప్రతినిధులు ఇస్లాంబుల్ చర్చలకు హాజరవుతారన్న విషయంపై సందిగ్ధత ఏర్పడింది. రష్యా దళాలు 109 డ్రోన్లు, 5 క్షిపణులను ఉక్రేన్‌పై ప్రయోగించింది. వీటిల్లో 42 డ్రోన్లను ఉక్రేన్ కూల్చివేసింది. డోనెట్స్క ప్రాంతంలోని ఉక్రేన్ గ్రామం నోవోపిల్, సుమీ రీజియన్‌లోని ఒడొలాగీ గ్రామాలను విముక్తి చేసినట్లు రష్యా రక్షణమంత్రిత్వశాఖ ప్రకటించింది.

## భూగోళ ఆకలిరాజ్యం పాలస్తీనా

ఐక్యరాజ్యసమితి ఆందోళన



**గాజా :** భూగోళంపై ఒక పూర్తి ఆకలిరాజ్యం పాలస్తీనా భూభాగమేనని, అక్కడి ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. గాజాలో పాలస్తినా ప్రజలు నూటికి నూరు శాతం ఆకలితో అలమటిస్తున్నారని పేర్కొంది. గాజా ప్రాంతం పూర్తిగా దిగ్బంధనంలో ఉందని, ఆహార సరఫరా లోపలికి వెళ్ళడంలేదని, వెళ్ళిన ఆహార సరఫరాలు కేవలం పరిమితంగానే ఉన్నాయని ఐక్యరాజ్యసమితి మానవతా వ్యవహారాల సమన్వయ కార్యాలయం (ఓసిహెచ్‌ఎ) ఒక ప్రకటనలో పేర్కొంది. గాజాలో యుద్ధాన్ని నివారించేందుకు గడచిన ఇరవై నెలలుగా సంప్రదింపులు జరుగుతూనే ఉన్నాయనీ, కానీ వాటికి అంతూదరీ లేకుండా పోయిందనీ, ఇప్పుడు గాజా ప్రాంతం భూగోళంపై ఒక ఆకలి రాజ్యంగా మారిందని పేర్కొంది. మార్చి ఒకటో తేదీతో ఇజ్రాయెల్—హమాస్ మధ్య 45 రోజుల కాల్పుల విరమన ఒప్పందం ముగిసిపోయిన తర్వాత తిరిగి చర్చల ద్వారా ఒప్పందాన్ని పునరుద్ధరించాలని హమాస్ కోరింది. కానీ ఇజ్రాయెల్ అందుకు తిరస్కరించింది. యథాతథంగా కాల్పుల విరమణను కొనసాగించాలని కోరింది. ఈ విషయంలో విభేదాలు తలెత్తాయి. మధ్యలో ఇజ్రాయెల్—హమాస్ కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతూ పరస్పర ఆరోపణలు చేసుకుంటూ వచ్చాయి. అతికష్టంమీద 45 రోజుల కాల్పుల విరమణ గడువు పూర్తయ్యాక మార్చి రెండో తేదీ నుండి గాజాలోకి ఆహారసరఫరాను నిలిపివేస్తూ ఇజ్రాయెల్ నిఘాను పెంచింది. అప్పటినుండీ ఈనాటి వరకూ గాజాలోకి ఆహార సరఫరా లేకపోవడంతో 20.30 లక్షలమంది ప్రజలు కరువు కాటక పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల ఇజ్రాయెల్ దయతలచినప్పటికీ ఆహారసరఫరా మాత్రం సరిగ్గా జరగడంలేదు. బయట నుండి అంతర్జాతీయ ఆహార సరఫరాను అడ్డుకోవడం ఒక యుద్ధవ్యూహంగా ఇజ్రాయెల్ అమలు చేస్తున్నది. ఇదిలా ఉండగా గడచిన 24 గంటల్లో గాజాపై ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో 60 మంది పాలస్తీనియన్లు మరణించారు.

## తైవాన్ స్వాధీనానికి చైనా యత్నాలు

ఆసియా దేశాలు రక్షణ బడ్జెట్ పెంచాలిఃహెగ్సెత్



**సింగపూర్ :** తైవాన్‌కు చైనాదేశం అతిపెద్ద బెడదగా మారిందని ఈ పూర్వరంగంలో ఆసియా దేశాలు తమ తమ రక్షణ బడ్జెట్‌లను గణనీయంగా పెంచాలని అమెరికా రక్షణశాఖామంత్రి పీట్ హెగ్సెత్ అన్నారు. 2027 నాటికి తైవాన్‌పై దాడిచేసి స్వాధీనం చేసుకోవాలని చైనా సైన్యానికి ఆ దేశ అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఒక తుది గడువు తేదీ నిర్ణయించారని, ఆసియా దేశాలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. సింగపూర్‌లో జరిగిన ఆసియా దేశాల సైనికాధికారుల ఉన్నతస్థాయా సమావేశం హెగ్సెత్ మాట్లాడుతూ, ఆసియా ప్రాంతంలో చైనా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. హెగ్సెత్ విమర్శలకు చైనా ఇంకా ప్రతిస్పందించలేదు. తైవాన్‌తో చైనా యుద్ధాన్ని నివారించేందుకు ఆసియా దేశాలు రక్షణ బడ్జెట్‌లను పెంచుకోవాలనీ, ఈ విషయంలో అమెరికాతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. చైనా గొంతు నొక్కేయాలనో, ఆధిపత్యం చెలాయించాలనో అమెరికా ప్రయత్నం చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. తైవాన్ స్వాతంత్ర్యానికి చైనా పెద్ద సమస్యగా మారిందన్నారు. ఆసియానుండి వైదొలగేందుకు అమెరికా సిద్ధంగా లేదని, అదే సమయంలో ఆసియాలో అమెరికా మిత్రదేశాలకు ఎలాంటి బెదిరింపులు ఎదురైనా సహించబోమని ఆయన హెచ్చరించారు. ఏటా జరిగే 'షాంగ్రిలా డైలాగ్' సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, స్వయంపాలిత తైవాన్ ద్వీపం తనదేనని చైనా వాదిస్తోందని, తైవాన్‌పై గనుక చైనా దాడి చేస్తే అస్థిరపరిస్థితి ఏర్పడుతుందని చాలా దేశాల భయపడుతున్న విషయాన్ని చైనా ప్రభుత్వం కూడా తోసిపుచ్చడంలేదని ఆయన అన్నారు. కాగా అమెరికా అధికారులు చాలాకాలంగా 2027లోపు తైవాన్‌పై చైనా దాడి అంటూ ప్రచారం చేస్తున్నారు. కానీ చైనా మాత్రం దానిపై స్పందించడంలేదు.

## నైజీరియాలో వరదలుః123 మంది మృతి



**అబుజ :** నైజీరియాలో వరదలవల్ల 123 మంది మరణించారు. ఉత్తర నైజీరియాలో ఆకస్మిక వాతావరణ మార్పులవల్ల శుక్రవారం తెల్లవారు జామునుండీ ఆకస్మికంగా కురిసిన భారీవర్షాలతో ఆ ప్రాంతమంతా నీరు వరదలెత్తింది. మార్కెట్ ప్రాంతం మునిగిపోవడంతో రైతుల సరుకులన్నీ కొట్టుకుపోయాయి. ఈ వరదలకు 123 మంది మరణించినట్లు అధికారులు చెప్పారు. ఈ మృతులసంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. రైతులు తమ సరుకులను వ్యాపారులకు విక్రయించేందుకు దక్షిణ నైజీరియా నుండి ఉత్తర నైజీరియా ప్రాంతానికి తీసుకువస్తారు.సోషల్‌మీడియాలో ఈ భారీ వర్షాలకు సంబంధించిన వీడియోలో, వార్తలు వరదలా వస్తున్నాయి. ప్రజలు ఒకరికి మరొకరు సహాయం చేసుకుంటున్న దృశ్యాలు వీడియోల్లో పోస్టింగులు చేశారు. ''మేం అందరం చాలా ఆస్తులు పోగొట్టుకున్నాం, ప్రాణాలు పోగొట్టుకున్నాం, మా రైతు ఉత్పత్తులన్నీ నాశనమయ్యాయి, తీవ్రంగా నష్టపోయాం అని మోక్వా నివాసి కజీమ్ మహ్మద్ వాపోయారు. మోక్వాలో వ్యాపారులందరూ ఉంటారు. అక్కడే రైతుల ఆహార పంటలను కొనుగోలు చేస్తారు.

## యుద్ధ విమానం కోల్పోయాం

(మొదటి పేజీ తరువాయి)

భారత్ యుద్ధ విమానాలను కోల్పోయిందా?'' అని బ్లూంబెర్గ్ ఇంటర్వ్యూలో చౌహాన్‌ను ప్రశ్నించినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. 'ఆపరేషన్ సిందూర్'లో ఆరు భారత్ యుద్ధ విమానాలను కూల్చివేశామని పాకిస్థాన్ చేస్తున్న ప్రచారం ''పూర్తి అబద్ధం'' అన్నారు. ఐతే ఎన్ని యుద్ధ విమానాలను భారత్ కోల్పోయిందన్న సంఖ్యను చెప్పడానికి ఆయన తిరస్కరించారు. పాకిస్థాన్ చెబుతున్న సంఖ్యను ఆయన ఖండించారు. ఎందుకు యుద్ధవిమానాన్ని నష్టపోయామన్న విషయమే మనకు చాలా ముఖ్యమైన విషయమని అన్నారు.భారతదేశం తన యుద్ధవ్యూహాలను మెరుగుపరచుకోవాలి, తిరిగి పాకిస్థాన్‌ను దెబ్బతీయాల్సిన అవసరం ఉందని సిడిఎస్ జనరల్ చౌహాన్ అన్నారు. ఇంతకుముందు కూడా భారత వైమానికదళ డైరెక్టర్ జనరల్ (ఎయిర్ ఆపరేషన్స్) ఎయిర్ మార్షల్ ఎ.కె.భారతి మాట్లాడుతూ, ''నష్టాలు అనేవి పోరాటంలో ఒక భాగం, ఐతే మన వైమానికదళ పైలట్లు అందరూ సురక్షితంగా దేశానికి తిరిగి వచ్చారు'' అని మే 11వ తేదీన మీడియావద్ద వ్యాఖ్యానించారు. చౌహాన్ మాటలను పాకిస్థాన్,చైనా మీడియా వక్రీకరించి ప్రచారం చేయడం ప్రారంభించింది. లెక్కకు మించినన్ని యుద్ధ విమానాలను కోల్పోయినట్లు భారతదేశ ఉన్నత సైనికాధికారి బ్లూంబెర్గ్ ఇంటర్వ్యూలో మొదటిసారి అంగీకరించారని చైనా మీడియా ప్రకటించింది. పాకిస్థాన్ మీడియా చేస్తున్న ప్రచారం ప్రకారం, ఫ్రాన్స్‌కు చెందిన మూడు అడ్వాన్స్‌డ్ రాఫెల్ విమానాలతోపాటు ఆరు యుద్ధవిమానాలను పాకిస్థాన్ కూల్చివేసిందని డాన్ పత్రిక గడచిన ఇరవై రోజులుగా ప్రచారం చేస్తోంది. దీంతో భారతదేశంలో 'డాన్ పత్రిక' ఛానల్ కార్యకలాపాలను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. ఇప్పుడూ బ్లూంబెర్గ్ ఇంటర్వ్యూలో చౌహాన్ చేసిన వ్యాఖ్యలను కూడా దాయాది మీడియా, దాని మిత్రదేశాలు వక్రీకరించడం ప్రారంభించాయి.

## నిజాలు రాబట్టేందుకు సమీక్షా కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

తర్వాత కమిటీ తన నివేదికను సమర్పించిందని గుర్తుచేశారు. 2000 సంవత్సరం ఫిబ్రవరి 23వ తేదీన ఈ కమిటీ కార్గిల్ నష్టం నివేదికను పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టిందని, ఇప్పుడు కూడా అదే తరహాలో మోదీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐతే'ద ఎకనామిస్ట్' డిఫెన్స్ ఎడిటర్ శశాంక్ జోషి ఈ రాజకీయ విమర్శలపై వ్యాఖ్యానిస్తూ, సరైన ముందస్తు ఏర్పాట్లు లేకపోవడంవల్ల భారత వైమానిక దళం బహుశా ఆపరేషన్ సిందూర్ మొదటిరోజు రాత్రే ఒక యుద్ధ విమానాన్ని కోల్పోయి ఉంటుందని అన్నారు. పాశ్చాత్యదేశాల విశ్లేషణకు అనుగుణంగా జోషీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్టింగ్ చేస్తూ, చౌహాన్‌తో ఏకీభవించారు. మొదట జరిగిన నష్టాలపై సమీక్ష జరగాలన్నారు.

### ప్రభుత్వం జవాబుదారీ వహించాలి

కాంగ్రెస్ నాయకుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి సిడిఎస్ ప్రధానాధిపతి చౌహాన్ లక్ష్యంగా విమర్శలు చేశారు. ఈ యుద్ధ విమానం సైనిక చర్య సమయంలో కూలిపోయిందా? లేక ఆపరేషన్ సిందూర్ నిర్దేశిత దాడుల సందర్భంగా కూలిపోయిందా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ విషయంలో జవాబుదారీ వహించాలన్నారు. ఎంతో బాహాటంగా దాపరికం లేకుండా ప్రభుత్వం నిజాలు చెప్పాలన్నారు. ''ఇది దేశభక్తికి సంబంధించిన విషయం కాదు, మేం అంతకంటే దేశభక్తులం, దేశంకోసం, దేశ సమగ్రతకోసం గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలు చేసింది, ఎన్నో కష్టాలు పడింది, ఇప్పుడు చెబుతున్న విషయాలు దిగ్భ్రాంతికరం గా ఉన్నాయి, ఇలాంటివాళ్ళు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు'' అని ఉత్తమ్ కుమార్‌రె డ్డి విమర్శించారు. మన సైన్యం ఎంతో గొప్ప సేవలు చేసిందని, వారి కృషి గర్వకారణమని, వారికి శాల్యూట్ చేస్తూ కాంగ్రెస్ అభినందనలు తెలియజేస్తోందన్నారు.

## ఉగ్ర కదలికలు (మొదటి పేజీ తరువాయి)

సయ్యద్ సమీర్‌తో పరిచయం ఏర్పడింది. కాగా, సమీర్ ద్వారా వరంగల్ కు చెందిన పరహాన్ మొయినుద్దీన్ కు కూడా పరిచయం ఏర్పడిందన్నారు. వీరంతా జిహాది చర్యల్లో భాగంగా అవసరమైతే ప్రాణ త్యాగం చేయాలని నిర్ణయించుకున్నట్లు ఎన్ఐఏ తనిఖీల్లో వెలుగు చూసినట్లు సమాచారం. అయితే ఎన్ఐఏ దర్యాప్తులో వరంగల్‌కు చెందిన పరహన్ మొయినుద్దీన్, వరంగల్‌కు చెందిన మరో ఇద్దరి పేర్లు చెప్పాడని, వారి ఇళ్లలో కూడా శుక్రవారం తనిఖీలు చేసినట్లు సమాచారం.

## దేశం ఐక్యం

(మొదటి పేజీ తరువాయి)

బలంగా ఉంచే రాజ్యాంగాన్ని మనం దేశానికి ఇచ్చామని మాత్రం నేను మీకు చెప్పదలచానని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగం కారణంగా భారతదేశం అభివృద్ధిపథంలో పయనించిందని గవాయ్ చెప్పారు.'ఈ రోజు మనం మన పొరుగు దేశాల పరిస్థితి చూస్తున్నాం. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం అభివృద్ధిపథం వైపు ప్రయాణిస్తుందన్నది వాస్తవం. ఈ ఘనత రాజ్యాంగానికి మాత్రమే దక్కాలి' అని సిజెఐ ఆకాంక్షించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75ఏళ్ల ప్రస్థానం సాగిస్తున్న నేపథ్యంలో శాసనసభ, కార్యనిర్వాహక వ్యవస్థ, న్యాయవ్యవస్థలు సామాజిక, ఆర్థిక సమానత్వాన్ని తీసుకురావడానికి అవి చాలా దోహదపడ్డాయని గవాయ్ చెప్పారు. 'న్యాయం అవసరమైన చివరి పౌర దేశాన్ని చేరుకోవడం మన ప్రాథమిక కర్తవ్యం. అది శాసనవ్యవస్థ అయినా, కార్యనిర్వాహక వ్యవస్థ అయినా, న్యాయవ్యవస్థ అయినా ప్రతీ ఒక్కరూ ఆ పౌరుడని చేరుకోవాల్సిందే' అని సిజెఐ సభను ఉద్దేశించి అన్నారు. భూసంస్కరణల గురించి ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. భూస్వాముల నుంచి భూమిని తీసుకుని ఆ భూమిని భూమిలేని వ్యక్తులకు ఇవ్వడమే భూసంస్కరణల ముఖ్యోద్దేశమని బిఆర్.గవాయ్ వివరించారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు రెండూ రాజ్యాంగానికి ఆత్మ అని ఈ ధర్మాసనం కూడా చెప్పిందని సిజెఐ చెప్పారు. ఈ రెండు రాజ్యాంగం అనే బంగారు రథానికి రెండు చక్రాలు. మీరు ఈ రథంలోని ఒక చక్రాన్ని ఆపివేస్తే మొత్తం రథమే ఆగిపోతుంది అని గవాయ్ తెలియజేవారు. ఈ రోజు అలహాబాద్ హైకోర్టు మొత్తం దేశానికే ఒక మంచి రోల్ మోడల్‌గా నిలిచిందని, జడ్జిలు తమ 12 బంగళాలను న్యాయవాద సోదరుల బార్ కోసం (కాంప్లెక్స్ నిర్మాణం) ఖాళీ చేసి ఆదర్శంగా ని లిచారని సిజెఐ ప్రస్తుతించారు.

## కెసిఆర్‌కు కళ్లలాంటివి

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. హైదరాబాద్, బంజారాహిల్స్‌లోని తన నివాసం పక్కనే 'తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని' కవిత శనివారం ప్రారంభించారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన తర్వాత అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కార్యాలయంలో మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ గోదావరి జలాల్లో తెలంగాణకు 200 టిఎంసిల హక్కు ఉండాలనే కెసిఆర్ రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని వివరించారు. ప్రతీ ఏడాది 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందించినందుకు కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారా ? , లేదా కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను చేసినందుకు నోటీసులు ఇచ్చారా ? అని ఆమె ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషనా..?, లేదా కాంగ్రెస్ కమిషనా ? అని అన్నారు. కెసిఆర్‌పై ఈగ వాలినా ఊరుకోబోమని హెచ్చరించారు. జై తెలంగాణ అని నినాదం చేయని రేవంత్ రెడ్డి సిఎం కావడం మన ఖర్మ అని, కనీసం ఇప్పటికైనా జూన్ 2న జై తెలంగాణ అని అనాలని, అమరులకు నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. జై తెలంగాణ అనని వారికి, అమర వీరులకు నివాళులు అర్పించని వారు సిఎం కుర్చీలో కూర్చునే అర్హత లేదన్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం ప్రారంభిస్తున్న పథకానికి 'రాజీవ్ యువ వికాసం' అని రాజీవ్ పేరు ఎందుకు పెట్టారని, రాజీవ్‌గాంధీకి తెలంగాణకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజీవ్ వికాసం పేరును మార్చి, అమరులైన శ్రీకాంత చారి లేదా యాది రెడ్డి లేదా ప్రజాకవి కాళోజి, మాజీ ప్రధాని పివి.నరసింహా రావు పేరు పెట్టాలని కవిత సూచించారు. తెలంగాణ వాటాగా ఉన్న నీటిని ఎపి తరలించుకుపోతుంటే సిఎం రేవంత్ రెడ్డి మాట్లడని పరిస్థితి ఏర్పడిందని, ఎపి సిఎం చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి నీళ్లు తరలించాలనుకుంటున్నా తెలంగాణ సిఎం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు. సిఎం ఎందుకు అంత బలహీనంగా ఉన్నారన్నారు. పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డిని కవిత ప్రశ్నించారు. కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టాలని ప్రతిపాదించారని, కానీ ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్చంపల్లి నుంచి చేపడుతామని చెప్పిందని కవిత వివరించారు. ప్రస్తుతం పోలవరం నుంచి 200 టిఎంసిల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. గోదావరి నీళ్లను తెలంగాణకు శాశ్వతంగా దూరంకానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నీటి విషయంలో జూన్ 2న సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని,అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని సిఎం డిమాండ్ చేయాలని సూచించారు.

### బిసి బిల్లును డీఫ్రీడ్జ్‌లో పెడితే బిజెపికి సెగ తప్పదు

బిసి బిల్లును డీ ఫ్రిడ్జ్‌లో పెట్టేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తే బిజెపికి సెగ తాకే విధంగా, రైల్ రోకో వంటి కార్యక్రమాలను చేడుతామని హెచ్చరించారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు,మహిళలకు రూ 2500, ఆడపిల్లలకు స్కూటీలు సాధించే వరకు జాగృతి పోరాటం చేస్తుందని తెలిపారు. గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడకపోతే తెలంగాణ జాగృతి పవర్‌ను చూపిస్తామని హెచ్చరించారు.

## నిర్ణయం పునఃసమీక్షించాలి

(మొదటి పేజీ తరువాయి)

పాటు దీర్ఘకాలికంగా దేశీయ ఆయిల్ పామ్ సాగుపై తీవ్రం ప్రభావం చూపనుందన్నారు. ప్రస్తుతం సాగు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్రాలు, రైతులకు తగిన ప్రోత్సాహం కల్పిస్తూ, ఈ పంట సాగు పెంపుపై దృష్టిసారిస్తున్న తరుణంలో, కేంద్ర నిర్ణయం రైతుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా ఉందని మంత్రి తెలిపారు. ఈ దిగుమతి సుంకం తగ్గింపు వల్ల కొత్తగా ఆయిల్ పామ్ సాగు ప్రారంభించాలనుకునే రైతులు వెనక్కి తగ్గే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం స్వదేశీ నూనె ఉత్పత్తిని ప్రోత్సహించాలన్నా కేంద్ర రాష్ట్రాల ఉద్దేశ్యాలకు పూర్తిగా విరుద్ధమని ఉంటుం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పాము సాగును ప్రోత్సహించేందుకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెద్ద ఎత్తున రైతుల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిగుమతి సుంకాన్ని తగ్గించాలన్న నిర్ణయంతో ఈ కార్యక్రమాలన్ని వృధా అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో,క్రూడ్ పామ్ ఆయిల్ పై దిగుమతి సుంకం తగ్గింపు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు. ఈ అంశంపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ కు సైతం లేఖ రాశామని తెలిపారు. రైతుల ఆకాంక్షలు నిలబెట్టడంకోసం, దేశ ఆత్మనిర్భరత లక్ష్యాన్ని సాధించేందుకు ఆయిల్ పామ్ వంటి నూనె పంటల ఉత్పత్తికి భరోసా కల్పించే విధానాలను అమలు చేయాలని కేంద్రాన్ని కోరామని మంత్రి తెలిపారు.

### ఆయిల్ పామ్‌ను విత్తన చట్టంలోకి తేవాలి : ఉమామహేశ్వర రెడ్డి

ఆయిల్ పామ్ మొక్కలను కూడా విత్తన చట్టం పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వారావుపేట జోన్ ఆయిల్ పామ్ గ్రోవర్స్ సొసైటీ అధ్యక్షులు ఉమామహేశ్వర రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. టిజి ఆయిల్ ఫెడ్ అన్ని కంపెని కార్యకలాపాలపై, అక్రమ ఆర్థిక లావాదేవీలపై కేంద్రప్రభుత్వ సంస్థలతో విచారణ జరిపించాలని కోరారు. 2016 నుంచి 2023 కాలంలో సరఫరా చేసిన విత్తనాల వల్ల నష్టపోయిన ఆయిల్‌పామ్ రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం పలువురు రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ కొంతమంది అధికారులు ఆయిల్ ఫెడ్‌ను నిర్వీర్యం చేసి నష్టాలపాలు చేసే కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ పరిశ్రమ అభివృద్ధి, ఆయిల్ పామ్ రైతుల శ్రేయస్సు కోసం తమ సమాఖ్య కృషి చేస్తున్నదన్నారు. ఆయిల్ పామ్ విస్తరణకు ఆయిల్ ఫెడ్ కొత్త విత్తనాలతో నర్సరీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ కాంట్రాక్టర్ వ్యవస్థను టిజి ఆయిల్ ఫెడ్ నర్సరీల నుంచి తొలగించాలన్నారు. ఆయిల్ పామ్ రిఫైనరీని భద్రాద్రి కొత్తగూడం జిల్లాలోనే నిర్మించాలని, ఆయిల్ పామ్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. 2016—2022 ఆయిల్ ఫెడ్ నర్సరీలలో కాంట్రాక్ట్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని కర్లింగ్ మొక్కలను రైతుల తోటలోకి రావటానికి కారణమైన కాంట్రాక్టర్, అధికారులపై విచారణ చేపట్టాలని, వారిని ఆయిల్ ఫెడ్ నుంచి తొలగించడంతో పాటు రైతులకు వాటిల్లిన నష్టాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.

## తీవ్ర ప్రభావం (మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో రైతులు పామ్ ఆయిల్ సాగు చేయడానికి ముందుకొస్తున్న తరుణంలో కేంద్రం పామ్ ఆయిల్ దిగుమతిపై సుంకం తగ్గించడం సరైన నిర్ణయం కాదన్నారు. ఇది దిగుమతి చేసుకునే పరిశ్రమలకు మాత్రం లాభం చేరుకుర్చనుందని తెలిపారు. ఒకపక్కన రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ, సబ్సిడీలు ఇస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం పిడుగులాంటి ఈ నిర్ణయం పామ్ ఆయిల్ తోటల రైతులకు నష్టం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం గతంలో కూడా మల్టీనేషనల్ కంపెనీలకు దిగుమతి సుంకం తగ్గించి కంపెనీలకు లాభాలు చేకూర్చిపెట్టింది. ఈ దిగుమతి, ఎగుమతి పాలసీ.. పామ్ ఆయిల్ తోటల వ్యవసాయంపైన ప్రభావం పడకుండా ఉండాలి అంటే .. కేంద్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి, రైతులను కూడా భాగసామ్యం చేసి నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు.

## విజృంభణ (మొదటి పేజీ తరువాయి)

తెలిపింది. మహారాష్ట్ర, ఢిల్లీ తరువాత స్థానంలో ఉన్నాయి. నాలుగు రోజుల్లోనే కేసులు వేగంగా పెరిగినట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. దేశంలో మే 26న మొత్తం 1,010 కేసులు నమోదవగా... మే 30 నాటికి మొత్తం 2,710కు పెరిగినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ శనివారం వెల్లడించింది. కరోనా కొత్త వేరియంట్లపై భయాందోళనలు అవసరం లేదని, ఇన్ఫెక్షన్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. డేటాబోర్డులో వెల్లడించిన సమాచారం ప్రకారం దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 2,710గా ఉండగా, కేరళలో అత్యధికంగా 1,147 కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294, గుజరాత్‌లో 223, తమిళనాడులో 148, కర్నాటకలో 148, పశ్చిమబెంగాల్‌లో 116, రాజస్థాన్‌లో 51 కేసులు, ఉత్తరప్రదేశ్‌లో 42, పుదుచ్చేరిలో 25, హర్యానాలో 20, ఆంధ్రప్రదేశ్‌లో 16, మధ్యప్రదేశ్‌లో 10, గోవాలో 7, ఒడిశా, పంజాబ్, జమ్మూకశ్మీర్‌లో నాలుగు చొప్పున కేసులు నమోదయ్యాయి. తెలంగాణ, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్ రాష్ట్రాలలో మూడు కేసుల వంతున నమోదవగా... మిజోరం, అసోంలో చెరో ఇద్దరు ఈ ఇన్ఫెక్షన్ బారిన పడినట్లు తెలుస్తోంది. మే 25తో ముగిసిన వారంలో ఇన్ఫెక్షన్లు ఐదు రెట్లు పెరిగి 1,000 మార్క్‌ను దాటినట్లు వెల్లడించింది. మరోవైపు వైరస్ వ్యాప్తితోపాటు మరణాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి. గత 24 గంటల వ్యవధిలో ఏడు మరణాలు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. మహారాష్ట్రలో రెండు మరణాలు సంభవించగా, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఒక్కొక్కటి చొప్పున మరణాలు నమోదయ్యాయి.

## 20 కోడెలు మృతి (మొదటి పేజీ తరువాయి)

ఆకస్మికంగా గోశాలను తనిఖీ చేశారు. కోడెల స్థితిగతులను చూసిన వెంటనే వెటర్నరీ వైద్య బృందాన్ని గోశాలకు తరలించి, మిగిలిన గోవులకు తగిన వైద్యం అందిస్తున్నట్లు కలెక్టర్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన మొక్కు కోడె మోక్కు భక్తులు చెల్లించే కోడెలకే ఇలాంటి దుస్థితి రావడం బాధాకరం. దీనిపై అధికార స్థాయిలో పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం, అని పేర్కొన్నారు. కోడెల మరణాలపై ఆయన తీవ్రంగా స్పందించారు. గోశాలలో మౌలిక సదుపాయాల లేమి, పోషకాహార లోపం వంటి అంశాలపై అధికారులను నిలదీశారు. విచారణ నివేదిక అందిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం గోశాలలో పరిస్థితి ఉద్విగ్నంగా ఉండగా భక్తులు ఈ ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ఏర్పాటుకు కమిటీ (మొదటి పేజీ తరువాయి)

పరిశీలించాలన్నారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను సిఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ఖరారు చేయనున్నట్లు సిఎం చెప్పారు. సమావేశంలో సిఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్‌రాజ్, అజిత్‌రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్‌ఎండిఎ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## ఎనిమిది మంది మావోయిస్టుల లొంగుబాటు

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : ములుగు జిల్లాలో ఎనిమిది మంది మావోయిస్టులు శుక్రవారం ములుగు జిల్లా ఎస్‌పి డాక్టర్ శబరీష్ ఎదుట స్వచ్ఛందంగా లొంగిపోయారు. శాంతి మార్గాన్ని ఆశ్రయించిన వారికి ములుగు ఎస్‌పి తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు చెల్లించి ప్రభుత్వ పునరావాస పథకాల ద్వారా భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పోరు కన్నా... ఊరు మిన్న అనే పేరుతో లొంగిన మావోయిస్టులకు ఆర్థికసాయం అందిస్తుందని, మరల తమ ఊరికి వెళ్ళాలని ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు.



తెలంగాణ ప్రభుత్వము,
రెవెన్యూ (భూ సేకరణ)శాఖ
ఫారం-6, (ప్రాథమిక ప్రకటన)
(తెలంగాణ సవరణ చట్టం 2016 లోని చాప్టర్ III ఎ లోని 10ఎ అనుసరించి) (చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు) (నిబంధన 6/12 చూడుము)

గెజిట్ నెం. 29/2025/ . తేది: 24.05.2025
జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. G/2414/2025. తేది: 24.05.2025
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA), యాదాద్రి భువనగిరి
ఫైల్ నెం. A/15/2025, తేది: .05.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వీరవల్లి గ్రామములో విస్తీర్ణం **ఎ.16.21 గుంటల** భూమి ప్రజా ప్రయోజనార్థం బునాదిగాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం. 108 I & CAD (LA.R&R/A2) Department, Dt:31.10.2017 ద్వారా బునాదిగాని కాలువ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరుపాధి కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం- 2013 లోని చాప్టర్-11 (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్ - III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

ఇట్టి ప్రాజెక్టు పునరావాసం మరియు పునరుపాధి కల్పనకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యాదాద్రి భువనగిరి గారిని కార్యనిర్వాహకునిగా (అడ్మినిస్ట్రేటర్ గా) నియమించనైనది.

కావున, పైన తెలిపిన బునాదిగాని కాలువ నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం వీరవల్లి గ్రామములో విస్తీర్ణం **ఎ.16.21 గుంటల** భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

జిల్లా : యాదాద్రి భువనగిరి మండలం : భువనగిరి గ్రామం : వీరవల్లి

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి / భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | [illegible] |
|---|---|---|---|---|
| 286 ఖుష్కి/ పట్టా 0.24 | సామ పార్వతి భర్త సత్యనారాయణ రెడ్డి | సామ పార్వతి భర్త సత్యనారాయణ రెడ్డి | 0-03 | - |
| | కుండే శ్రీశైలం తండ్రి యాదగిరి | కుండే శ్రీశైలం తండ్రి యాదగిరి | 0-02 | - |
| | జీడిమెట్ల రాజీ రెడ్డి తండ్రి నాగి రెడ్డి | జీడిమెట్ల రాజీ రెడ్డి తండ్రి నాగి రెడ్డి | 0-05 1/4 | - |
| | తోటకురి చంద్రకళ భర్త నర్సయ్య | తోటకూరి చంద్రకళ భర్త నర్సయ్య | 0-04 1/2 | - |
| | జీడిమెట్ల ఆనంద్ రెడ్డి తండ్రి నాగి రెడ్డి | జీడిమెట్ల ఆనంద్ రెడ్డి తండ్రి నాగి రెడ్డి | 0-07 1/4 | - |
| | కుండే అనిత భర్త శ్రీరాములు | కుండే అనిత భర్త శ్రీరాములు | 0.02 | - |
| 287 ఖుష్కి/ లావుని పట్టా 0.13 | మొగిలిపాక చంద్రయ్య తండ్రి ముత్తయ్య | కుండే శ్రీశైలం తండ్రి యాదగిరి | 0.01 | - |
| | మొగిలిపాక చంద్రయ్య తండ్రి ముత్తయ్య | మొగిలిపాక చంద్రయ్య తండ్రి ముత్తయ్య | 0-01 1/4 | - |
| | మొగిలిపాక శ్రీకాంత్ తండ్రి యాదయ్య | మొగిలిపాక శ్రీకాంత్ తండ్రి యాదయ్య | 0-01 1/4 | - |
| | నల్ల బాలయ్య తండ్రి జమ్మయ్య | నల్ల బాలయ్య తండ్రి జమ్మయ్య | 0-01 1/4 | - |
| | మొగిలిపాక యాదయ్య తండ్రి లక్ష్మ య్య | మొగిలిపాక యాదయ్య తండ్రి లక్ష్మ య్య | 0-01 1/4 | - |
| | మొగిలిపాక కిష్టయ్య తండ్రి లక్ష్మ య్య | మొగిలిపాక కిష్టయ్య తండ్రి లక్ష్మ య్య | 0-04 | - |
| | మహమ్మద్ మహబూబ్ అలీ తండ్రి జమాల్ సబ్ | మహమ్మద్ మహబూబ్ అలీ తండ్రి జమాల్ సబ్ | 0-03 | - |
| 305 ఖుష్కి/ పట్టా 0.18 | రాచమళ్ళ లక్ష్మి భర్త రాములు | రాచమళ్ళ లక్ష్మి భర్త రాములు | 0-10 | - |
| | రాచమళ్ళ లక్ష్మి భర్త రాములు | కంచు లక్ష్మ య్య తండ్రి నర్సయ్య | 0-08 | - |
| 306 ఖుష్కి/ పట్టా 0.13 | యాట సరోజిని భర్త రవి | యాట సరోజిని భర్త రవి | 0-06 1/4 | - |
| | యాట లక్ష్మి భర్త నాగరాజు | యాట లక్ష్మి భర్త నాగరాజు | | |
| | కంచి లక్ష్మ య్య తండ్రి నర్సయ్య | కంచి లక్ష్మ య్య తండ్రి నర్సయ్య | 0-06 3/4 | - |
| 353 ఖుష్కి/ పట్టా 1.05 | పాల్వంచ పద్మభర్త విట్టల్ | పాల్వంచ పద్మభర్త విట్టల్ | 0-16 1/4 | - |
| | బండారు స్వప్న భర్త స్వామి | బండారు స్వప్న భర్త స్వామి | 0-06 1/4 | - |
| | తలసాని రవీందర్ యాదవ్ తండ్రి వేంకటేశం యాదవ్ | తలసాని రవీందర్ యాదవ్ తండ్రి వేంకటేశం యాదవ్ | 0-05 | - |
| | బండారు పెంటమ్మ భర్త భిక్షపతి | బండారు పెంటమ్మ భర్త భిక్షపతి | 0-03 | - |
| | రేపాక రాజమ్మ భర్త సాయిలు | రేపాక రాజమ్మ భర్త సాయిలు | 0-01 | - |
| | నల్ల ఎల్లమ్మ భర్త నర్సింహా | నల్ల ఎల్లమ్మ భర్త నర్సింహా | 0-00 1/2 | - |
| | వలబోజు వెంకటేష్ తండ్రి సిద్దయ్య | వలబోజు వెంకటేష్ తండ్రి సిద్దయ్య | 0-07 | - |
| | కర్తాల శ్రీనివాస్ తండ్రి యాదగిరి | బుగ్గ ఇలయ్య తండ్రి బుచ్చయ్య | 0-03 | - |
| | రేపాక స్వామి తండ్రి నర్సింహా | యాట సరోజిని భర్త రవి | 0-03 | - |
| 355 ఖుష్కి/ పట్టా 0.32 | బుగ్గ అయిలయ్య తండ్రి బుచ్చయ్య | బుగ్గ అయిలయ్య తండ్రి బుచ్చయ్య | 0-13 | - |
| | బుగ్గ బిక్షపతి తండ్రి నర్సయ్య | బుగ్గ బిక్షపతి తండ్రి నర్సయ్య | 0-05 | - |
| | మంగ ప్రభంద భర్త ఉపేందర్ | మంగ ప్రభంద భర్త ఉపేందర్ | 0-05 1/2 | - |
| | బుగ్గ మనెమ్మ భర్త సత్తయ్య | బుగ్గ మనెమ్మ భర్త సత్తయ్య | 0-05 | - |
| | బుగ్గ రాములు తండ్రి ధర్మయ్య | బుగ్గ రాములు తండ్రి ధర్మయ్య | 0-02 | - |
| | బుగ్గ శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య | బుగ్గ శ్రీనివాస్ తండ్రి ఎల్లయ్య | 0-01 1/2 | - |
| 359 మొష్కి / పట్టా 0.07 | కంచి నవీన్ తండ్రి మల్లయ్య | కంచి నవీన్ తండ్రి మల్లయ్య | 0-04 1/4 | - |
| | కంచి పద్మ భర్త లక్ష్మ య్య | కంచి పద్మ భర్త లక్ష్మ య్య | 0-02 3/4 | - |
| 373 ఖుష్కి/ లావుని పట్టా 0.33 | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | నల్ల రామయ్య తండ్రి జమ్మయ్య | 0-02 | - |
| | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | నల్ల రమేష్ తండ్రి ఇస్తారి | 0-05 1/2 | - |
| | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | చందుపట్ల స్వామి తండ్రి శివయ్య | 0-09 1/2 | - |
| | చందుపట్ల భుచక్రం తండ్రి శివయ్య | చందుపట్ల భుచక్రం తండ్రి శివయ్య | 0-16 | - |
| 374 ఖుష్కి/ లావుని పట్టా 1.15 | నల్ల యెల్లయ్య తండ్రి ఇస్తారి | నల్ల శంకరయ్య తండ్రి ఎల్లయ్య | 0-10 | - |
| | చిట్టిగొల్ల గౌరయ్య తండ్రి పెంటయ్య | బుగ్గ పరందన్న తండ్రి బుచ్చయ్య | 0-07 | - |
| | నల్ల యెల్లయ్య తండ్రి ఇస్తారి | నల్ల యెల్లయ్య తండ్రి ఇస్తారి | 0-38 | - |
| 375 ఖుష్కి / లావుని పట్టా 1.26 | నల్ల రమేష్ తండ్రి సోమయ్య | నల్ల రమేష్ తండ్రి సోమయ్య | 0-30 | - |
| | నల్ల జహంగీర్ తండ్రి నర్సయ్య | నల్ల జహంగీర్ తండ్రి నర్సయ్య | 0-36 | - |
| | నల్ల పెంటయ్య తండ్రి నర్సయ్య | నల్ల పెంటయ్య తండ్రి నర్సయ్య | | |
| | నల్ల యాదగిరి తండ్రి నర్సయ్య | నల్ల యాదగిరి తండ్రి నర్సయ్య | | |
| 378 ఖుష్కి/ పట్టా 0.17 | బుగ్గ పరందమ తండ్రి బుచ్చయ్య | బుగ్గ పరందమ తండ్రి బుచ్చయ్య | 0-17 | - |
| 385 ఖుష్కి/ పట్టా 0.14 | కొమ్మిడి వెంకట్ రెడ్డి తండ్రి నర్సి రెడ్డి | కొమ్మిడి వెంకట్ రెడ్డి తండ్రి నర్సి రెడ్డి | 0-14 | - |
| 386 ఖుష్కి/ పట్టా 0.09 | కందాడి మల్లరెడ్డి తండ్రి చంద్రరెడ్డి | కందాడి మల్లరెడ్డి తండ్రి చంద్రరెడ్డి | 0-09 | - |
| 388 ఖుష్కి/పట్టా 0.31 | కందాడి మల్లరెడ్డి తండ్రి చంద్రరెడ్డి | కందాడి మల్లరెడ్డి తండ్రి చంద్రరెడ్డి | 0-16 | - |
| | కీసరి ఉపేందర్ రెడ్డి రవీందర్ తండ్రి | కీసరి ఉపేందర్ రెడ్డి రవీందర్ తండ్రి | 0-11 | - |
| | పీసరి సావిత్రి భర్త రవీందర్ రెడ్డి | పల్లెపటి నర్సయ్య తండ్రి కిష్టయ్య | 0-04 | - |
| 390 ఖుష్కి/ పట్టా 0.01 | కందడి భుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కందడి భుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0-00 1/2 | - |
| | పల్లెపటి పద్మావతి భర్త నర్సింహా | పల్లెపటి పద్మావతి భర్త నర్సింహా | 0-00 1/2 | - |
| 392 ఖుష్కి/ పట్టా 0.17 | కందడి బుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | కందడి బుచ్చిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి | 0-03 1/2 | - |
| | సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి హన్మరెడ్డి | సోలిపురం ముత్యంరెడ్డి తండ్రి హన్మరెడ్డి | 0-13 1/2 | - |
| 407 ఖుష్కి/ లావుని పట్టా 6.26 | బీరకాయల నర్సయ్య తండ్రి బాలయ్య | జమ్ముల బిక్షపతి | 0-32 | - |
| | మారబోయిన పద్మ భర్త యాదగిరి | మారబోయిన పద్మ భర్త యాదగిరి | 0-20 | - |
| | కాలువ | కాలువ | 05-14 | - |
| | | మొత్తం | 16-21 | |

భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్నిపొందే హక్కు ( తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్ట పరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిభందనలను అనుసరించి సంబధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియుప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి నోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/ తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏవైనా అభ్యంతరాలుగానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీచేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టరు/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), ఆర్ అండ్ ఆర్, విభాగము-2 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- అదనపు కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి

DIPR RO NO.178/LA/PP/Advt/Pub/2025-26

## బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాతే..
# దళితులు, మైనారిటీలపై దాడులు

జనసేవాదళ్ శిక్షణ ముగింపు సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సత్య సాయి గ్రామర్ హైస్కూల్లో ఈనెల 26వ తేదీ నుండి 31వరకు తెలంగాణ రాష్ట్ర జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమాలు ఆరు రోజులపాటు నిర్వహించారు. ఆదివారం జనసేవా దళ్ శిక్షణ శిబిరం ముగింపు సభ సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అధ్యక్షతన చేవెళ్ల మండల కేంద్రం లోని శంకర్పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ఆపి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనారిటీలపై దాడులు పెరిగాయని, మతం పేరుతో మతోన్మాద మూకలు చెలరేగిపోతు ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం దానికి భిన్నంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు నానాటికి పెరుగుతున్నాయని, దీని ద్వారా పరోక్షంగా ప్రజలపై పన్నుల భారం పడుతుందని, పెరుగుతున్న అధిక ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని హేమంతరావు డిమాండ్ చేశారు. సభకు ముందుగా ప్రధాన రహదారుల వెంట సేవాదళ్ కార్యకర్తలు వారి కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి, పానుగంటి పర్వతాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.ప్రభులింగం, టి.రామకృష్ణ, ఆర్ యాదగిరి, జనసేవ దళ్ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, కో కన్వీనర్ అనిల్ కుమార్, ఇన్స్‌పెక్టర్ మురళిమోహన్, కర్ణ కుమార్, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, చందు యాదవ్, సిపిఐ మండలాల కార్యదర్శులు ఏం.సత్తిరెడ్డి, సుధీర్, శ్రీనివాస్, నక్కలి జంగయ్య, నర్రగిరి, స్వామి, ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, రైతు సంఘం నాయకులు సుభాన్ రెడ్డి, సుధాకర్ గౌడ్, ఏఐటియూసి మండలాధ్యక్షుడు శివ, బాబురావు, జె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జనసేవాదళ్ కీలకం
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



ప్రజాపక్షం/హైదరాబాద్ : జనసేవా దళ్ ద్వారా సుశిక్షితులైన కార్యకర్తలంతా సమాజ సేవలో క్రియాశీలక పాత్ర పోషించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సూచించారు. ఈ నెల 26 నుండి 31 వరకు చేవెళ్లలో జరిగిన జనసేవా దళ్ రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో శనివారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో రాష్ట్ర స్థాయి జనసేవాదళ్ శిక్షకులు రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ జనసేవ దళ్ శిక్షణ శిబిరాలు జిల్లాస్థాయిలో కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. జనసేవాదళ్ శిబిరంలో శిక్షణ పొందిన పలువురిని కూనంనేని అభినందించారు. ఈ కార్యక్రమంలో మారుపాక అనిల్ కుమార్, గోశిక మోహన్ ఉన్నారు.

# సింగరేణిని ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తాం



జీఎం కార్యాలయం, వర్క్‌షాపు ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : వందేళ్లకుపైగా సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకు సంబంధించిన నివేదికలు రాగానే కార్యచరణ చేపడతామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కొత్తగూడెంలో శనివారం సింగరేణి జిఎం కార్యాలయం, వర్క్‌షాపును ఆయన స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రామ్ దాస్ నాయక్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సింగరేణి సిఎండి బలరామ్‌తో కలిసి ప్రారంభించారు. ముందుగా ఆ పరిసరాల్లో భట్టి, కూనంనేని తదితరులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల రక్షణ, భద్రతే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని. సింగరేణి సంస్థ కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.1 కోటి ప్రమాదబీమాతో పాటు కారుణ్య నియామకం చేపడుతున్నామని, ఇది దేశ చరిత్రలోనే అరుదైన రికార్డు అన్నారు. సంస్థను పలు రంగాల్లో విస్తరించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకు అవసరమైన సమాచారం, సూచనల కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ నివేదికలు రాగానే యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపడతామన్నారు. రానున్న 30 ఏళ్లలో కొత్త గనుల ద్వారా 22 మిలియన్ టన్నుల బొగ్గును వెలికితీసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సింగరేణి సంస్థ మనుగడ సాగించేందుకు కార్మికులు చేస్తున్న కష్టాన్ని చూస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్‌వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్, ఐఎన్‌టియుసి జనరల్ సెక్రెటరీ జనక్ ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, గడిపల్లి కవిత, సింగరేణి ఉద్యోగులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆత్మగౌరవం, సమసమాజ స్థాపన కాంగ్రెస్‌తోనే సాధ్యం
డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క



గిరిజనులకు ఆత్మగౌరవం, సమసమాజస్థాపన జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పాల్వంచ కిన్నెరసానిలో జరుగుతున్న తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళానికి ఆయన శనివారం విచ్చేశారు. ఆయనకు గిరిజన సంప్రాదాయాల నడుమ ప్రత్యేక స్వాగతం పలికారు. గిరిజన నృత్యాలు, ఆటాపాట ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం గిరిజన సబ్‌ప్లాన్ నిధులు ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. కానీ ఈ ప్రజాప్రభుత్వంలో సబ్‌ప్లాన్ నిధులు తూచా తప్పకుండా ఖర్చు చేస్తామని, ఇందు కోసం రూ.17.169 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. అంతేకాకుండా గతంలో ఖర్చు చేయని రూ.1.296 కోట్లను కూడా క్యారీఫార్వర్డ్ పద్ధతిలో వెచ్చిస్తామన్నారు. అందరికీ సమానత్వం దక్కాలనే ఉద్దేశ్యంతో ప్రతీఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రభుత్వం ఎంతఖర్చు చేస్తుందో పూర్తి వివరాలతో త్వరలో ప్రతీ ఇంటికీ పంపిస్తామన్నారు. ధరణి పేరుతో అసైన్డ్ భూములను హస్తగతం చేసుకుంటే అందోళనలు చేశామని, ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పి అధికారంలోనికి వచ్చిన తర్వాత భూ భారతి చట్టాన్ని తెచ్చామన్నారు. రాజీవ్ యువవికాసం స్వయం ఉపాధి పథకంలో గిరిజనుల కోసం ప్రత్యేకంగా రూ.1వెయ్యి కోట్లు కేటాయించామని, ఇది దేశచరిత్రలోనే ఓ రికార్డు అన్నారు. అడవి బిడ్డలు ఆత్మగౌరవంతో బతికేందుకు ఇందిరా సౌర గిరివికాసం ద్వారా 6.70 లక్షల ఎకరాలను రూ.12500 కోట్లు ఖర్చు చేసి సాగులోనికి తీసుకొస్తామన్నారు. అనంతరం ఈ సమ్మేళనానికి హాజరైన వారికి ఆయన మెప్పుకోలు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా ఎంఎల్‌ఏ రామ్‌దాస్ నాయక్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, గడిపల్లి కవిత, కోనేరు చిన్నితో పాలు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల సంక్షేమానికి పెద్దపీట
హక్కుల పరిరక్షణకు కృషి : మంత్రి పొంగులేటి

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : ఆదివాసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, వారి హక్కుల పరిరక్షణకు కట్టుబడి కృషి చేస్తోందని రెవెన్యూ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని క్రీడ ఆశ్రమ పాఠశాల ఆవరణలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాడి కార్యకర్తల శిక్షణా తరగతులు శనివారం నాటితో ముగిశాయి. ఈ సందర్భంగా హాజరై మంత్రి మాట్లాడుతూ ఇందిరా గాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధి కోసం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని చెప్పారు. ఈ భూములను ధరణి పేరుతో బిఆర్‌ఎస్ నాయకులు స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. భూభారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి తిరిగి గిరిజనులకు స్వాధీనం చేస్తామన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నూతన విధానాలతో పలు రకాల పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. ప్రభుత్వం ప్రజల భూములను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ధరణి స్థానంలో భూభారతిని అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమన్నారు. ముందుగా ఏఐసిసి సభ్యులు, రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నాటరాజన్‌తో కలిసి మంత్రి, ఎంపిలు, ఎమ్మెల్యేలు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు శ్రమదానం చేశారు.

### కిన్నెరసానిలో మంత్రి పొంగులేటి శ్రమదానం
### మొక్క నాటిన మీనాక్షీ నటరాజన్



కిన్నెరసాని గిరిజన బాలుర వసతి గృహంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను ఆయనతో కలిసి ఎంపిలు రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరామ్ నాయక్, ఎంఎల్‌ఏలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, డోర్నకల్ ఎంఎల్‌ఏ బాణోత్ రామచందర్, ఏఐసిసి తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌లు తొలగించారు. అనంతరం మంత్రితో కలిసి మినాక్షీనటరాజన్ పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఒక గ్రామం నుండి మరో గ్రామానికి, ఒక పట్టణం నుండి మరో పట్టణానికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గత రోజులను జ్ఞాపకం చేసుకుంటూ పెద్ద ఎత్తున బాపూ జీ, జై భీం ఆశయాలను నెరవేర్చేందుకు ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతమైన కిన్నెరసాని బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాల్లో ఈ ప్రాంతంలో ఉండే ప్రజాప్రతినిధులంతా కలిసి శ్రమదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోపిడీ పీడన ఉన్నంతవరకూ ఎర్రజెండాల రెపరెపలు
సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : దోపిడి పీడన ఉన్నంతకాలం ఎర్రజెండాలు రెపరెపలాడుతుంటాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుల్తానాబాద్ మండల నాలుగవ మహాసభ కనుకుల గ్రామం గోపికృష్ణ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. మహాసభకు ముందు అరుణ పతాకాన్ని సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభ అమరవీరులకు సంతాపం ప్రకటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ మహాసభకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కడారి సునీల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ నాయకులు మాజీ శాసనసభ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాంద్ర సదానందం మహాసభలో పాల్గొని ప్రసంగించారు. మహాసభ ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో దోపిడీ పీడన వ్యవస్థ ఉన్నంతకాలం నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడం నిర్మూలించడం ఎవరికి సాధ్యపడదని నరేంద్ర మోడీ అనుసరిస్తున్న నరహంతక ఫాసిస్ట్ రాక్షస విధానాన్ని తీవ్రంగా ఖండించారు. నక్సలిజాన్ని వామపక్షాన్ని అంతం చేయడానికి ముందు వారు ఏ ఆశయ సాధన కోసం ఏ సమసమాజ సాధన కోసం దశాబ్దాల కాలం నుంచి పోరాటం చేస్తున్నారో ముందు ఆ సమస్యలు నిర్మూలించండి అని మోడీ ప్రభుత్వానికి హితవు పలికారు. ఈ మహాసభలో పూసల రమేష్ మినుగు సధాకర్, వెంకటేష్, రాజమల్లు, పెరిక కనకయ్య, జెట్టి సంపత్, బొజ్జ రవి, బొజ్జ సతీష్, మద్రి రాజు, సొల్లురి శ్రీనివాస్, సుఖ మల్లయ్య, శారద, లక్ష్మి, కేతమ్మ, కొమురక్క, కనకమ్మ, 23 గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు యూనియన్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎసిబికి చిక్కిన అవినీతి జలగ
లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ ఎల్లారెడ్డిపేట సర్వేయర్



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : పదివేలు లంచం తీసుకుంటుండగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట సర్వేయర్ నాగరాజు ఎసిబికి చిక్కి అడ్డంగా బుక్కయ్యారు. భూమి కొలతల పంచనామ ధృవపత్రం జారీ కోసం లక్ష రూపాయలు డిమాండ్ చేసినట్లుగా జక్కాపురం మల్లేషం గతంలో రూ.22 వేలు సర్వేయర్ మల్లోజుల నాగరాజుకు ఇచ్చారని భాధితుడి ఫిర్యాదు మేరకు ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. పక్కా సమాచారంతో చంద్రంపేట గ్రామరైతు వేదిక వద్ద ఎల్లారెడ్డిపేట సర్వేయర్‌కు భాధితుడు రూ.15 వేలు ఇస్తుండగా వలపన్ని ఏసీబి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అక్కడి నుండి ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి విచారించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎసిబి డిఎస్పీ రమణమూర్తి మాట్లాడారు. అవినీతికి పాల్పడుతున్న ఎంతటివారైనా అధికారులను సహించేది లేదని డీఎస్పీ రమణమూర్తి హెచ్చరించారు. లంచం అనే మహమ్మారి అవినీతికి పాల్పడుతున్న అధికారుల భరతం పడుతామన్నారు. లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లైతే సమాచారం కోసం 1064కు లేదా వాట్సాప్ నంబర్ 9440446 106కు సమాచారం అందించాలని కోరారు. ఈదాడుల్లో ఎసిబి సీఐలు తిరుపతి, కృష్ణకుమార్ ఉన్నారు. పట్టుబడ్డ సర్వేయర్ నాగరాజును ఎసిబి కోర్టుకు తీసుకువెళ్ళి రిమాండ్‌కు పంపుతామని ప్రెస్‌మీట్‌లో తెలిపారు.

## ప్రజలు ఉన్నంత వరకూ బిఆర్‌ఎస్ ఉంటుంది
రేపు 'కాళేశ్వరం'పై హరీశ్‌రావు పవర్‌పాయింట్ : మధుసూదనాచారి



ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ ప్రజలు ఉన్నంత వరకు బిఆర్‌ఎస్ ఉంటుందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. జూన్ 2వ తేదీన కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇస్తారని వెల్లడించారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు తమకు ఎక్కువగానే తెలుసని, పార్టీలో ఏ నిర్ణయమైనా కెసిఆర్ తీసుకుంటారని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రులు తమ భాషను, వారి పాలనను ప్రజలు అసహ్యించుకునే విధంగా ఉన్నదని మధుసూదనాచారి ఎద్దేవా చేశారు.


దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
టెండర్ నోటీస్ (పత్రికా ప్రకటన - 04/25-26)
1) Sp.No.03/25-26 (డిసి పని): ''డిసి పనుల కింద హైదరాబాద్ సౌత్ సర్కిల్‌కు సంబంధించిన బేగం బజార్ డివిజన్, బేగం బజార్ సబ్ డివిజన్, ఐసిఎస్‌సి ట్రూప్ బజార్‌లోని ప్రస్తుత 33/11 కెవి గోషామహల్ సబ్ స్టేషన్ మరియు కార్యాలయ భవనాల తరలింపు'' (బిడ్ ప్రారంభ తేది: 04.06.2025న 15:00గం.లకు, బిడ్ అప్‌లోడ్‌కు ఆఖరి తేది: 18.06.2025న 15:00గం.లకు & హార్డ్ కాపీల దాఖలు తేది: 19.06.2025న 12:00గం.లకు)
గమనిక: దీనికి సంబంధించి ఏవైన ఇతర సమాచారం వెబ్‌సైట్ https://tgsouthernpower.org/generaltenders లో పొందవచ్చు.
సం/- చీఫ్ ఇంజనీర్, మాస్టర్ ప్లాన్ జోన్, టిజిఎస్‌పిడిసిఎల్, మింట్ కాంపౌండ్, హైదరాబాద్.
DIPR R.O. No. : 2892-PP/CL/ADVT/1/2025-26, Date: 31-05-2025



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఇఇ, డివిజన్-29, సికింద్రాబాద్, జిహెచ్‌ఎంసి.
NIT No. 12/EE-Div.29/SBZ/GHMC/2025-26 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ షార్ట్ టెండర్ నోటీసు తేది: 31.05.2025
పని పేరు: జిహెచ్‌ఎంసి, సికింద్రాబాద్, డివిజన్ 29, తార్నాక వార్డ్-143, టిప్పు ఖాన్ మసీదు ఈద్గా వద్ద ఉన్న ఈద్గాలో తెల్లటి పండల్, కార్పెట్, కుర్చీలు, టేబుళ్లు మొదలైనవి (2025 బక్రీద్ పండుగ దృష్ట్యా) అందించడం. అంచనా విలువ / ఇసివి : రూ.2.10లక్షలు, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది / ఆఖరి తేది & సమయం: 02.06.2025న ఉ.10.30గం.ల నుండి 05.06.2025న ఉ.10.30గం.ల వరకు. అధికారి పేరు & చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, జిహెచ్‌ఎంసి, సికింద్రాబాద్. సెల్ నం. 7995468066. మరిన్ని వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://www.tender.eprocurement.gov.in లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-29, సికింద్రాబాద్, జిహెచ్‌ఎంసి.
DIPR R.O. No. : 2902-PP/CL/ADVT/1/2025-26, Date: 31-05-2025



శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం, భద్రాచలం.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నం. 08743-232428
ఆర్.సి నం. డి6/194/2017 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన ది. .05.2025
ది. 10.07.2025 నుండి ది. 09.07.2026 వరకు ఒక సం.ర కాలమునకు దేవస్థానమునకు నిత్యాన్నదాన సత్రము మరియు పడితరమునకు అవసరమైన పాలు, పెరుగు సరఫరా చేయుటకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. **ఇ-టెండరు డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ తేది:** 02.06.2025 ఉదయం గం.11.00ల నుండి, **టెండరు దాఖలుచేయు చివరి తేది:** 16.06.2025 ఉదయం గం.11.00వరకు, **టెక్నికల్ బిడ్ తెరచు తేది:** 16.06.2025 ఉదయం గం.11.30లకు, **ఫైనాన్షియల్ బిడ్ తెరచు తేది:** 16.06.2025 మధ్యాహ్నం గం.12.00లకు. ఇతర వివరములకు https://tender.telangana.gov.in మార్కెట్ ప్లేస్ నందు చూడవచ్చును. లేదా ఈ కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును.
సం/- కార్యనిర్వహణాధికారి
DIPR R.O. No. : 2857-PP/CL/ADVT/1/2025-26, Date: 31-05-2025





## బెల్జియం గాలి చౌర్యం!



బెల్జియం దేశం గాలిని దొంగిలిస్తున్నదట. బెల్జియంలోని విండ్ ఫామ్స్ తమ దేశ గాలిని దొంగిలిస్తున్నాయని నెదర్లాండ్స్ వాపోతున్న ది. ప్రపంచ దేశాలను ఆకర్షిస్తున్న ఈ వివాదంపై ఐరోపా వాతావరణ శాస్త్రవేత్తలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే, నెదర్లాండ్స్‌కు చెందిన 'వెదర్ ఇంపాక్ట్' అనే వాతావరణ పరిశోధనా సంస్థ ఇసిఒ రెమ్కో వెర్జిజిల్‌బెర్గ్ ఓ గణనాత్మక పరిశోధనలో ఒక ఆసక్తికర విషయాన్ని గుర్తించాడు. అతని అభిప్రాయం ప్రకారం, బెల్జియం సముద్ర తీర ప్రాంతం లో ఉన్న విండ్ ఫామ్స్ నెదర్లాండ్స్ తీరానికి వచ్చే గాలిని మళ్లిస్తున్నాయి. దీనితో నెదర్లాండ్స్‌కు వచ్చే గాలులు మూడుశాతం వరకు తగ్గిపోతున్నాయి. ఎలాగంటే, గాలి ముందుగా బెల్జియం విండ్ టర్బయిన్లను తాకి, వాటి శక్తి కొంత వాడబడిన తర్వాత మిగిలిన గాలి నెదర్లాండ్స్ టర్బయిన్లకు చేరుతుంది. ఫలితంగా నెదర్లాండ్స్ విండ్ ఫామ్స్ పవర్ ఉత్పత్తి తగ్గిపోతున్నది. శాస్త్రీయ కోణంలో ఆలోచిస్తే, ఇది 'వేక్ ఎఫెక్ట్' అనే సైద్ధాంతిక భావనకు సంబంధించింది. అంటే, విండ్ టర్బయిన్ల ద్వారా గాలి వెళ్లిన తర్వాత, ఆ మార్గంలో వాయుగతిని ప్రభావితం చేస్తుంది. కాలివేగం, దిశ, స్థిరత్వం వంటివి ఈ 'వేక్' ద్వారా మారే అవకాశాలు ఉంటాయి. కాగా, రెమ్కో వెర్జిజిల్‌బెర్గ్ చేసిన ఆరోపణ రాజకీయ, ఆర్థిక రంగాల్లోనూ చర్చకు దారితీసింది. బెల్జియం, నెదర్లాండ్స్ మధ్య సరిహద్దు వనరుల వినియోగాన్ని పునఃసమీక్షించాల్సిన అవసరాన్ని తెరపైకి తెచ్చింది. పునరుత్పాదక శక్తిపై ఆధారపడే దేశాలు, ఇతరత్రా సహజ వనరులను పంచుకునే ఒప్పందాలు చేసుకుంటా యి. కానీ, తాజా అధ్యయనం కారణంగా, ఇప్పుడు గాలిని కూడా అలాంటి వనరుల జాబితాలో చేర్చాల్సిన అవసరం, దానిని పంచుకోవడానికి శాస్త్రీయ ప్రణాళికను రూపొందించాల్సిన ఆవశ్యకత ఏర్పడ్డాయి. ఒకప్పుడు సంపదకోసం యుద్ధాలు జరిగేవి. నీటి పంపిణీలో వివాదాలు, ఘర్షణలేకాదు... యుద్ధాలు కూడా చూశాం. ఇకపై 'గాలి యుద్ధాలు' కూడా చూడాల్సి వస్తుందేమో!

## రోబోట్స్ ఫైటింగ్!



బాక్సింగ్, మార్షల్ ఆర్ట్స్ వంటి పోటీల్లో మనుషులు పోటీపడడం, ఫైట్ చేయడం చూశాం. కానీ, ఇటీవల చైనాలోని హాంగ్‌జౌ నగరంలో విచిత్రమైన పోటీ జరిగింది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారి హ్యూమనాయిడ్ రోబోట్‌లు ఈ ఫైటింగ్‌లో పాల్గొన్నాయి. చైనా మీడియా గ్రూప్ (సిఎంజి) ఆధ్వర్యంలో ఈ పోటీని నిర్వహించారు. ఇందులో, యూనిట్రీ రోబోటిక్స్ సంస్థ అభివృద్ధి చేసిన జి1 మోడల్ రోబోట్లు పాల్గొన్నాయి. ప్రతి రోబోట్ సుమారు 1.32 మీటర్ల ఎత్తు, 35 కిలో ల బరువు కలిగి ఉంది. రోబోట్లు మానవ నియంత్రణలో ఉండి, మూడు రెండు నిమిషాల రౌండ్ల లో కిక్‌బాక్సింగ్ పోటీలో పాల్గొన్నాయి. విజేతలను పాయింట్ల ఆధారంగా నిర్ణయించారు. ఈ రోబోట్లు మోషన్ క్యాప్చర్ సాంకేతికత ద్వారా మానవ యోధుల కదలికలను నేర్చుకున్నాయి. అలాగే, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లేదా ఎఐ) ఆధారంగా రోబోట్‌లను అభివృద్ధి చేశారు. ఈ పోటీలు విజయవంతం కావడంతో, ఈ ఏడాది డిసెంబర్‌లో పూర్తిస్థాయి హ్యూమనాయిడ్ రోబోట్‌ల ఫైటింగ్‌ను డిసెంబర్ మాసంలో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నరు. మొత్తం మీద ఇటీవల జరిగిన ఫైటింగ్ చైనాలో రోబోటిక్స్, ఎఐ రంగాల్లో చోటు చేసుకుంటున్న వేగవంతమైన అభివృద్ధిని ప్రతిబింబిస్తున్నది.

## 'యాప్స్' ఉన్నాయి జాగ్రత్త!



ఎవరూ చూడడం లేదు... ఎవరూ గమనించడం లేదు.. అనుకుంటూ పిచ్చివేషాలు వేసేవారు, ముఖ్యంగా భర్తలు ఇకపై 'యాప్స్' గురించి కూడా జాగ్రత్తలు తీసుకోక తప్పదు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, పురుషులకు పరోక్ష హెచ్చరికలు చేస్తున్న ఓ ఘటన యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లో చోటు చేసుకుంది. వివరాలను పరిశీలిస్తే, తన భర్తకు మరో స్త్రీతో అక్రమ సంబంధం ఉందని ఓ మహిళకు అనుమానం. ఆ అనుమానం నిజమేనని ఆమె ఉపయోగిస్తున్న స్మార్ట్‌ఫోన్ ద్వారా బయటపడింది. ఆమె తన పిల్లల దంతాల శుభ్రతను పర్యవేక్షించేందుకు ఎలక్ట్రిక్ టూత్‌బ్రష్ యాప్ వాడుతున్నది. పిల్లలకు దంతాలు శుభ్రపరచాల్సిన సమయాన్ని ముందుగానే ఫీడ్ చేసింది. పిల్లలు ఎలక్ట్రిక్ టూత్‌బ్రష్‌ను ఎప్పుడు వాడారన్నది యాప్‌లో నమోదవుతుంది. అయితే, వేరువేరు సమయాల్లో బ్రష్ వాడినట్టు కనిపించడం, అది కూడా భర్త కార్యాలయంలో ఉండాల్సిన సమయాలే కావడంతో అనుమానం వచ్చిన ఆమె విచారిస్తే, అతను తన సహోద్యోగినతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న వైనం బయటపడింది. యాప్‌లో రోజు, సమయంతో సహా అన్ని వివరాలు ఉండడంతో, ఆ భర్తకు తప్పించుకునే అవకాశం లేకపోయింది. స్మార్ట్ ఫోన్లు, ఇతర పరికరాలు వ్యక్తిగత జీవితాల్లో ఎలాంటి కీలక పాత్ర పోషిస్తాయన్నది ఈ ఘటన రుజువు చేసింది. ఎవరికీ అనుమానం రాని విషయాలు కూడా యాప్స్ ద్వారా బయటపడుతున్న వైనం అందరికీ జాగ్రత్తలు నేర్పుతున్నది.

## ఎలిఫెంట్ సీల్ విహారం!




దక్షిణాఫ్రికాలోని గోర్డన్స్ బే పట్టణంలో ఒక భారీ ఎలిఫెంట్ సీల్ వీధుల్లో సంచరించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వణ్య ప్రాణులు అప్పుడప్పుడు జనావాసాల్లోకి రావడం తెలుసుగానీ, ఇలా ఎలిఫెంట్ సీల్ వీధుల్లో కనిపించడం అరుదు. సుమారు రెండు టన్నుల మరువుగల మగ సీల్ సముద్రం నుండి దారితప్పి, సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న పట్టణ వీధుల్లోకి వచ్చి, రహదారులపై నడుచుకుంటూ, కొన్ని వాహనాలపై తలపెట్టి విశ్రాంతి తీసుకుంటూ కనిపించింది. సమాచారం అందుకున్న వెంటనే, రెస్క్యూ సిబ్బంది, పోలీసులతోపాటు సముద్ర జీవుల నిపుణులు, నగర వెటర్నరీ సిబ్బంది కూడా స్పందించారు. మత్తుమందు ఇచ్చి దానిని మళ్లీ సముద్రంలోకి వదిలారు. సోషల్ మీడియాలో ఈ ఘటన వైరల్‌గా మారింది. చాలామంది 'మళ్లీ కలుద్దాం' అంటూ కాప్షన్‌తో ఫొటోలు అప్‌లోడ్ చేశారు. సాధారణంగా సబ్ అంటార్కిటిక్ ప్రాంతాల్లో కనిపించే సముద్ర జీవి ఎలిఫెంట్ సీల్ కేప్ టౌన్ సమీపంలోని గోర్డన్స్ బే వీధుల్లో దర్శనం ఇవ్వడం ఒక రకంగా సరదా సన్నివేశంగా కనిపించినా, మారుతున్న పర్యావరణ కాలుష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. జలచరాలు కూడా జనావాసాల్లోకి వచ్చే పరిస్థితులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అంతా మత్తు మహిమ



న్యూయార్క్‌లోని అడిరోండాక్ పర్వత ప్రాంతం నుంచి ఫారెస్ట్ రేంజర్ రాబ్ ప్రాక్జో లోకు ఎమర్జెన్సీ ఫోన్‌కాల్ వచ్చింది. ఎత్తయిన ప్రదేశాలకు వెళ్లే హైకర్ ఒకరు కనిపించడం లేదని, వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని ఆ ఫోన్ సారాంశం. హుటాహుటిన తన బృందంలో కలిసి బయలుదేరిన రాబ్‌ప్రాక్జో లో, అతి కష్టంమీద ఫోన్ చేసిన ఇద్దరు హైకర్లను కనుగొన్నాడు. అత్యవసర సర్వీస్ 911కు ఫోన్ చేసింది వారేనని గుర్తించాడు. తమతో వచ్చిన మరో హైకర్ పర్వత ప్రాంత అడవుల్లో తప్పిపోయాడని ఆ ఇద్దరు హైకర్లు నమ్మకంగా చెప్పడంతో గాలింపు చర్యలు మొదలుపెట్టాడు. అయితే, ఆ మూడో హైకర్ నుంచి కూడా 911కు అలాంటిదే కాల్ ఒకటి వెళ్లింది. తనతో వచ్చిన ఇద్దరు హైకర్లు కనిపించడం లేదని, సాయం చేయాలని అతను కోరాడు. నిజానికి మొదట ఫోన్ చేసిన ఇద్దరు హైకర్లు తాము తప్పిపోయిన విషయాన్ని గ్రహించకుండా, తమ స్నేహితుడు తప్పిపోయాడని భయపడ్డారు. అందుకు కారణం వారు తిన్న హెల్యూసినోజెనిక్ మష్రూమ్స్ (సైలోసైబిన్ కలిగిన మష్రూమ్స్) అని ఫారెస్ట్ రేంజర్‌కు అర్థమైంది. ఈ పదార్థం మనిషిని మత్తులోకి పంపుతుంది. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు భ్రమలు పుట్టిస్తుంది. ఆ మత్తులోనే వారు తమ స్నేహితుడు తప్పిపోయాడని భ్రమపడ్డారు. అడవిలో దారితప్పింది తామేనన్న విషయాన్ని నమ్మకుండా, రెస్క్యూ బృందంతో వాదనకు కూడా దిగారు. వారిని క్షేమంగా కిందకి తీసుకొచ్చిన బృందం, వెంటనే వైద్యసేవల కోసం ఆ ఇద్దరినీ ఆసుపత్రికి తరలించారు.

**బిఎస్ఎస్ మైత్రేయి**

# తెలుగు 'సినీ' అవార్డులు

పదకొండు సంవత్సరాలక్రితం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన — తెలంగాణ రాష్ట్రం అవతరణతో నిలిచిపోయిన, సినీ పరిశ్రమను గౌరవించుకునే, సన్మానించుకునే, ప్రోత్సహించే నంది అవార్డుల ప్రదానాన్ని ప్రజాగాయకుడు గద్దర్ పేరుమీద తెలంగాణ ప్రభుత్వం పునరుద్ధరించటం అభినందనీయం. 10 సంవత్సరాల అవార్డులను సీనియర్ నటుడు మురళీమోహన్ కమిటీ ప్రకటించగా, 2014 అవార్డులను సహజనటి జయసుధ జ్యూరీ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డులను పునరుద్ధరించాలని సంబంధిత ప్రభుత్వాలకు చాలాకాలంగా విజ్ఞప్తులున్నా అవి కార్యరూపం ధరించలేదు. అది పరిశ్రమ పట్ల అభిమానం లేకకాదు — రాజకీయాలు సహా ఇతర త్రా కారణాలుండవచ్చు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం, అందులో సినీరంగ ప్రముఖుడు పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రిగా ఉన్నందున, సినీ పరిశ్రమ సరైన రీతిలో వ్యవహారాలు సాగించి ఉంటే నంది అవార్డుల పునరుద్ధరణ జరిగేది. తొలి సంవత్సరంలో ప్రభుత్వ ప్రాధాన్యతలు అమరావతి, పోలవరం వగైరాలపై కేంద్రీకరించినందున సినీపరిశ్రమవైపు దృష్టి సారించే అవకాశం కూడా లేదు. తెలంగాణ ప్రభుత్వం అవార్డుల ప్రకటనలతో ముందడుగు వేయటంతో ఇప్పుడొక చిక్కు సమస్య ఎదురు కావచ్చు. తెలంగాణ ప్రభుత్వం ఒక చిత్రానికి, నటునికి ఉత్తమ అవార్డు ఇస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జ్యూరీ మరో చిత్రాన్ని, హీరోని అదే కేటగిరీలో ఎంపిక చేస్తే స్పర్ధలకు దారితీసే ప్రమాదం ఉంటుంది. అది పరిశ్రమలోనేగాక అభిమానుల్లో వైరాలు పెంచవచ్చు. తెలంగాణలో 2014 నుంచి 2023 సంవత్సరం వరకు ఏటా వరుస క్రమంలో మూడేసి ఉత్తమ చిత్రాల ను ప్రకటించిన సీనియర్ నటుడు మురళీమోహన్, నంది అవార్డుల పునరుద్ధరణకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రెండు ప్రభుత్వాలు వేర్వేరుగా అవార్డులు ప్రకటిస్తే రాగల సమస్యలను ఊహించిన ఆయన పరిశీలించదగ్గ సూచన చేశారు. తెలుగు సినీ పరిశ్రమకు తెలుగు ప్రజలంతా సమానమేనంటూ, రెండు ప్రభుత్వాలు సమన్వయం చేసుకుని ఒక్కో ప్రభుత్వం సంవత్సరం విడిచి సంవత్సరం(రెండు సంవత్సరాల కొకసారి) అవార్డుల ఇస్తే బాగుంటుందని అన్నారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నంది అవార్డుల పునరుద్ధరణ నిర్ణయం తీసుకోవాలి. ఆ తర్వాత పరిశ్రమ పెద్దలతో చర్చించి రెండు రాష్ట్రాల సమన్వయంపై ఆలోచించవచ్చు.

**ప్రజాపక్షం**
**01-06-2025, ఆదివారం**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో నాటకరంగానికి కూడా నంది అవార్డుల ప్రదాన కార్యక్రమం ఉండింది. దాన్ని కూడా పునరుద్ధరించి ఔత్సాహిక నాటకరంగాన్ని ప్రోత్సహించాలి.

తెలుగు సినీ పరిశ్రమ సహా అన్ని ప్రధాన భాషా చిత్రపరిశ్రమలు ఇవాళ పాన్ ఇండియా మార్కెట్‌కు ఉద్దేశించబడ్డాయి. దాంతోపాటు అంతర్జాతీయ మార్కెట్‌ను లక్ష్యం చేసుకుంటున్నాయి. దీనితో ప్రధాన హీరోల సినిమాలు సంవత్సరానికి ఒకటీ విడుదలకాని పరిస్థితి. బడ్జెట్ సినిమాలు చూడటానికి ప్రేక్షకులు రావటం లేదు. ఏ సినిమాకైనా వారాంతం రెండ్రోజులే కలెక్షన్‌లు. దీనితో నిర్మాతలు, బయ్యర్లు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పాన్ ఇండియా మార్కెట్ పేరుతో ముఖ్య నటీనటులు, దర్శకులు ఇతర సాంకేతిక నిపుణుల రెమ్యూనరేషన్ తారాస్థాయికి చేరింది. పర్యవసానంగా వందలకోట్లు ఖర్చుపెట్టగల బహుకొద్ది నిర్మాతలు లేదా నిర్మాతల కూటమి పెద్ద హీరోల సినిమాలు తీయగలుగుతున్నారు. మరోవైపున రెండు — మూడు దశాబ్దాలుగా థియేటర్ల గుత్త విధానం చిన్న సినిమాను చంపేస్తున్నది. ఆ గుత్తాధిపతులు దయతలిస్తేనే చిన్న సినిమాకు థియేటర్ దొరుకుతుంది. అట్టి చిత్రాలు మంచిగా ఆడుతున్నా, పెద్ద సినిమా వస్తుందంటే ఆ బొమ్మను తీసేయాల్సిందే! ఈ పరిస్థితి వికటించి ఈ రోజున థియేటర్లకు సినిమాలు లేక పాత సినిమాల రీరిలీజ్ మొదలైంది. ఇది సంక్షోభానికి ప్రబల సంకేతం. కొద్దిరోజులుగా మీడియాలో గగ్గోలు రేపుతున్న థియేటర్ల బంద్ ఆలోచన పెద్ద వివాదంగా తయారైంది. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లు విడుదలకు ముందు ఈ సమస్య తలెత్త టం చినికిచినికి గాలివానగా తయారైంది. ఆ నలుగురెవరో బయటకు రాక నిర్మాతలు సంజాయిషీలమీద సంజాయిషీలతో గుంజిళ్లు తీస్తున్నారు. ఈ చర్చకు మూలాలు ఎక్కడున్నా అవి సినీ పరిశ్రమలో కుతకుతలాడుతున్న సంక్షోభాన్ని బయటకు లాగాయి. టిక్కెట్ రేట్లు పెంచి, తినుబండారాల రేట్లు విపరీతంగా పెంచి ప్రేక్షకులను దోచుకోవటం కూడా ఈ సంక్షోభంలో ఒక పార్శ్వం. ఇవాళ వినోదానికి ఒటిటి సహా పలు మార్గాలున్నాయి — సినిమాహాలుకే రానక్కర్లేదు. సినిమా హాళ్లను ఫంక్షన్ హాళ్లుగా మార్చే పరిస్థితులను అరికట్టలేకపోతే సినీ పరిశ్రమ భవిష్యత్‌లో పెద్ద ప్రమాదంలో పడుతుంది. ఇది లోతుగా, సమగ్రంగా ఆలోచించాల్సిన సమస్య. పర్సంటేజి పద్ధతికై ఎగ్జిబిటర్ల డిమాండ్‌ను నిర్మాతలు ఈ నేపథ్యంలో చూడాలి.

## గోదావరి జలాలను కొల్లగొట్టే

# బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టు ఆపాలి




ఉజ్జిని రత్నాకర్ రావు
9490952646

గోదావరి నదీజలాలపై అంతర్ రాష్ట్ర వివాదం నడుస్తుండగానే.. బచావత్ ట్రిబ్యునల్ 1980 ఒప్పందానికి విరుద్ధంగా 2014 రాష్ట్ర విభజన చట్టానికి వ్యతిరేకంగా గోదావరి జలాల మళ్ళింపునకు ఆంధప్రదేశ్ ప్రభుత్వం చేబడుతున్న బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును తక్షణమే ఆపాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. సముద్రంలోకి వృథాగా పోతున్న 2వేల టిఎంసిల గోదావరినదీ జలాలను రాయలసీమ జిల్లాలకు, పెన్నానది పరీవాహక ప్రాంతానికి తరలించే విధంగా గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును చేపడుతున్నట్టు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

2023లోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గోదావరి—పెన్నా—కావేరి నదుల అనుసంధానం పేరుతో గోదావరి నదిపై ఇచ్చంపల్లి దగ్గర బ్యారేజ్ నిర్మించి గోదావరి జలాలను కావేరికి అనుసంధానం చేస్తూ డిపిఆర్ ను రూపొందించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వాల అనుమతి కోరింది. దీనిని ఆనాడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్..ఆ తరువాత అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయా? లేవా? తేల్చకుండా, ఎలాంటి శాస్త్రీయ అధ్యయనం చేపట్టకుండా ఏకపక్షంగా ప్రాజెక్టును ఎలా చేపడతారంటూ తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ తర్వాత పార్లమెంట్ ఎన్నిక లు, ఎపిలో చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం.. కేంద్రానికి చంద్రబాబు పూర్తి మద్దతు ఇవ్వడంతో మోడీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చింది. తాజాగా చంద్రబాబు సహకారంతో గోదావరి — కావేరి అనుసంధాన ప్రాజెక్టును మరో రూపంలో కేంద్రం చేపట్టేందుకు పథకం రచించింది. ఇచ్చంపల్లి నుండి గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించడంతో గోదావరి జలాలు దిగువకుపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ పరిధిలో పోలవరం నుంచి నీటిని తరలించవచ్చని కేంద్రం స్కెచ్ వేసింది. దీనికి తోడు చంద్రబాబు పనిలో పనిగా ఇందులో తన రాష్ట్ర ప్రయోజనాన్ని కూడా చూసుకున్నారు. గోదావరి—బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట ద్వారా వృథాగా సముద్రం పాలవుతున్న గోదావరి జలాలను కృష్ణ పెన్నా బేసిన్‌కు తరలించవచ్చని పథకం రూపొందించారు. ఆపై కేంద్రం పెన్నా బేసిన్ నుంచి నేరుగా తమిళనాడులోని కావేరికి కూడా గోదావరి జలాలు తరలించడం సులభమవుతుందని కేంద్రం భావిస్తుంది.

**బనకచర్ల లింకు**

శ్రీశైలం కుడిగట్టు ప్రధానకాలువ పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుండి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ఉంటది. దీని ద్వారానే రాయలసీమ ప్రాంతంలోని జిల్లాలకు కృష్ణా జలాలను అందిస్తున్నారు. ఇప్పుడు గోదావరి జలాలను పోలవరపు నుండి బనకచర్లకు రోజుకు 2 టిఎంసిలు చొప్పున తీసుకుపోయే విధంగా రూ.81వేల కోట్లతోఎత్తిపోతల కాలువలద్వారా తీసుకువెళ్లే విధంగా ప్రాజెక్టును రూపకల్పన చేశారు. దీనికి పర్యావరణం, కేంద్ర జల వనరుల అనుమతులు ఏవీ ఇంకా లేవు. అయితే కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం అండ అవసరం ఉండటంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులతో పాటు ఆర్థిక సహకారం అందించే విధంగా చంద్రబాబు పావులు కదుపుతున్నాడు. ఇక ప్రాజెక్టు పట్టాలెక్కితే నాగార్జునసాగర్ కుడి కాల్వతో పాటు రాయలసీమలోని పెన్నా బేసిన్‌కు కూడా గోదావరి జలాలు పరుగులు పెడుతోంది. పనిలోపనిగా జలాలను కావేరికి అనుసంధానం పేరిట తమిళనాడుకు గూడా తరలించవచ్చనే పథకానికి తోడ్పడుతుందనే మోదీ ఆశ నెరవేర్చుకోవచ్చు.'ఏటా సముద్రంలోకి 4 వేల టిఎంసిల గోదావరి జలాలు వృథాగా పోతున్నాయి. ఆ జలాలను వినియోగించేందుకే పోలవరం నుంచి సాగర్ మీదుగా బనకచర్లకు గోదావరి జలాలను తరలించే గోదావరి కృష్ణా పెన్నా అనుసంధాన ప్రాజెక్టు చేపడుతున్నామని కొన్ని నెలల కిందట ఎపిసిఎం చంద్రబాబు ప్రకటించారు.



నిర్మాణంలోని పోలవరం ప్రాజెక్టు

**చకచకా కదులుతున్న లింకులు**

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులతో పాటు కృష్ణాజలాల్లో న్యాయమైన వాటాను దాదాపు పుష్కర కాలంగా సాగదీస్తున్న మోదీ ప్రభుత్వం చంద్రబాబు తెరపైకి తెచ్చిన గోదావరి, కృష్ణా, పెన్నా అంతర్రాష్ట్ర రివర్ లింక్ ప్రాజెక్టును మాత్రం వేగంగా ముందుకు తీసుకపోతున్నది. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వం జలహారతి పేరిట స్పెషల్ పర్పస్ వెహికల్ కార్పొరేషన్‌ను కూడా ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ఇవ్వాలని జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరుతున్నారని తెలుస్తుంది. దీంతో కేంద్రం ఈ ప్రాజెక్ట పై అధ్యయనానికి చర్యలు చేపట్టింది. కేంద్ర జలశక్తి శాఖ ఆదేశాల మేరకు కృష్ణా, గోదావరి నది యజమాన్య బోర్డులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పిపిఎ)కి లేఖలు రాసింది. చంద్రబాబు ప్రతిపాదించిన ప్రాజెక్టుపై తదుపరి చర్యలు చేపట్టాలని అందులో ఆదేశించింది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు రూ.3వేల కోట్లు సమకూర్చేందుకు ప్రధాని మోదీ సైతం సూత్రప్రాయంగా అంగీకరించినట్టు సమాచారం. ఇందుకుగాను ప్రాజెక్టుకు ఆమోదం కూడా తెలిపేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. త్వరలోనే దీనిపై ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు ఇరిగేషన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాని సూత్ర అంగీకారంతో ప్రాజెక్టు పనులను ఈ ఏడాది పట్టాలు ఎక్కించేందుకు ఎపి సర్కార్ సిద్ధమవుతున్నట్లు ఇరిగేషన్ వర్గాలలో చర్చ కొనసాగుతుంది.

**గోదావరి జలాలపై అంతర్ రాష్ట్ర వివాదం**

కృష్ణ, గోదావరి నదుల జలాల వివాదంపైన విచారణ జరిపిన బచావత్ ట్రిబ్యునల్ 1979 నవంబర్ 27న తీర్పు ప్రకటించింది . ఈ తీర్పుపై ఫర్ దర్ రిపోర్టు 1980 జులై 7న ప్రకటించింది. గోదావరి నది దక్షిణ భారతదేశంలోనే పెద్దది. ఇది మహారాష్ట్ర నాసిక్ జిల్లాలో సముద్రమట్టానికి 3500 అడుగుల ఎత్తులో త్రయంబకేశ్వరం వద్ద, అరేబియా సముద్రానికి 241.39కి.మీ దూరంలో ప్రారంభమై మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా ల గుండా 1464.46 కి.మీ ప్రవహించి రాజమండ్రికి 96.55కి.మీ దూరంలో బంగాళాఖాతంలో కలుస్తుంది. చత్తీస్‌గఢ్, కర్ణాటక, ఒరిస్సా రాష్ట్రాల నుండి ఉపనదులు వచ్చి చేరుతాయి. గోదావరి నదికి తెలంగాణలో పరివాహక ప్రాంతం 80 శాతం ఉండగా, ఎపిలో20 శాతం మాత్రమే ఉంటుంది.

**బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపు**

గోదావరినదిలో 3000 టిఎంసిల వరకు జలాలు అందుబాటులో ఉంటాయని వాటిని ఐదు రాష్ట్రాలకు పంపిణీ చేయడం జరిగింది. ఎపి ఉమ్మడి రాష్ట్రానికి 1479 టిఎంసిల నీటిని కేటాయించింది. 1975 నుండి 1980 వరకు 5 రాష్ట్రాలు గోదావరి జలాల పంపిణీపై 10 ఒప్పందాలు కుదుర్చుకున్నవి. ఈ ఒప్పందాలను అన్ని రాష్ట్రాలు అమలు పరచాలి. పోలవరం ద్వారా గోదావరి నుంచి 80 టిఎంసిల నీటిని తుమ్మిడిహట్టి నుంచి ఎపి కృష్ణా డెల్టాకు తీసుకుంటున్నందున, కృష్ణానదికి ఎగువ ఉన్న పై రాష్ట్రాలకు 80 టిఎంసిల కృష్ణా నీటిని ఉపయోగించాలని బచావత్ ట్రిబ్యునల్ పేర్కొంది. ఇందులో ఉమ్మడి ఎపికి 45 టిఎంసిలు, కర్నాటకకు 21 టిఎంసిలు, మహారాష్ట్రకు 14 టిఎంసిల చొప్పున హక్కు కల్పించారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగినందున న్యాయబద్ధంగా ఆ 45 టిఎంసిలు తెలంగాణకు దక్కాలి. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలు విడిపోవడంతో గోదావరి జలాలను పునఃపంపిణీ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.

గోదావరి నదీ పరివాహక ప్రాంతాన్నిబట్టి తెలంగాణకు 1184 టిఎంసిల పైగానే నీటి వాటా రావాలి. రెండు రాష్ట్రాలకు నదీ జలాల పునఃపంపిణీ కానందు న బచావత్ ట్రిబ్యునల్ 1980 ప్రకారం, 2014 రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఎపి ప్రభుత్వం గోదావరి బనకచర్ల ప్రాజెక్టు చేపట్టటం చట్ట వ్యతిరేకమని, దీనిని వెంటనే ఆపాలని గోదావరి నది జలాల ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం కోరింది. కేంద్ర ప్రభుత్వం దీనిపై ఎటూ తేల్చకుండా పెండింగ్‌లో ఉంచినందున అనుమతులు ఇవ్వటం విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.

ఈ నేపథ్యంలో తక్షణమే గోదావరి బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వొద్దని అది కేంద్రాన్ని కోరింది.. గోదావరి నదిపై చేపడుతున్న తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని డిమాండు చేసింది.

# టిడిపి మహానాడు : తెలంగాణ

ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగు దేశం పార్టీ మహానాడును కడపలో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించుకున్నారు. మూడు దశాబ్దాల క్రితం పార్టీ పగ్గాలు చేపట్టిన టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడునే మరో రెండేళ్ళు పాటు జాతీయాధ్యక్షుడిగా మహానాడు ఏకగ్రీవంగా ఎన్నుకుంది. చివరి రోజున జరిగిన బహిరంగ సభలో లక్షల మంది కార్యకర్తలు హాజరయ్యారు. ఎన్నికల్లో తన ప్రధాన ప్రత్యర్థి, వైసిసి అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి స్వంత ఇలాఖా కడపలో మహానాడు పెట్టడం ద్వారా తన బలాన్ని చంద్రబాబు చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ టిడిపి కార్యకర్తలకు మహానాడు మంచి టానిక్కును ఇచ్చిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎటొచ్చి తెలంగాణ టిడిపి కార్యకర్తలకు మాత్రం మరోసారి నిరాశే ఎదురైందని చెప్పొచ్చు. ఆ పార్టీ లెక్కల ప్రకారం టిడిపి మొత్తం సభ్యత్వం 1.02 కోట్లు కాగా, అందులో ఆంధ్రప్రదేశ్‌లోనే అధికభాగం 1.01 కోట్లు ఉండగా, తెలంగాణలో 1.78 లక్షలు, అండమాన్‌లో 4,268 మంది సభ్యులుగా ఉన్నారు. గత కొన్నేళ్ళుగా తెలంగాణలో టిడిపిని పట్టించుకున్న దాఖలాలు లేవు. తెలంగాణలో శాసనసభ ఎన్నికలకు ఏడాది ముందు ఖమ్మంలో పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేసి తెలంగాణలో పోటీకి సన్నద్ధమవుతున్నట్లు ప్రకటించారు. ఆ తరువాత మరికొన్ని సభలు నిర్వహిస్తామని చెప్పినప్పటికీ ముందడుగు పడలేదు. శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయబోమని నిర్ణయించుకోవడంతో ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ రాజీనామా చేసి తన దారేదో తాను చూసుకున్నారు. రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని నియమించలేదు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలపైనే ఫోకస్ పెట్టిన చంద్రబాబు అక్కడ గెలిచాక తెలంగాణలో కూడా పార్టీ పునరుద్ధరిస్తారేమోనని తెలంగాణ తెలుగు తమ్ముళ్ళు భావించారు. జనవరి మాసంలో హైదరాబాద్‌లో తెలంగాణ నాయకులతో సమావేశమైనప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి పార్టీని బలోపేతం చేసుకుందామని చెప్పిన మాటలు ఉన్న అతి కొద్ది మంది నాయకులలో ఆశలు చిగురింపజేశాయి. ఆ దిశగా అడుగులు పడకపోవడం, కనీసం ఇక్కడ మినీ మహానాడును కూడా నిర్వహించకపోవడంతో నిరాశ చెందారు. మహానాడు నుంచి ఈ సారైనా తమకు దిశానిర్దేశం చేస్తారని తెలంగాణ తెలుగు తమ్ముళ్ళు భావించినప్పటికీ కడపలో ఆ సంకేతాలు వెలువడలేదు.

**ఆంధ్రప్రదేశ్‌కే ప్రాధాన్యం**

అధికారంలో ఉన్న రాష్ట్రంగా అక్కడ ప్రాధాన్యత ఇవ్వడం తప్పుబట్టలేము. తెలంగాణలో పుట్టిన పార్టీ అని, రెండు రాష్ట్రాలు రెండు కళ్ళు అని చెప్పినప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌కే టిడిపి మొగ్గ అని మహానాడు ద్వారా మరోసారి రూఢీ అయింది. అయితే, మహానాడు తీర్మానాలలో మాత్రం టిడిపి తెలంగాణకు చోటు కల్పించింది. మొత్తం 15 తీర్మానాలలో నాలుగు ఇక్కడికి సంబంధించినవి ఉన్నాయి. తీర్మానాల చివరలో తెలంగాణ తీర్మానాలు పేరిట 1. కుదేలైన వ్యవసాయం,




సాగునీటి రంగాలు, 2.కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు — వైఫల్యాలు, 3. సంక్షోభంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, 4.ప్రజాసంక్షేమం పట్టని కాంగ్రెస్ పాలకులు అనే నాలుగు తీర్మానాలను మహానాడులో చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయాలని, ఇచ్చిన ప్రతి ఎన్నికల హామీని అమలు చేయాలని డిమాండ్ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి ప్రభుత్వం ఏర్పడడానికి ఆరు నెలలే తేడా. అక్కడి ఆర్థిక పరిస్థితి దారుణంగానే ఉన్నా, ఎన్నికల హామీలను అన్నిటినీ అమలులోకి తీసుకురాకున్నా, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మహానాడు తీర్మానాలలో ఎత్తిచూపడం విడ్డూరం. టిడిపి కీలక మద్దతుతోనే కేంద్రంలో మోదీ ప్రభుత్వం అధికారాన్ని మూడవసారి నిలుపుకోగలిగింది. అందుకు కేంద్ర ప్రభు త్వం నుంచి కూడా ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక ఆసరా, ఇతర పథకాలు, ప్రాజెక్టులు దేశంలో ఇతర రాష్ట్రాలకంటే మెండుగా లభిస్తున్నాయి. తెలంగాణకు మాత్రం రావాల్సినవి రాకపోగా, మునుపెన్నడూ లేనివిధంగా ఇక్కడ నుంచి బిజెపికి 8 ఎంపిలను ఇచ్చినా రాష్ట్రానికి పెద్దగా దక్కిందేమి లేదు.

**గత మహానాడులో నయం**

ఒంగోలులో 20 జరిగిన గత టిడిపి మహానాడు(2022)లో కాస్త నయం. అమలు కాని విభజన హామీలు అనే తీర్మానం కింద బయ్యారం స్టీల్ ప్లాంట్, ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, వెనుబడిన జిల్లాల అభివృద్ధి, అసెంబ్లీ సీట్ల పెంపుదల అంశాలను ప్రస్తావించింది.

అన్నిటికి మించి తెలంగాణకు ఒక ప్రాజెక్టుకు జాతీయా హోదా ఇవ్వాలనే పునర్విభజన హామీ చట్టాన్ని ఉటంకిస్తూ కాళేశ్వరం లేదా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలన్న డిమాండ్‌పై కేంద్రం ఉద్దేశ పూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శపెట్టింది. అలాగే తెలంగాణకు నిధులు ఇవ్వడంపై కేంద్రం చిన్న చూపు చూస్తుందని కూడా తెలిపింది. ఇవి రెండు కీలక అంశాలను ఇప్పుడు కేంద్రంలో తమ ఆసరాతో మనుగడ సాగిస్తున్న ఎన్‌డిఏ ప్రభుత్వం ఉన్న సందర్భంలో టిడిపి తాజా మహానాడులో ప్రస్తావించలేదు.

సరికదా, తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి రూ.80 వేల కోట్లతో మూడు దశల్లో 3 వేల టిఎంసిల గోదావరి వరద నీటి నుంచి 200 టిఎంసిల నీటిని రాయలసీమకు తరలిస్తామని మహానాడు తీర్మానంలో పేర్కొన్నారు. ఇది పోలవరం—బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుకు సంబంధించిందే. దీనిపై తెలంగాణ ప్రభుత్వం తన అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నది. అంతటి భారీ ఖర్చుతో నిర్మించడంపై ఆంధ్రప్రదేశ్‌లో కూడా కొన్ని పార్టీలు, సంస్థలు వ్యతిరేకిస్తున్నాయి. పెండింగ్ ప్రాజెక్టులను వదిలేసి, ఇంత పెద్ద మొత్తంతో చేయడమేమిటని ప్రశ్నిస్తున్నాయి.

ఒకదశలో వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ తరహాలోనే తెలంగాణలో కూడా టిడిపి, బిజెపి, జనసేన కూటమిగా పోటీ చేస్తాయనే ప్రచారం జరిగింది. అది కాస్త తగ్గుముఖం పట్టింది. ఆ పార్టీకి హైదరాబాద్, ఖమ్మం, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికీ కొంత మంది అభిమానులు ఉన్నారు. టిడిపి అవసరం లేకుండానే స్వంతంగానే బలపడే రాష్ట్రం తెలంగాణ అని బిజెపి భావిస్తోంది. తానెందుకు అవరోధం కావాలని టిడిపి అనుకుందేమో అందుకే అధికారంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌పైనే మొత్తం ఫోకస్ పెట్టినట్లు మహానాడు ద్వారా మరోసారి స్పష్టమైంది. అందుకే రెండు కళ్ళలో ఒక కన్నైన తెలంగాణ అంశాలను పెద్దగా పట్టించుకోలేదు.

# జాతీయం
NATIONAL & GENERAL NEWS

## ఫలించిన భారత్ దౌత్యం
కొలంబియా ప్రకటన వెనక్కి

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ వ్యక్తం చేసిన అసహనం ఫలితాన్నిచ్చింది. తమ సంతాప ప్రకటనను కొలంబియా వెనక్కి తీసుకుంది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులోభాగంగా థరూర్ నేతృత్వంలోని బందం కొలంబియాకు వెళ్లింది. ఆ దేశ విదేశాంగ శాఖ ఉప మంత్రి రోసా యెలాండ్ విల్లావిసెన్సియోతో థరూర్ భేటీ అయ్యారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన పూర్తి విషయాలు ఆయన తెలియజేశారు. అనంతరం యెలాండ్ మీడియాతో మాట్లాడుతూ తమ ప్రకటనను వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. 'ఈ రోజు భారత బందం మాకు అన్ని విషయాలు తెలియజేసింది. కశ్మీర్‌లో ఏం జరిగిందనేది పూర్తిగా తెలుసుకున్నాం. దాడులకు దారితీసిన పరిస్థితిపై అవగాహన వచ్చింది' అని వెల్లడించారు.

# సిందూర్ శౌర్యానికి చిహ్నం

### బుల్లెట్లతో దాడి చేస్తే ఫిరంగిగుండ్లతో సమాదానం ఇస్తాం
### పాకిస్థాన్‌ను గట్టిగా హెచ్చరించిన ప్రధాని మోదీ



**భోపాల్ :** పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'సిందూర్' శౌర్యానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోడీ ఉద్ఘాటించారు. బుల్లెట్లకు ఫిరంగి గుండ్లతో సమాధానం ఇస్తామని పాకిస్థాన్‌ను తీవ్రస్థాయిలో హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్'ను దేశ చరిత్రలోనే అతిపెద్ద, అత్యంత విజయవంతమైన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌గా ఆయన అభివర్ణించారు. 'సిందూర్ ఇప్పుడు దేశంలో శౌర్యానికి చిహ్నంగా మారింది... మీరు బుల్లెట్లను పేల్చితే, వాటికి ఫిరంగి గుండ్లతో సమాధానం ఇస్తామని గుర్తుంచుకోవాలని పాక్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేరు ప్రఖ్యాతలు పొందిన రాణి 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో శనివారం జరిగిన లోక్‌మాతా దేవి అహల్యాబాయి మహిళా సశక్తీకరణ్ మహా సమ్మేళనంలో మోదీ పాల్గొని మాట్లాడారు. భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని, సిందూరం మన సంప్రదాయంలో మహిళా శక్తికి చిహ్నమని అ'న్నారు. రామభక్తిలో మునిగిపోయిన హనుమాన్ జీ సిందూరాన్ని కూడా ఆస్వాదిస్తారని, శక్తి పూజలో మనం సిందూరాన్ని ఉపయోగిస్తామన్నారు. ఈ సిందూరం ధైర్యానికి చిహ్నంగా మారిందని ఆయన అన్నారు. మే ప్రారంభంలో భారత సాయుధ దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై క్షిపణి దాడులు చేసిన విషయం తెలిసిందే. వాటిలో జైషే మొహమ్మద్ బలమైన బహావల్పూర్, లష్కరే తోయిబా స్థావరం మురిద్కే ఉన్నాయి. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో 26 మంది పౌరులను ఊచకోత కోసిన రెండు వారాల తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో సైనిక దాడులు జరిగాయి. కాగా, పహల్గామ్‌లో, ఉగ్రవాదులు భారతీయుల రక్తాన్ని చిందించడమే కాకుండా, మన సంస్కృతిపై కూడా దాడి చేశారని, వారు మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారని మోదీ అన్నారు. అతి పెద్ద విషయం ఏమిటంటే ఉగ్రవాదులు భారతదేశ మహిళా శక్తిని సవాలు చేశారని అన్నారు. ఈ సవాలు ఉగ్రవాదులకు, వారి నిర్వాహకులకు చరమగీతంలా మారిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారతదేశ చరిత్రలో ఉగ్రవాదులపై జరిగిన అతి పెద్ద, అత్యంత విజయవంతమైన ఆపరేషన్ అని, పాక్ సైన్యం ఊహించలేకపోయినా, మన సైన్యం ఉగ్రవాదుల స్థావరాలను నాశనం చేసిందని స్పష్టం చేశారు. ఈసారి 75 మంది మహిళలు పార్లమెంటు సభ్యులు అయ్యారని, ఈ సంఖ్యను పెంచడమే మాతమ ప్రయత్నమని తెలిపారు. నారీ శక్తి వందన్ అధినియం వెనుక ఉన్న స్ఫూర్తి ఇదేనన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళా రిజర్వేషన్ అంశాన్ని సాధించామన్నారు. దేశ రక్షణలో భారతదేశ కుమార్తెల సామర్థ్యాన్ని ప్రపంచం నేడు చూస్తోందని ప్రధానమంత్రి అన్నారు. సెయిలింగ్ బోట్‌లో ప్రపంచాన్ని విజయవంతంగా చుట్టి వచ్చిన తర్వాత గోవాకు తిరిగి వచ్చిన భారత నావికాదళానికి చెందిన లెఫ్టినెంట్ కమాండర్ రూప ఎ, ఆమె భాగస్వామి లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా కె గురించి ప్రస్తావిస్తూ, నేవీకి చెందిన ఇద్దరు ధైర్యవంతులైన కుమార్తెలు సుమారు 250 రోజుల సముద్ర ప్రయాణాన్ని పూర్తి చేశారని ప్రధాని అన్నారు. 'వారు మోటారుపై కాకుండా గాలిపై నడిచే పడవలో వేల కిలోమీటర్లు ప్రయాణించి భూమిని చుట్టి వచ్చారని, 250 రోజులు సముద్రంలో ఉండడాన్ని ఒక సారి ఊహించుకోండని సూచించారు. అహిల్యాబాయి హోల్కర్ భారతదేశ వారసత్వ సంరక్షకురాలిగా ఉన్నారని, దేశ దేవాలయాలు, తీర్థయాత్ర ప్రదేశాలు దాడికి గురైనప్పుడు వాటిని రక్షించారని కూడా ఆయన అన్నారు. 18వ శతాబ్దపు మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి రాణి హోల్కర్. ఆమె అసాధారణ పాలన, సామాజిక సంక్షేమం పట్ల నిబద్ధత, సంస్కృతి, ఆధ్యాత్మికతకు చేసిన కృషి గుర్తుండిపోతుందన్నారు. కాగా, ప్రధాని మోదీ ముందుగా ఆమె 300వ జయంతిని పురస్కరించుకుని స్మారక స్టాంపు, రూ.300 నాణెంను విడుదల చేశారు.

# బిఎస్‌ఎఫ్ ధీర నారీ.. అసిస్టెంట్ కమాండర్ నేహా భండారీ

### అసాధారణ ధైర్యం ప్రదర్శించారని ఆర్మీ చీఫ్ జనరల్ ద్వివేదీ కితాబు
### 'ప్రశంస డిస్క్' ప్రదానంతో నేహాకు సత్కారం



**జమ్ము :** ఆపరేషన్ సిందూర్ సమయంలో అసాధారణ ధైర్యాన్ని, కార్యచరణ నైపుణ్యాన్ని ప్రదర్శించిన సరిహద్దు భద్రతాదళం (బిఎస్‌ఎఫ్) అసిస్టెంట్ కమాండర్ నేహా భండారీని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేదీ ప్రశంసాపత్రంతో సత్కరించారని శనివారం ఆర్మీ తెలిపింది.ఆపరేషన్ సిందూర్ సమయంలో పారామిలిటరీ దళం, మాజీ సైనికుల పాత్రను కూడా ద్వివేదీ ప్రశంసించారని పేర్కొన్నది. చీఫ్ ఆర్మీ స్టాఫ్ (సిఓఏఎస్) ఉపేంద్ర ద్వివేదీ గురువారం తన రెండు రోజులు పర్యటన కోసం జమ్మూకు వచ్చారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అధ్యక్షత వహించిన అత్యున్నత భద్రత సమీక్ష సమావేశానికి ఆయన హాజరయ్యారు. జమ్ముకశ్మీర్‌లోని పర్గ్వాల్ సెక్టార్‌లో కార్యాచరణ సంసిద్ధతను ద్వివేదీ ఈ సందర్భంగా సమీక్షించారు. ఆయన ఆజ్ఞాపించిన దళాలున్న టైగర్ డివిజన్‌ను సందర్శించారు. ఆపరేషన్ సిందూర్‌లో అత్యద్భుత సామర్థ్యాలను ప్రదర్శించారని వారిని ప్రశంసించారు. 'భద్రతా దృక్పథంలో మార్పు చెందుతూ అప్రమత్తంగా ఉండాల్సిన ప్రాముఖ్యతను ఆయన నొక్కిచెప్పారు' అని భారత ఆర్మీకి చెందిన అడిషనల్ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ (ఎడిజిపిఐ) శనివారం నాడు 'ఎక్స్'పోస్ట్‌లో రాశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర ద్వివేదీ సైన్యంతో సరిహద్దు భద్రతా బలగాల సన్నిహిత కార్యాచరణ ఏకీకరణను ప్రశంసించారు. అంతేకాకుండా జమ్ములోని అఖ్నూర్ సెక్టార్‌లోని తన ఫార్వర్డ్ పోస్టులను రక్షించడంలో ఎంతో ధైర్యసాహసాలు ప్రదర్శించిన అసిస్టెంట్ కమాండర్ నేహా భండారీని కూడా ఆయన ప్రశంసించారని తెలియజేశారు. జనరల్ ద్వివేదీ సందర్శనకు సంబంధించిన అనేక చిత్రాలను ప్రదర్శిస్తూ ఆర్మీ ఈ విషయాన్ని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భద్రతా బలగాలకు మాజీ సైనికులు ఇచ్చిన మద్దతు వెలకట్టలేనిదని ఉపేంద్ర ద్వివేదీ ప్రశంసించినట్లు తెలియజేసింది. శుక్రవారం నాడు ఆర్మీచీఫ్ ఢిల్లీకి తిరిగివెళ్లేటప్పుడు సరిహద్దు భద్రతా దళం అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారీని ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆమె తన ఆపరేషనల్ సమర్థతను ప్రదర్శించినందుకు ఆర్మీచీఫ్ అవార్డు ప్రదానం చేశారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఉన్న పాకిస్థాన్ పోస్ట్‌పై కనురెప్పవాల్చకుండా సరిహద్దును సంరక్షించేందుకు తన బృందాన్ని కమాండ్ చేయడంలో నేహా భండారీ అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించారని ద్వివేదీ నేహా భండారీని ప్రశంసించారు. జీరోలైన్ వెంబడి శతృభూభాగానికి దగ్గరగా ఉన్న మూడు శతృశిబిరాలను శతృదేశ బలగాల చర్యలను బలంగా తిప్పికొట్టడంలో విజయం సాధించేలా నేహాభండారీ ధైర్యంగా తన బృందాన్ని నడిపించారు.సవాళ్లతో కూడిన పరిస్థితులలో కూడా ముందుకు మోహరించబడిన బిఎస్‌ఎఫ్ దళానికి నేహా భండారీ ధైర్యంగా నాయకత్వం వహించారని ప్రశంసించినట్లు ఆర్మీ తెలిపింది.

### ఎవరీ నేహా భండారీ..?

ఉత్తరాఖాండ్‌లోని మూడవ తరానికి చెందిన కుంటుంబం నుంచి అధికారిణిగా వచ్చిన నేహా ఆపరేషన్ సిందూర్ సమయంలో జమ్ము జిల్లాలోని అఖ్నూర్ సెక్టార్ యొక్క పర్గ్వాల్ ముందు భాగాన ఉన్న సరిహద్దు ఔట్‌పోస్ట్‌ను కమాండింగ్ చేయడానికి సరిహద్దు భద్రతా దళం తరపున సారథ్యం వహించారు. నేహా భండారీ తాత భారత సైన్యంలో పనిచేశారు. ఆమె తల్లి దండ్రులు ఇద్దరూ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్)లో పనిచేశారు. నేహా భండారీ ఆమె కుటుంబం నుంచి వచ్చిన మూడవ తరం ఆఫీసర్‌గా ఇప్పుడు సైన్యం ప్రశంసలు అందుకుంటున్నారు. 'నా దళాలతో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఒక పోస్ట్‌ను నిర్వహిస్తున్నందుకు నాకు ఎంతో గర్వంగాఉంది. నేను నిర్వహిస్తున్న పోస్ట్ అఖ్నూర్‌పర్గ్వాల్ ప్రాంతంలోని పాకిస్తాన్ పోస్ట్ నుండి దాదాపు 150మీటర్ల దూరంలో ఉంది' అని నేహా భండారీ 'పిటిఐ'కి చెప్పారు.

# అమెరికా సుంకాలతో ప్రతికూల ప్రభావం: జిటిఆర్‌ఐ



**న్యూఢిల్లీ:** ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలు రెట్టింపు చేయడంతో భారత ఎగుమతులు తీవ్రంగా ప్రభావితమవుతాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్‌ఐ) శనివారం పేర్కొంది. ఈ చర్య భారత ఉత్పత్తిదారులు, ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని జీటీఆర్‌ఐ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ అన్నారు. భారత్‌పై ఈ పరిణామం ప్రత్యక్షంగా ఉంటుందని అన్నారు. ఈ సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా ఎగుమతులపై భారత్ ప్రతీకార సుంకాలు విధిస్తుందో లేదో చూడాలని అన్నారు. గతంలో విధించిన ఉక్కు సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికా వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించే ఉద్దేశాన్ని సూచిస్తూ భారత్ ఇప్పటికే ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ)లో అధికారిక నోటీసు జారీ చేసిందని అన్నారు. ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాలను రెట్టింపు చేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. 1962 నాటి అమెరికా వాణిజ్య విస్తరణ చట్టంలోని సెక్షన్ 232 కింద ఈ పెంపుదల చేశారు. విదేశాల నుండి దిగుమతులు జాతీయ భద్రతకు ప్రమాదంగా భావిస్తే సుంకాలు లేదా ఇతర వాణిజ్య పరిమితులు విధించడానికి ఈ చట్టం అనుమతిస్తుంది. 2018లో ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకాలు విధించేందుకు ట్రంప్ మొదట ఈ సెక్షన్ వినియోగించారు. తిరిగి 2025 ఫిబ్రవరిలో ఉక్కు, అల్యూమినియంపై సుంకాలను 25 శాతానికి పెంచారు. 202425లో, భారతదేశం అమెరికాకు 4.56 బిలియన్ డాలర్ల విలువైన ఇనుము, ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులు ఎగుమతి చేసింది. వీటిలో 587.5 మిలియన్ డాలర్ల ఇనుము, ఉక్కు, 3.1 బిలియన్ డాలర్ల ఇనుము లేదా ఉక్కు వస్తువులు, 860 మిలియన్ డాలర్ల అల్యూమినియం, సంబంధిత వస్తువులు ఉన్నాయి.

# మోదీ మౌనం వీడేదెప్పుడు?

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ నిలదీత



**న్యూఢిల్లీ :** తాజా పోరాటంలో భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించింది తానేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటుండడపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎప్పుడు స్పందిసారని కాంగ్రెస్ ప్రశ్నించింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ ట్రంప్ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో ట్యాగ్ చేస్తూ, రెండు పొరుగు దేశాల మధ్య కాల్పుల విరమణలో తన పాత్ర ఉందని మోదీ గొప్ప స్నేహితుడు 21 రోజుల్లో 11వ సార్లు చెప్పుకున్నారన్నారు. దీనిపై మోదీ ఎప్పుడు స్పందిస్తారని నిలదీశారు. '20 రోజుల్లో 3 దేశాల్లోని 3 నగరాల్లో ఇది 9వ సారి. డొనాల్డ్ భాయ్ 4 రోజుల భారత్–పాకిస్థాన్ యుద్ధాన్ని ఎలా ఆపారో అదే ఘటనల క్రమాన్ని పునరావృతం చేస్తూనే ఉన్నారు. మే 23న న్యూయార్క్‌లోని కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్‌కు సమర్పించిన పిటిషన్‌లో ట్రంప్ వాణిజ్య కార్యదర్శి సరిగ్గా అదే వాదనలు చేశారని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. 'కానీ డోనాల్డ్ భాయ్ స్నేహితుడు నరేంద్ర మోడీ తన వాదనలను పూర్తిగా మౌనంగా విస్మరిస్తూనే ఉన్నారు. ప్రధానమంత్రి ఎందుకు మాట్లాడరు? అని నిలదీశారు. ట్రంప్ వాదనలను స్పష్టం చేయాలని, భారత్, పాకిస్తాన్‌లను ఆయన హైఫన్ చేయడాన్ని వ్యతిరేకించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ కోరుతోంది. భారత్, పాకిస్థాన్ మధ్య సమస్యలు ద్వైపాక్షికంగా, మూడవ పక్ష జోక్యం లేకుండా పరిష్కరించబడతాయని ప్రభుత్వం పేర్కొంది.

**మోదీ సమాధానం చెప్పాలి**

భారత్, పాకిస్తాన్ కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి వాణిజ్య ఒప్పందం ప్రతిపాదించబడిందని అమెరికా పరిపాలన ఉన్నతాధికారి ఒకరు యుఎస్ కోర్టుకు చెప్పిన తర్వాత, ప్రధాని నరేంద్ర మోడీ దేశం కంటే 'వాణిజ్యం' ఎందుకు ఎంచుకున్నారో సమాధానాలు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.. కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానని ట్రంప్ 11 సార్లు చెప్పినప్పటికీ, మోదీ దానిని ఒక్కసారి కూడా తిరస్కరించలేదని రణదీప్ సుర్జేవాలా అన్నారు. ఇప్పుడు, అఫిడవిట్ రూపంలో డాక్యుమెంటరీ ఆధారాలు కూడా అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. '... అధ్యక్షుడు ట్రంప్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయి యుద్ధాన్ని నివారించడానికి రెండు దేశాలు అమెరికాతో వాణిజ్య ప్రవేశాన్ని అందించిన తర్వాతే ఈ కాల్పుల విరమణ సాధ్యమైంది. ఈ సందర్భంలో అధ్యక్ష అధికారాన్ని పరిమితం చేసే ప్రతికూల తీర్పు భారత్, పాకిస్తాన్ అధ్యక్షుడు ట్రంప్ ఆఫర్ చెల్లుబాటును ప్రశ్నించడానికి దారితీస్తుంది. ఇది మొత్తం ప్రాంతం భద్రతకు, లక్షలాది మంది జీవితాలకు ముప్పు కలిగిస్తుంది' అని సుర్జేవాలా పేర్కొన్నారు. ప్రధానిపై ప్రశ్నల వర్షం కురిపించారు. 'మోదీ జీ, బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి.

# కేరళ, అసోంలో వర్ష బీభత్సం

### వరద పోటుతో తీవ్ర నష్టం
### అసోంలో కొండచరియలు పడి ఐదుగురి మృతి



**తిరువనంతపురం:** ఈశాన్య, దక్షిణ రా ష్ట్రాల్లో వర్షాలు బీభత్సం సృష్టించగా... వరదలతో నష్టం వాటిల్లింది. నదులు పో టెత్తడంతో ఇళ్లు, రోడ్లు కొట్టుకుపోయి జనజీవనం అస్తవ్యస్థమైంది. అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయలోనూ భారీ వర్షాలు కురిశాయి. 24 గంటలుగా ఎడతెరిపి లే కుండా కురిసిన వర్షాలతో అసోంలో కొండ చరియలు విరిగిపడి ఐదుగురు చనిపోయారు. చిరాంగ్, బక్సా, బరాపేట, బోంగైగావ్, బాజాలి, తముల్పూర్, దర్రాంగ్, ఉదల్గురిలో శనివారం రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆరు జిల్లాలకు వరదకు రాగా 10 వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. కామరూప్, కామరూప్ మెట్రోపాలిటన్ జిల్లాల్లో శనివారం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ఇచ్చారు. విద్యా సంస్థలన్నింటిని మూసివేశారు. ఈ మేరకు అసోం రాష్ట్ర విపత్తు నివారణ యంత్రాంగం (ఏఎస్‌డీఎంఏ) తెలిపింది. దక్షిణాది రాష్ట్రమైన కేరళను వరదలు ముంచెత్తాయి. చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. భారీ వర్షాలతో రోడ్లన్నీ చెరువులయ్యాయి. నదుల ఉధృతికి ఆయా ప్రాంతాలో జనజీవనం స్తంభించింది. కాసార్‌గాడ్‌లో మధువాహిని నది పోటెత్తింది. పరివాహక ప్రాంతాల్లో ఇళ్లు, రోడ్లు కొట్టుకుపోయాయి. కోజికోడ్, కన్నూర్ జిల్లాల్లో తీవ్ర నష్టం జరిగింది. కొట్టాయంలో 46 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. 1,136 మంది అక్కడ ఆశ్రయం పొందుతున్నారు.అలప్పుజా జిల్లా పరిసరాల్లోని 26 కేంద్రాలలో 851 మందికి పునరావాసం కల్పించారు. శుక్రవారం 19 ఇళ్లు దెబ్బతిన్నాయి. తిరువనంతపురం, కొల్లాం, పతాన్‌మిట్ట, అలప్పుజా, కొట్టాయం, ఇడుక్కీ, ఎర్నాకులం, త్రిస్సూర్, మలప్పురం, కోజికోడ్, కన్నూర్ జిల్లాల్లో గంటకు 50 కిమీల వేగంతో గాలులు వీస్తూ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. అసోంలో 24 గంటల్లో కురిసిన వర్షాల వల్ల కొండ చరియలు విరిగి పడి ఐదుగురు ప్రాణాలు కోల్పోయినట్లు కామరూప్ మెట్రోపాలిటన్ జిల్లా నివేదించింది. పట్టణ వ్యవహారాల మంత్రి జయంత మల్ల బరువా మాట్లాడుతూ గువహటి శివార్లలోని బొండా ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి శుక్రవారం ముగ్గురు మహిళలు చనిపోయారన్నారు. సహాయ, పునరావాస పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. కామరూప్ మెట్రోపాలిటన్, కామరూప్, కచ్చర్ జిల్లాల్లోని వరదలు సంభవించి, 10,150 మందిని రెండు శిబిరాలకు తరలించినట్లు ఏఎస్‌డీఎంఏ పేర్కొంది. ధీమాంజి, లఖింపూర్, గోలాఘాట్ జిల్లాలు ముంపునకు గురైనట్లు తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో వరదలతో రెండు వేల మంది ప్రభావితం కాగా, ముంపు ప్రజలను తరలించడంలో ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ నిమగ్నమైనట్లు ఏఎస్‌డీఎంఏ వెల్లడించింది.

## లాలూకు దక్కని ఊరట



**న్యూఢిల్లీ:** ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఉద్యోగాలకు భూములు కేసులో సిబిఐ విచారణ నిలుపుదల కోరుతూ ఆయన వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది. ఇప్పటికే ఈ అంశం ప్రత్యేక న్యాయమూర్తి ముందు వాదనలకు సిద్ధంగా ఉందని, ఈ తరుణంలో స్టే కుదరదని స్పష్టం చేసింది.

## విద్వేష ప్రసంగం కేసులో ఎమ్మెల్యే అబ్బాస్‌కు రెండేళ్ల జైలు



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లో గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా విద్వేషపూరిత ప్రసంగం చేసిన కేసులో ఎమ్మెల్యేకి కోర్టు శిక్ష విధించింది. ఉత్తరప్రదేశ్‌లోని మావు జిల్లాలో ఎంపి/ఎమ్మెల్యే కోర్టు సుహల్దేవ్ భారతీయ సమాజ్ పార్టీ (ఎస్‌బీఎస్‌పీ) ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీకి రెండేళ్ల జైలుశిక్ష విధించింది. ఇదే కేసులో దోషిగా తేలిన అబ్బాస్ అన్సారీ సన్నిహితుడు మన్సూర్ అన్సారీకి కూడా కోర్టు ఆరు నెలల జైలుశిక్ష విధించింది. విద్వేషపూరిత ప్రసంగం, ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులలో ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీ, అతడి సన్నిహితుడు మన్సూర్ అన్సారీలను ఎంపీ/ఎమ్మెల్యే కోర్టు శనివారం దోషులుగా తేల్చింది. అబ్బాస్ అన్సారీకి రెండేళ్ల జైలుశిక్ష, రూ.రెండు వేల జరిమానా విధించింది. మన్సూర్ అన్సారీకి ఆరు నెలల జైలు శిక్ష విధించింది.


## తాజ్‌మహల్ రక్షణకు యాంటీ డ్రోన్ వ్యవస్థ

**ఆగ్రా:** తాజ్‌మహల్ రక్షణకు ప్రత్యేక యాంటీ డ్రోన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అదనపు భద్రతలో భాగంగా పాలరాతి కట్టడం వద్ద ఈ ఏర్పాట్లు చేశారు. తాజ్ సెక్యూర్టీకి చెందిన ఏసీపీ సయ్యద్ ఆరిబ్ అహ్మద్ మాట్లాడుతూ... తాజ్‌మహల్ పరిసరాల్లో ఎటువంటి డ్రోన్లను రానివ్వకుండా యంటీ డ్రోన్ వ్యవస్థను అమర్చినట్లు చెప్పారు. చుట్టూ 500 మీటర్ల మేర యాంటీ డ్రోన్ వ్యవస్థ నిఘా ఉంటుందన్నారు. ఎటువంటి డ్రోన్ కనిపించినా దాన్ని గుర్తించి, ధ్వంసం చేస్తుందని ఆరిబ్ చెప్పారు. వాస్తవానికి యాంటీ డ్రోన్ వ్యవస్థ... సుమారు ఎనిమిది కిలోమీటర్ల పరిధి వరకు పనిచేస్తుందని, కానీ తాజ్ పరిసరాలను సెక్యూర్టీ సున్నిత ప్రదేశంగా భావిస్తూ కేవలం 500 మీటర్ల పరిధికే పరిమితం చేసినట్లు అహ్మద్ తెలిపారు. రేడియో ఫ్రీక్వెన్సీ, జీపీఎస్ సిగ్నల్ జామ్ టెక్నాలజీ ద్వారా యాంటీ డ్రోన్ వ్యవస్థ... డ్రోన్లను కూల్చుతుందని వివరించారు. డ్రోన్ కూలిపోగానే అక్కడకు ర్యాపిడ్ రెస్పాన్స్ బందం వెళ్తుందని, తర్వాత ఆ లొకేషన్‌ను ఆధీనంలోకి తీసుకుంటారని చెప్పారు. డ్రోన్‌ను ఆపరేట్ చేసిన వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకోనున్నట్లు తెలిపారు.

## టర్కీతో లీజు ముగించాలి... 'ఇండిగో'కు కేంద్రం ఆదేశం


**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు టర్కీ మద్దతు ఇవ్వడాన్ని కేంద్రం జీర్ణించుకోలేకపోతోంది. దీంతో టర్కీకి షాకుల మీద షాకులిస్తోంది. ఇండిగోను టర్కిష్ ఎయిర్ లైన్స్‌తో తన విమానాల లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లోగా ముగించాలని కేంద్రం ఆదేశించింది. ఢిల్లీతో సహా భారత్ లోని తొమ్మిది కీలక విమానాశ్రయాలలో సేవలను నిర్వహించిన టర్కీ సంబంధిత సంస్థ సెలెబి ఏవియేషన్‌కు భద్రతా అనుమతిని ప్రభుత్వం రద్దు చేసిన కొ న్ని వారాల తర్వాత టర్కీకి మరో దెబ్బ తగిలేలా చేసింది. ఇండిగో 'డంప్ లీ జు' ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి రద్దు చేస్తామని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) తెలిపింది. ప్రస్తుతం, ఇండిగో టర్కిష్ ఎయిర్‌లైన్స్ నుంచి డంప్ లీజుకు రెండు బోయింగ్ 777300 ఈఆర్ విమానాల ను తీసుకొని ఢిల్లీ, ముంబై నుంచి ఇస్తాంబుల్‌కు విమానాలను నడుపుతోంది. వాస్తవానికి ఈ లీజు గడువు మే 31న ముగియాల్సి ఉండగా, ఇండిగో అభ్యర్థన మేరకు డీజీసీఏ దానిని మరో మూడు నెలలు పొడిగించింది. లీజును ఆరు నెలలు పొడిగించాలని ఇండిగో కోరగా డీజీసీఏ దానిని తిరస్కరించింది.

# తొమ్మిది మంది ఉగ్రవాదుల అరెస్ట్




**ఇంఫాల్:** మణిపూర్‌లోని వివిధ నిషేధిత సంస్థలకు చెందిన తొమ్మిదిమంది ఉగ్రవాదులను భద్రతా దళాలు అరెస్ట్ చేశాయని శనివారం పోలీసులు తెలిపారు. దోపిడీ కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై బిష్ణుపూర్ జిల్లాలోని లీమాపోక్‌పామ్ నుండి నిషేధిత కాంగ్లీ యావోల్ కన్న లూప్ (కేవైకేఎల్)కు చెందిన ముగ్గురు క్రియాశీల కార్యకర్తలను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. వారి నుండి రెండు తుపాకులు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. శుక్రవారం తెంగ్నౌపాల్ జిల్లాలోని గ్యాంగ్‌పిజాంగ్ గ్రామం నుండి నిషేధిత పీఎల్‌ఏకు చెందిన ముగ్గురు కార్యకర్తలను, ఇద్దరు సభ్యులను భద్రతా దళాలు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిషేధిత కేసీపీ (పీడబ్ల్యూజీ)కి చెందిన క్రియాశీల కార్యకర్తను ఇంఫాల్‌లోని వెస్ట్ జిల్లా యమ్నామ్ హుయిడ్రోమ్ ప్రాం తం నుండి అరెస్ట్ చేశామన్నారు. లోయ ప్రాం తాల్లో దోపిడీ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు అతనిపై ఆరోపణలు వచ్చాయని పోలీసులు తెలిపారు.

# దేశ సంక్షేమం కోసమే డిఎంకెతో పొత్తు: కమల్



**చెన్నై:** దేశ సంక్షేమం కోసమే డీఎంకే కూటమిలో చేరామని మక్కల్ నీదిమయ్యం(ఎంఎన్‌ఎం) అధినేత కమల్ హాసన్ చెప్పారు. డీఎంకే ప్రధాన కార్యాలయమైన అన్నా అరివాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి, మంత్రులను మర్యాదపూర్వకంగా ఆయన కలుసుకున్నారు. జూన్ 19న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో పార్టీకి ఓ సీటిచ్చినందుకుగాను ఆయన స్టాలిన్, డీఎంకే నేతలకు ధన్యవాదాలు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కుదిరిన పొత్తుల ప్రకారం లభించిన రాజ్యసభ స్థానానికి కమల్ పోటీ చేయనున్న విషయం విదితమే. ఈ భేటీ అనంతరం కమల్‌హాసన్ అన్నా అరివాలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. మక్కల్ నీది మయ్యంకు రాజ్యసభ స్థానం కేటాయించినందుకుగాను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులను కలుసుకుని కతజ్ఞతలు తెలిపానని చెప్పారు. రాజ్యసభ ఎన్నికల ముందస్తు ఏర్పాట్ల గురించి స్టాలిన్ తనకు సమగ్రంగా వివరించారని తెలిపారు. దేశ సంక్షేమానికి అవసరమైనందున డీఎంకే కూటమిలో చేరినట్లు ఆయన చెప్పారు. ఇకపై రాజ్యసభలో రాష్ట్రానికి సంబంధించిన సమస్యలపై మాట్లాడి పరిష్కరించేందుకు దోహదపడతానని చెప్పారు. రాష్ట్ర సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని కమల్ హాసన్ అన్నారు.

## 'టైగర్ మ్యాన్' వాల్మీక్ థాపర్ కన్నుమూత



**న్యూఢిల్లీ:** ప్రఖ్యాత పులుల సంరక్షణ కారుడు, రచయిత వాల్మీక్ థాపర్ (73) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన శనివారం ఉదయం దిల్లీలోని కౌటిల్య మార్గ్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. థాపర్... తన జీవితాన్ని నాలుగు దశాబ్దాలకు పైగా వన్యప్రాణుల సంరక్షణకు అంకితం చేశారు. ముఖ్యంగా పులుల రక్షణలో వాల్మీక్ థాపర్ ప్రత్యేక దష్టి సారించారు. ఆయన దిల్లీ విశ్వవిద్యాలయంలోని సెయింట్ స్టీఫెన్స్ కళాశాల నుంచి సోషియాలజీలో గోల్డ్‌మెడల్ సాధించారు. లివింగ్ విత్ టైగర్స్, ది సీక్రెట్ లైఫ్ ఆఫ్ టైగర్స్ వంటి దాదాపు 30కి పైగా పుస్తకాలు రచించారు. ఆయనకు 'ఇండియన్ టైగర్ మ్యాన్'గా మంచి గుర్తింపు ఉంది. వాల్మీక్ థాపర్ మతి వార్త తెలుసుకున్న రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణకు ఆయన చేసిన కషిని కొనియాడారు. లోధి శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.



# జనరల్
STATE & REGIONAL NEWS

## కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా నేడు రౌండ్ టేబుల్ సమావేశం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ ఆపరేషన్ నిలిపివేయాలని, సీజ్ ఫైర్ ప్రకటించి, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు శాంతి చర్చల కమిటీ అధ్యక్షులు జస్టిస్ చంద్రకుమార్, ఉపాధ్యక్షులు కందిమళ్ల ప్రతాప్, కోఆర్డినేషన్ కమిటీ ఫర్ పీస్ సభ్యులు ప్రొఫెసర్ జి.హరగోపాల్ తెలిపారు. శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎ కూనంనేని సాంబ శివరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరాం, బిఆర్ఎస్, రాష్ట్ర నాయకులు టి.హరీష్‌రావు, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, వివిధ వామపక్ష నాయకులతో పాటు ఆమ్ ఆద్మీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొనున్నట్లు వారు వెల్లడించారు.

## ఆహార ధాన్యాల్లో జన్యు మార్పిడి విధానాన్ని ఉపసంహరించుకోవాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్

**పజపక్షం/హైదరాబాద్ :** ఆహార ధాన్యాల్లో జన్యు మార్పిడి విధానాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బియ్యంతో సహా జన్యుసవరించిన పంట రకాలను ప్రవేశపెట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగంహేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్యపద్మ లేఖ రాశారు. పూర్తిస్థాయి అధ్యయనం చేయకుండా శాస్త్రవేత్తలు, రైతులతో చర్చించకుండా ఏకపక్షంగా కేంద్రం ఈ నిర్ణయాన్ని తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆహార ధాన్యమైన బియ్యంలో జన్యు మార్పిడి తేవడం వల్ల పర్యావరణ, ఆర్థిక అంశాలపై ప్రభావం పడునుండడంతో పాటు విత్తనాల ఖర్చు పూర్తిగా భారంగా మారనుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో బిటి వంకాయ, బిటి పత్తి విత్తనాలు వచ్చి రైతులను అప్పుల పాలు చేయడంతో అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ అత్యధికంగా వరి సాగు చేస్తున్న నేపథ్యంలో జన్యు పరమైన విత్తనాలు రాష్ట్ర రైతాంగాన్ని శరాగతం గా మారనుందన్నారు. ఇప్పటికే నకిలీ విత్తనాలతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని, వీటిని సరఫరా చేసే కంపెనీలను కట్టడి చేసేందుకు సరైన వ్యవస్థ కూడ లేదని, ఇలాంటి తరుణంలో ఊహించని పర్యావరణ ప్రభావాలు సంభవించినప్పుడు విత్తన కంపెనీలకు పూర్తిగా తప్పుకుని అవకాశం ఉంటుందని దీంతో రైతులు పూర్తిగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సంప్రదాయ విత్తనాలకు కాలం చెల్లడమే కాకుండా వాటిపై రైతాంగం హక్కులను కొల్పోనుందని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఆహార ధాన్యాల్లో జన్యు మార్పిడి విధానాన్ని ఉపసంహరించుకోవాలని బాగం హేమంతరావు, పశ్యపద్మలు డిమాండ్ చేశారు.

## అసైన్డ్ భూములను స్వాధీనం చేసుకుంటామనడం శుభపరిణామం

కాంగ్రెస్ మాజీ ఎంపి హనుమంతరావు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బడా బాబుల చేతిలో ఉన్న అసైన్డ్ భూ ములను భూభారతి ద్వారా స్వాధీనం చేసుకొంటామని రాష్ట్ర రెవె న్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీసర దాయారులో ఉన్న ఎస్‌సిల పట్టా భూమి 38ఈ సర్వేలో రాగి కృష్ణారెడ్డి చనిపోయిన దళితుల సంతకాలు ఫోర్జరీ చేసి ఆయన కోడళ్ల పేరిట రిజిస్ట్రేషన్ చేశారని, దీంతో 120 మంది కుటుంబాలు రోడ్డునపడ్డాయని వివరించారు. ఇందిరాగాంధీ ఇచ్చిన భూములను గుంజుకుంటే ఊరుకోబోమని హనుమంతరావు హెచ్చరించారు. రాగి కృష్ణారెడ్డి కూతుర్లు వేసిన 36 ఎకరాల వెంచర్‌కు హెచ్ఎండిఏ లేఅవుట్ ఉన్నదని, పేదల భూములకు లేఅవుట్ ఎలా ఇస్తారని ప్రశ్నించారు. మిగతా 50 ఎకరాలను పేదలకు ఇప్పించాలని సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. పేదలకు ఎక్కడ అన్యాయం జరిగితే తాను అక్కడ ఉంటానన్నారు. దళిత కుటుంబాలకు ఈ భూమి ఇప్పిస్తే భూభారతికి, సిఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని విహెచ్ అన్నారు.

## యావజ్జీవశిక్ష నుంచి కల్నల్ శర్మకు విముక్తి

కింది కోర్టు తీర్పును రద్దు చేసిన హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అత్యాచారం కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు హైదరాబాద్ శామీర్‌పేట్ డిఆర్‌డిఒ ఏవో కల్నల్ రిషి శర్మకు విధించిన జీవిత ఖైదును హైకోర్టు రద్దు చేసింది. కల్నల్ రిషిశర్మను నిర్దోషిగా ప్రకటించింది. కేసుల దర్యాప్తులో అధికారుల తీరును, లోపాలను ఎత్తిచూపింది. తన తల్లికి సన్నిహితుడైన కల్నల్ శర్మ తనపై అత్యాచారం చేయడం వల్ల తాను గర్భం దాల్చినట్లు బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు 2017లో కేసు నమోదు చేశారు. దీనిపై స్పెషల్ ఫాస్ట్ ట్రాక్ కోర్టు 2024లో కల్నల్ శర్మను దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పును కల్నల్ శర్మ హైకోర్టులో సవాలు చేశారు. ఫిర్యాదురాలు గర్భం దాల్చితే ఆలస్యంగా ఫిర్యాదు చేయడానికి కారణాలు పేర్కొనలేదని, అబార్షన్ చేయించుకున్నా పిండానికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించలేదని, కాబట్టి కింది కోర్టు తీర్పును రద్దు చేస్తున్నట్లు జస్టిస్ పి.సామ్ కోషి, జస్టిస్ ఎన్.తుకారాంజీ ధర్మాసనం ప్రకటించింది. కల్నల్ శర్మ 2005లోనే వేసెక్టమీ చేయించుకున్నారని సర్టిఫైడ్ సర్టిఫికెట్ నిరూపిస్తోందని తెలిపింది. డిఎన్ఎ నివేదిక అసంపూర్ణంగా ఉందని, గర్భస్రావానికి సంబంధించిన వివరాలు అసమగ్రంగా ఉన్నాయని చెప్పింది. కేసుల దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ అనుసరిస్తున్న తీరు లోపభూయిష్టంగా ఉందని, ఈ ప్రక్రియలో సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ విధానం వల్ల క్రిమినల్ జస్టిస్ వ్యవస్థ సమగ్రతను దెబ్బతీస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది.

# నకిలీ విత్తనాలు అమ్మితే 'పిడి' యాక్ట్

డిజిపి డాక్టర్ జితేందర్ హెచ్చరిక
వ్యవసాయ శాఖతో కలిసి ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్రంలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రాయిస్తే వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని డిజిపి డాక్టర్ జితేందర్ హెచ్చరించారు. విత్తనోత్పత్తిలో ప్రామాణిక పద్ధతి పాటించకపోవడం, రికార్డులు లేకపోవడం, తేమ, నకిలీ, ప్రసిద్ధ బ్రాండ్‌లు విత్తన ప్రమాణాలను పాటించకపోవడం, గడువు ముగిసిన విత్తనాలను అమ్మడం, ధాన్యాలను విత్తనాలుగా అమ్మడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం సాగు కోసం ఆమోదించని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం నిషేధించబడిన బిజి –3 అని పిలువబడే హెర్బిసైడ్ టాలరెన్స్ (హెచ్‌టి) పత్తిని చట్ట విరుద్ధంగా విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రించడానికి, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ, వ్యవసాయ శాఖ, విత్తనాల కార్పొరేషన్ విభాగాలతో కూడిన జాయింట్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిందని జితేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టాస్క్‌ఫోర్స్ నకిలీ విత్తనాలు, అనుమతి లేని హెచ్‌టి విత్తనాలను నియంత్రించడం, కేసు లు నమోదు చేయడం, విత్తనాల చట్టం 1966, విత్తనాల (నియంత్రణ) ఉత్తర్వులు 1983, పర్యావరణ రక్ష ణ చట్టం–1986, నిత్యావసర వస్తువుల చట్టం బిఎన్ఎస్ సంబంధిత నిబంధనల ప్రకారం నేరాలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తారని ఆయన వివరించారు. తక్కువ జన్యు స్వచ్ఛత, తక్కువ భౌతిక స్వచ్ఛత, తక్కువ అంకురోత్పత్తి కలిగిన ఏదైనా పంట నుండి నాణ్యత లేని విత్తనాల అమ్మకం, గడువు ముగిసిన విత్తనాల అమ్మకం, లైసెన్స్ లేకుండా విత్తనాల అమ్మకం, తప్పు లేబులింగ్ ఉన్న కంపెనీలు, డీలర్ల ద్వారా విత్తనాల అమ్మకం, పత్తి విత్తనాల విషయంలో విడిగా ఉన్న విత్తనాల అమ్మకం, చిరిగిన కంటైనర్లు, రాత్రిపూట వ్యాపార నిర్వాహకుల ద్వారా విత్తనాల అమ్మ కం, అక్రమ హెచ్‌టి కాటన్ విత్తనాలను నిల్వ చేయడం లేదా విక్రయించడానికి ఆఫర్ చేయడం, సబ్సిడీ విత్తనాలను ఇతర ప్రయోజనాల కోసం మళ్లించడం తదితర చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించేదిలేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిజిపి హెచ్చరించారు. రైతులు ఫ్లైబైనైట్ ఆపరేటర్ల నుండి లేదా దుష్ప్రవర్తనకు పాల్పడే వారి నుండి కాకుండా అధీకృత డీలర్ల నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని డిజిపి సూచించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు సంబంధించిన ఏదై నా సమాచారం తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని రైతులను, ప్రజలను డిజిపి కోరారు.

### గురుకులాల్లో ఎంపికైన విద్యార్థులకు డిజిపి అభినందన



బస్తీ ప్రాంతాల్లో నివాసముంటున్న పేద విద్యార్థులు అక్షయ విద్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను వినియోగించుకుని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిజిపి డాక్టర్ జితేందర్ అన్నారు. హైదరాబాద్‌లో గల పలు బస్తీల్లోని పేద విద్యార్థులు గురుకుల పాఠశాలల్లో ఎంపికైన సందర్భంగా వారికి అభినందన కార్యక్రమం శనివారం డిజిపి కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఐజిపి ఎం.రమేశ్, జి.అరుంధతిరెడ్డి, ఫౌండేషణ్ వ్యవస్థాపకులు ఎస్.జనార్దన్, టి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో రైతును మోసం చేస్తే కఠిన చర్యలు

తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రైతులను మోసం చేసే సీడ్ కంపెనీలపై కఠిన చర్యలు తప్పవని తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి హెచ్చరించారు. వరి ధాన్యం విత్తనోత్పత్తిలో మోసపోయామంటూ సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం కుక్కడం గ్రామానికి చెందిన 10 మంది రైతులు శనివారం రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. యాసంగి పంటలో వరి ధాన్యం విత్తనోత్పత్తి కోసం శక్తి సీడ్ కంపెనీ తమతో చేసుకున్న ఒప్పందం మేరకు పంట సాగుచేయడానికి ఉచితంగా వడ్లు, పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.20 వేలు, పంట పూర్తి అయ్యాక, ఎలాంటి కోత లేకుండా క్వింటాల్‌కు రూ.12, 500 చొప్పున చెల్లిస్తామని కంపెనీ తరుపున ఆర్గనైజర్లు హామీ ఇచ్చారని కమిషన్‌కు రైతులు వివరించారు. ఐతే కాంట అయ్యాక, బస్తాలను లారీలోకి ఎక్కించాక.. క్వింటాల్ కు 10 కేజీల కట్టింగ్ ఉంటుందని చెబుతున్నట్లు కుక్కడం రైతులు కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. రైతుల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి.. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజాస్ నందన్ పవర్‌తో పాటు వ్యవసాయ అధికారులకు జరిగిన అన్యాయాన్ని వివరించి, రైతులకు న్యాయం చేయాలని సూచించారు. అంతేకాదు రైతులను మోసం చేసే సీడ్ కంపెనీలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం పనిచేస్తుంటే.. సీడ్ కంపెనీల ఈ విధంగా వ్యవహారం సరికాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆకలితో రైతు కమిషన్ గడప తొక్కిన అన్నదాత**

శక్తి సీడ్ కంపెనీ మోసంతో తీవ్ర మనోవేదనకు గురైన కుక్కడం గ్రామ రైతులు రైతు కమిషన్‌ను ఆశ్రయించారు. ఉదయం సూర్యాపేట నుండి బయలుదేరిన ఆ రైతులు ఏమి తినకుండనే మధ్యాహ్నం తర్వాత కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి రైతులకు సమోసా, చాయ్‌లను ఏర్పాటు చేయించారు. అనంతరం వారి ఆవేదనను తెలుసుకున్న ఛైర్మన్ కోదండరెడ్డి కలెక్టర్, వ్యవసాయ ఉన్నతాధికారులకు వివరించి తక్షణమే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ప్రమాదం నుంచి తప్పిస్తున్న 'డయల్ 112'

ప్రతీ ప్రాణానికి విలువ ఇస్తాం: కమలాసన్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** 'డయల్ 112' పలు అత్యవసర ఘటనల్లో ప్రాణాలు రక్షించడంలో కీలక పాత్రను పోషిస్తోంది. 2024 డిసెంబర్ 5వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఆత్మహత్యాయత్నాలు, మిస్సింగ్ చైల్డ్, బాల్య వివాహాలు, హత్యాయత్నం, బలవంతపు వివాహం, బాలకుడి అపహరణ, అత్యాచార యత్నం, రోడ్డు ప్రమాదం లాంటి ఘటనల్లో సుమారు 45 కేసులను పరిష్కరించారు. ఫోన్‌లో సమాచారం అందగానే పోలీసులు అప్రమత్తమై, పరిస్థితిని పూర్తిగా అదుపులోనికి వచ్చే వరకు అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తున్నారు. ప్రతి కాల్‌ను పోలీసులు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి ప్రాణాన్ని విలువైనదిగా భావిస్తున్నామని తెలంగాణ ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్, తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ ,కంట్రోల్ సెంటర్ (టిజిఐసిసిసి) డైరక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా 'డయల్ 112' నంబర్‌కు భయపడకుండా ఉపయోగించాలని సూచించారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన '112 నంబర్' ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఇఆర్ఎస్ఎస్) ద్వారా కేవలం ఒకే నంబర్ ద్వారా పోలీస్ (100), అగ్నిమాపక (101), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181), బాలల రక్షణ (1098), విపత్తు నిర్వహణ (1077) వంటి అన్ని అత్యవసర సర్వీసుల సహాయాన్ని పొందుతున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం '112 నంబర్'ను అమలు చేస్తూ, బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టిజిఐసిసిసి)లో టిజిఈఆర్ఎస్ఎస్ 'డయల్112'ను ఏర్పాటు చేసింది. తద్వారా అన్ని అత్యవసర కేసులు సత్వరంగా పరిష్కరించేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్‌తో పాటు పెట్రోల్ వాహనాల సమన్వయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

'డయల్ 112'కు సమాచారం అందగానే సంబంధిత పోలీస్ స్టేషన్లను సత్వరమే అప్రమత్తం చేసి, ఆ సమస్యను, ఘటన నుంచి బయటపడేలా 'డయల్ 112' అధికారులు, స్థానిక పోలీస్ సిబ్బంది సమన్వయంతో వ్యవహారిస్తోంది. తద్వారా అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోగా, పలువురు ప్రమాదాల నుంచి సురక్షితంగా బయటపడుతున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం స్పష్టత ఇవ్వాలి : మంత్రి ఉత్తమ్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పహల్గామ్ ఘటనకు బాధ్యులైన ఉగ్రవాదులు లక్ష్యంగా పాకిస్తాన్‌పై నిర్వహించిన నాలుగు రోజుల 'సిందూర్ ఆపరేషన్'పై కేంద్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో కూడిన స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలు కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. న్యూఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామన్నారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా అని ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ప్రశ్నిస్తే దేశ వ్యతిరేకులు అన్నారని, మరి ఇదే విషయాన్ని సిడిఎస్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారని, దీనిపై మరి ఏమి సమాధానం చెబుతారని ఉత్తమ్‌కుమార్ ప్రశ్నించారు. ఈ అంశంపై భారత విదేశాంగ శాఖ మంత్రి ఇప్పటివరకు సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. కాల్పుల విరమణకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాల సరఫరా ఆలస్యం అవుతున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందన్నారు. చైనా, పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు.

## రానున్న ఐదు రోజుల పాటు.. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రాగల ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు చెప్పారు. రాబోయే మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయన్నారు. గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి ఐదు డిగ్రీల నుంచి ఐదు డిగ్రీలు తక్కువగా ఉండే అవకాశాలున్నాయన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. జూన్ ఒకటిన నిర్మల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్నారు. జూన్ 2న జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు వీస్తాయని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేశామన్నారు. జూన్ 34 తేదీల్లో హైదరాబాద్, పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయన్నారు.

## మంత్రుల సబ్ కమిటీకి 'ఉద్యోగ సమస్యల' నివేదిక

ఉద్యోగ సంఘాలతో సమావేశం కానున్న సబ్ కమిటీ

**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ తన నివేదికను మంత్రుల సబ్ కమిటీకి శనివారం సమర్పించింది. సిసిఎల్ఎ కమిషనర్ నవీన్ మిట్టల్, పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి లోకేష్ కుమార్, ట్రాన్స్‌కో సిఎండి కృష్ణ భాస్కర్‌తో కూడిన ఉన్నతాధికారుల త్రిసభ్య కమిటీ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన ఏర్పడిన సబ్‌కమిటీతో సమావేశమైంది. ఈ సమావేశంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిసభ్య కమిటీ నుంచి సబ్‌కమిటీ నివేదికను స్వీకరించింది. ఆ నివేదికను పూర్తిగా అధ్యయనం చేసి ఉద్యోగ సంఘాలతో సమావేశం కావాలని నిర్ణయించింది. కాగా ఆదివారం ఉద్యోగ సంఘాలతో సమావేశం కావాలని సబ్ కమిటీ భావిస్తున్నది. ఈ సమావేశంలో సబ్ కమిటీ ఒక నిర్ణయానికి వస్తే జూన్ 2వ తేదీన ఉద్యోగ సంఘాలకు సంబంధించిన ప్రభుత్వం ప్రకటన చేసే అవకాశాలు లేకపోలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నేపథ్యంలో ఒక వేళ సబ్ కమిటీ సభ్యులు ఆయా జిల్లాల్లో ఉంటే మాత్రం జూన్2 తర్వాత ఉద్యోగ సంఘాలతో సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయి.

# గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కుట్ర?

గతంలో పనిచేసిన వారి కనుసన్నల్లోనే... : గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గురుకులాల్లో గతంలో పని చేసిన వారి కనుసన్నల్లో కొందరు పని చేస్తున్నారని, వారు తలుచుకుంటే ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతాయని, ఆహారంలో పురుగులు, ఎలుకలు కూడా వస్తాయని సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి డాక్టర్ వి.ఎస్.అలుగు వర్షిణి అన్నారు. ఎస్‌సి గురుకులాల్లో భారీ అవినీతి జరిగిందని ఆడిట్ రిపోర్ట్‌లో తేలిందని, దీనిపైన విజిలెన్స్ విచారణను కోరుతామని, నిధులు పక్కదారి పట్టించేందుకు అడ్డగోలుగా ఖర్చు చేశారని, అప్పటి కార్యదర్శి సంతకంతోనే ఇదంతా జరిగిందని అలుగు వర్షిణి ఆరోపించారు. హైదరాబాద్‌లోని గురుకుల విద్యాసంస్థల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గురుకుల సంస్థలో ఒక్కో ఉద్యోగిని రూ.1.5లక్ష జీతానికి తీసుకున్నారని, వారు ఏం చేయాలో వారికే తెలియదని, ఇష్టానుసారంగా నచ్చిన వారిని నియమించుకున్నారని, అలాంటి వారిని తొలగిస్తే నెలకు ప్రభుత్వానికి రూ.9 కోట్ల నిధులు మిగులుతాయని తెలిపారు. ప్రతి ఏటా రూ.25 కోట్ల మేర అక్రమాలు జరిగాయనే విషయాన్ని అడిట్ జనరల్ బయటపెట్టారని, ఉన్నతాధికారులు, ప్రభుత్వ అనుమతి లేకుండా ఇష్టం వచ్చినట్టు అవసరానికి మించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ప్రస్తుతం తాము జిఇఎం లేదా 'ఈ టెండర్' విధానం ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. ఒక్క గురుకులానికి ఎనిమిది మంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారని, 360 మంది సబ్జెక్టు అసోసియేట్ పేరుతో నిధులు దుర్వినియోగమయ్యాయని వివరించారు. అద్దె భవనాలకు బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం అనుమతివచ్చిందని, రానున్న విద్యా సంవత్సరంలో (జూన్) పెండింగ్ బిల్లులు విడుదల చేస్తామ్ని, వీటిని గ్రీన్ ఛానెల్ ద్వారా ఇచ్చేందుకు ఉప ముఖ్యమంత్రి ఆమోదించారని వివరించారు. అనవసరంగా కాలేజీలను మూసివేస్తున్నామని అసత్య ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. గురుకులాలపై రాజకీయం చేయవద్దని, స్వార్థ రాజకీయాల కోసం కులం అనే రంగును విద్యార్థులకు పూయవద్దని హితవు పలికారు. గురుకుల విద్యార్థులకు మంచి ఉజ్వల భవిష్యత్తు ఉన్నదని, తెలంగాణకు వారు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలిచి, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. కొందరు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. విద్యార్థులను తాను తన బిడ్డలుగా చూసుకుంటానని, విద్యార్థులు తనను అమ్మగా పిలుస్తారని వివరించారు. కొంత మంది విద్యార్థుల వీపరీతమైన ప్రవర్తనలతో ప్రిన్సిపాల్స్ ఇబ్బంది పడుతున్నారని, అలాంటి విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో షోకాజ్ నోటీసులు జారీ చేయాలని తాము చెప్పినట్టు వివరించారు. గురుకులాల ప్రిన్సిపల్స్‌పై దాడులు, దూషణలు చేస్తే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేస్తామన్నారు. శ్రమ దాన్, స్వచ్ భారత్, జన్మభూమి ఇలా అనేక కార్యక్రమాలతో పాటు ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి లాంటి విభాగాల తరహాలోనే తాము విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామని వివరించారు.


**మే నెలలోనే అడ్మీషన్ల ప్రక్రియ పూర్తి :**

సాంఘిక సంక్షేమ శాఖ చరిత్రలో మొదటి సారి ఈ ఏడాది మే నెలలోనే అడ్మిషన్లు ప్రక్రియ పూర్తయిందని అలుగు వర్షిణి తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు మెరిట్ ప్రకారం, పారదర్శకంగా భర్తీ చేస్తామని, ఎక్కడ కూడా మధ్యవర్తిత్వం లేకుండా కట్టడి చేశామని తెలిపారు. కులం ఆదాయం సర్టిఫికెట్ సమర్పిస్తే సరిపోతుందని, వివరించారు. 2016 నుంచి 2024 వరకు 50 శాతం కూడా డిగ్రీలో సీట్లు భర్తీ కాలేదని, ఈ సారి డిగ్రీలో 30 కొత్త కోర్సులను ప్రవేశపెట్టామని, ఫైన్ ఆర్ట్స్ కాలేజీని తీసుకొచ్చామన్నారు. కళాశాలలను తగ్గిస్తున్నారనే ప్రచారాన్ని నమ్మవద్దని స్పష్టం చేశారు.

# ఉక్కుపై 50% సుంకం

- ఈనెల 4 నుంచి అమలు
- పిట్స్‌బర్గ్ ఉక్కు కార్మికుల ర్యాలీలో ట్రంప్ ప్రకటన

**పిట్స్‌బర్గ్ :** అమెరికా దేశంలోకి దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియం ఉత్పత్తులపై సుంకాలు రెట్టింపయ్యాయి. కొత్తగా మరో 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. జూన్ నాలుగోతేదీ నుండీ ఈ రెట్టింపు సుంకాలు అమలులోకి వస్తాయని పెన్సిల్వేనియా పిట్స్‌బర్గ్‌లో జరిగిన ఒక ర్యాలీలో ట్రంప్ ఈ ప్రకటన చేశారు. ఈ ర్యాలీకి భారీసంఖ్యలో ఉక్కు, అల్యూమినియం రంగాలకు చెందిన కార్మికులు హాజరయ్యారు. రాబోయేకాలంలో ఉక్కురంగ కార్మికులకు 5,000 డాలర్లు బోనస్ పొందడానికి అర్హులు అవుతారని హర్షధ్వానాలమధ్య ట్రంప్ ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియం దిగుమతులకు చైనాపై ఎక్కువ ఆధారపడకుండా దేశీయ ఉక్కు పరిశ్రమకు ఎక్కువ ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ రెట్టింపు సుంకాల అమలు ఉపయోగపడుతుందని చెప్పారు. 2018లో మొదటిసారి తాను అధ్యక్షుడుగా ఉన్నప్పుడు 25 శాతం దిగుమతులపై సుంకాలు విధించడం ద్వారా పిట్స్‌బర్గ్‌లో ఉన్న అతిపెద్ద ఉక్కు కర్మాగారాన్ని రక్షించానని, ఇప్పుడు కూడా దేశీయ ఉక్కు ఉత్పత్తులను పెంచడానికే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇప్పటికే స్టీల్ దిగుమతులపై 25 శాతం సుంకాలు అమలులో ఉన్నాయి. కొత్తగా పెంచిన వాటితోకలిపి ఉక్కు దిగుమతులపై సుంకాలు 50 శాతానికి చేరాయి. జపాన్ కేంద్రంగా పనిచేసే నిప్పో ఉక్కు కంపెనీ–అమెరికా ఉక్కు భాగస్వామ్య చర్చల అనంతరం ర్యాలీలో ట్రంప్ మాట్లాడారు. ఉక్కు ఉత్పత్తిని భారీగా పెంచేందుకు ఈ రెండు దేశాలమధ్య కొత్తగా 14 బిలియన్ డాలర్లు ఉక్కు రంగంలో పెట్టుబడులు పెంచుతున్నట్లు చెప్పారు. ఈ విధంగా సుంకాలను రెట్టింపు చేయడంవల్ల దేశం లో ఉక్కు పరిశ్రమకు మరింత భద్రత కలుగుతుందని ఆయన చెప్పారు. ఏప్రిల్ రెండో తేదీన అమెరికా లిబరేషన్ డేను ప్రకటించారు. అనేక దేశాలు అమెరికాను సుంకాల రూపంలో దోచుకుంటున్నాయని, దీనివల్ల అమెరికా వాణిజ్యలోటు విపరీతాంగా పెరిగిపోయిందనీ, అమెరికా వాణి జ్య ఆదాయాన్ని పెంచి ఒక కొత్త శకం ఆవిష్కరించబోతున్నామని ట్రంప్ చెప్పారు. ఆ తర్వాత స్టీల్‌పై ఆయన సుంకాలు విధించారు. ఇప్పుడు వాటిని రెట్టింపు చేశారు.



**ఎలాన్ మస్క్ మాతోనే ఉంటారు**

'డోజ్' శాఖ ద్వారా ఎలాన్‌మస్క్ ప్రభుత్వ వృథాఖర్చులను ట్రిలియన్ డాలర్ల మేరకు తగ్గించారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయన ఎక్కడికీ వెళ్ళిపోరనీ, తమతోనే ఉంటారని ట్రంప్ అన్నారు. పాలనాయంత్రంగ బాధ్యతల నుండి తప్పుకుంటున్నట్లు ట్రంప్ కుడిభుజంలా ఉంటూ వస్తున్న స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ రెండు రోజులక్రితం చెప్పారు. ఆయన పూర్తిగా ప్రభుత్వాన్ని వదిలి వెళ్ళడంలేదని, ఇంకా ఎన్నో ఆయన చేయాల్సి ఉందన్నారు. ''ఒక ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగిగా నా బాధ్యతలు పూర్తయ్యాయి, ప్రభుత్వ యంత్రంగంలో వృథాను అరికట్టేందుకు తనను ప్రత్యేక బాధ్యతల్లో నియమించిన ట్రంప్‌కు నా కృతజ్ఞతలు'' అని ఎక్స్ వేదికగా ఎలాన్‌మస్క్ రెండు రోజులక్రితమే ప్రకటించారు. డోజ్ వల్ల వారానికి 10 బిలియన్ డాలర్ల మేరకు డోజ్ వల్ల ప్రభుత్వ యంత్రాంగానికి వృథా ఖర్చులు తగ్గాయి. ఫెడరల్ బడ్జెట్‌లో రెండు ట్రిలియన్ డాలర్ల మేరకు కోతలు పడేట్టు చూస్తానని వృథా అరికడతానని ఎలాన్‌మస్క్ తొలుత ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని అధునీకరించి గరిష్ఠస్థాయి ఫలితాలు సాధించడం, వృథాఖర్చులు తగ్గించడం డోజ్ ప్రధాన లక్ష్యం. ట్రంప్ దేశాధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేసిన క్షణాల్లోనే కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎఫీషియన్సీ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్‌కు దరఖాస్తులు

**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** ఎస్సీ విద్యార్థిని, విద్యార్థుల కోసం 2025/26 విద్యా సంవత్సరానికి గానూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతి (డేస్కాలర్), ఐదవ తరగతి (రెసిడెన్షియల్) చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారిణి కె.దయానందరాణి ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల విద్యార్థి, విద్యార్థులు వారి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 1 ఏప్రిల్ 2025 వరకు గ్రామీణ ప్రాంతాల వారు (రూ.లక్ష యాభైవేల లోపు ఆదాయం), పట్టణ ప్రాంత వాసులు (రూ.రెండు లక్షల లోపు) ఆదాయం కలిగి ఉండాలని అన్నారు. కుల, ఆదాయ, నివాస పత్రాలు, జనన, రేషన్, ఆధార్, చదువుతున్న పాఠశాల బోనోఫైడ్, రెండు పాస్‌ఫోటోలతో జూన్ 2వ తేదీ వరకు తమ కార్యాలయంలోని రూమ్ నెంబర్ ఎస్3లో అందజేయాలన్నారు. 16 జూలై 2025 సాయంత్రం ఐదు గంటల వరకు వీటిని సమర్పించవచ్చని తెలిపారు. 20వ తేదీన ఉదయం 11 గంటలకు డ్రా ద్వారా స్కాలర్‌షిప్‌లకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డ్రగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత

**ప్రజాపక్షం/సూర్యాపేట:** సమాజంలో డ్రగ్స్, గంజాయి అనేవి వినాశకాలని, యువత జీవితాలను నాశనం చేస్తున్నాయని, డ్రగ్స్ నిర్మూలనతో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శనివారం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై యువత జీవితాలను నాశనం చేస్తున్న మహమ్మారిపై శ్రద్ధ వహించి నిర్మూలించాలన్నారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో



అదనపు ఎస్‌పి రవీందర్‌రెడ్డి, సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ నాగభూషణరావు, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

## దిక్కు మొక్కూ లేకుండా పోయిన బిసి డిక్లరేషన్ : ధూళిపాళ




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో బీసీ డిక్లరేషన్ దిక్కు, మొక్కు లేకుండా పోయిందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ్ నాయుడు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని బీసీ కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కమిటి సభ్యులు సోమగాని కృష్ణ,జడ వెంకన్నలతో కలిసి మాట్లాడారు. స్థానిక సంస్థలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించాలని కులగణన చేపట్టినప్పటికి దానిని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించడంలో వైఫల్యం చెందారన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 2023లో రెగ్యులర్ అయిన జూనియర్ లెక్చరర్లకు రెండవ వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేయకపోవడాన్ని నిరసిస్తూ శనివారం కేపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న స్పాట్ వాల్యుయేషన్ క్యాంపులో అధ్యాపకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి రిమార్కులు లేకుండా ప్రొబేషనరి పిరియడ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, పై అధికారుల నుంచి ఎలాంటి లిఖిత పూర్వక ఆదేశాలు లేనప్పటికీ ఇంక్రిమెంట్ మంజూరు చేయలేద న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సాయిలు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శు లు రజిని కాంత్, లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, హరికృష్ణ, వెంకన్న, వసురాం, కృష్ణ, వెంకటాచారి, భాస్కర్, అనిత, విజయభారతి, గౌసియా, శ్వేత, పరుశురాం, రవి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 6న వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ



**ప్రజాపక్షం/చండూరు :** జూన్ 6న చండూరు మండల కేంద్రంలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం చండూరు మండల కార్యదర్శి ఇరిగి సంజీవ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెడుబుద్ధి ఊషయ్యతో కలిసి మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్6న చండూరులోని సిపిఐ కార్యాలయం మాధగోని నర్సింహ్మ భవనంలో జరుగు మండల మహాసభకు ముఖ్య అతిధిలుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య , జిల్లా కార్యదర్శి బొల్గూరి నర్సింహ్మ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య , సిపిఐ మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ పాల్గొన్ననున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ కార్మికుల సమస్యలపై , భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలకు మండలంలోని వ్యవసాయ కార్మికులు, ఉపాధిహామీ కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డం లింగయ్య , చంద్రమౌళి, గడ్డం మల్లయ్య ,గడ్డం పరమేష్ , శివర్ల లింగస్వామి ఇరిగి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే ఉపేక్షించొద్దు

సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/మునుగోడు:** వ్యవసాయరంగం రైతులకు లాభసాటి సాగుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సూచించారు. శనివారం మునుగోడు మండల కేంద్రంలో డివిజన్ వ్యవసాయ అధికారి ఏడిఏ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను సన్మానించారు.ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై నిఘా ఉంచాలన్నారు. ఫర్టిలైజర్ పెస్టిసైడ్ బయో మందుల అమ్మకాల్లో తగు సూచనలు చేయాలని కోరారు. నకిలీ బయోమందులను అంటగట్టే యజమాలను ఉపేక్షించకుండా కఠిన చర్యలు చేపట్టి వారి పైన కేసులు నమోదు చేయాలన్నారు. దేశంలో రైతాంగం బాగుంటేనే అభివృద్ధి ముందుకు సాగుతాదని అభిప్రాయం వ్యక్తం చేశారు.నిజాయితీగా పనిచేసే అధికారులకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడి ఏ వేణుగోపాల్,మునుగోడు ఏఓ పద్మజ, ఏఈఓ లు మౌనిక, నరసింహ, వెంకటేష్,వహీద్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకులంలో డిగ్రీ అడ్మిషన్లు




**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ మహాత్మా జ్యోతిబా ఫూలే పురుషుల గురుకుల డిగ్రీ కళాశాల, మొదటి సంవత్సరం ప్రవేశానికి అర్హత సా ధించిన విద్యార్థులు మే 30 నుండి, జూన్ 6 వరకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో నేరుగా కళాశాలను సంప్రదించవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ మాధవి లత, ఒక ప్రకటనలో తెలిపారు . డిగ్రీలో మొదటి సంవత్సరం లో ప్రవేశానికి మొదటి విడత అడ్మిషన్స్ ప్రక్రియ జూన్ 6 వరకు జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇతర వివరాలకు 880 1521626, 8179665589 నంబర్లను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# రాష్ట్రావతరణ దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

లోటుపాట్లకు తావులేకుండా అట్టహసంగా వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్:** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అధికారులు పకడ్బంది ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహసంగా వేడుకలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిభింబించేలా వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్తూపం వద్ద సభాస్థలి వేదికను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు అదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈవో అశోక్‌కు చెప్పారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేజీ, స్టాల్స్ ఏర్పాట్లకు అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట డిఆర్‌డివో వివి అప్పారావు, ఎఆర్ డివిస్‌పి నర్సింహాచారి, ఎస్సీ కార్పోరేషన్ ఎడి శ్రీనివాస్‌నాయక్, మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీశ్వరరెడ్డి, డిటిడివో శంకర్, కార్యాలయ అధికారి సుదర్శన్‌రెడ్డి, డిప్యూటి సిఈవో శిరిష, ఇంజనీర్లు కరుణాకర్‌రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, డిపివో యాదయ్య పాల్గొన్నారు.

**జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ లో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సము దాయ భవన ఆవరణలో ఉదయం 10:00 గంటలకు నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఆర్డి ఓ శ్రీనివాస రావు, ఏఓ భూపాల్ రెడ్డి, డి.ఎస్.పి. మొగులయ్య, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ దశరథ్ పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ విశ్రాంత జీవితానికి సోపానం

-యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** ఉద్యోగ జీవితంలో నిత్యం ప్రజాపాలనలో సమయం లేక కుటుంబంతో, బంధువులతో ప్రశాంతత లేకపోవడం ,ఉద్యోగ విరమణతో విశ్రాంత జీవితానికి సోపానం కావాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు.శనివారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో తుర్కపల్లి మండల ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మి బాయి పదవి విరమణ సభను ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మి బాయిని సన్మానించి మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మి బాయి రికార్డు అసిస్టెంట్ స్థాయి నుండి వివిధ హోదాల్లో పనిచేస్తూ, ఎంపీడీవో స్థాయికి ఎదగడం అనతి కాలంలోనే మండల స్థాయి ప్రజల మన్ననలు పొందడం ఆమె అంకిత భావానికి నిదర్శనమని అన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 43 సంవత్సరాలుగా పనిచేసిన ఎంపీడీవోను ఆదర్శంగా తీసుకొని మిగతా ఎంపీడీవో, ఉద్యోగులు జిల్లా స్థాయిని అగ్రగామిలో నిలుపుటకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, డిఆర్‌డిఓ నాగిరెడ్డి, జెడ్పి డిప్యూటీ సీఈవో విష్ణువర్ధన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి మోతిలాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, సీఈవో రాఘవేంద్రరావు, రిటైర్డ్ డిప్యూటీ సీఈవో భగవాన్ రెడ్డి, పంచాయతీరాజ్ మినీ స్టేరియల్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, టీజీవో రాష్ట్ర కోశాధికారి మందడి ఉపేందర్ రెడ్డి రెడ్డి పాల్గొన్నారు.



## దేవరకొండ నియోజకవర్గం సమగ్రాభివృద్ధి

డిండి పూర్తి చేస్తా....ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/డిండి:** దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం డిండి మండలంలోని చెరుకుపల్లి గేట్ వద్ద శ్రీరాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన డిండి మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల గ్రామాల వారిగా ముఖాముఖి సమావేశంలో ఎంఎల్ఏ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో దేవరకొండను రాష్ట్రంలోనే ఒక గొప్ప ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు విశ్రమించేది లేదని ఎంఎల్ఏ స్పష్టం చేశారు. గత పదేళ్ల కాలంలో డిండి పూర్తిగా కుంటుపడిందని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎదుల రిజర్వాయర్ నుండి డిండి రిజర్వాయర్‌కు నీటిని తీసుకురావడం కోసం ప్రభుత్వం నుండి రూ. 1800 కోట్లు మంజూరు చేయించి, టెండర్ ప్రక్రియ పూర్తి అయిందని త్వరలో పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి, యాదగిరిరావు, భాస్కర్ రెడ్డి, నాగార్జునరెడ్డి, రాంకిరణ్, జంగారెడ్డి, లక్పతి, గోపాల్‌రావు, సుమిత్‌రెడ్డి, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 2న ప్రజావాణి రద్దు : కలెక్టర్

**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో జూన్ 2వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని, ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## పొగాకు ఆరోగ్యనాశనకారి : డిఎంహెచ్‌ఓ



**ప్రజాపక్షం/యాదాద్రి :** పొగాకు వాడడం వలన ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు వాటిల్లే ప్రమాదం ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యం.మనోహర్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం మెరిసే ఉత్పత్తులు, చీకటి ఉద్దేశాలు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని తేది: 31.05.2025 భువనగిరి పట్టణంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి జగదేవ్ పూర్ చౌరస్తా వరకు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖాధికారి డా.యం.మనోహర్ జండా ఊపి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ర్యాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా నిర్వహించబడుతుంది. ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశం ప్రజలకు పొగాకు సేవించడం వల్ల కలిగే ఆరోగ్య నష్టాలపై అవగాహన కల్పించడం. పొగాకు ఉత్పత్తులు ఐన సిగరెట్లు, చుట్టలు, బీడీలు, గుట్కా, ఖైనీ, జర్దా మొదలైనవాటి అన్నింటిలోనూ నికోటిన్ అనే వ్యసనపరచే రసాయన పదార్థం ఉంటుంది. ఇది శరీరాన్ని అధికంగా ఆకర్షించి శారీరక, మానసిక నాశనానికి దారితీస్తుంది. ధూమపానం నేరుగా ఊపిరితిత్తులకు హాని చేస్తుంది. ఇది గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు, సంతాన లేమి, మరియు నోరు, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి అనేక ప్రమాదకర వ్యాధులకు ప్రధాన కారణంగా ఉంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియంయచ్‌ఓ డా.యల్. యశోద, ప్రోగ్రాం అధికారులు డా.రామకృష్ణ, డా.వీణ, సైకియాట్రిస్ట్ డా.ప్రీతి స్వరూప్, డా.నిరోష వైద్యాధికారి, డెమో అంజయ్య, సిహెచ్‌ఓ జ్ఞానేశ్వర్, పి.వసంత కుమారి, డిపిహెచ్ఎన్ఓ, డి.సత్యవతి, డిపిసి జి.ఇస్తారి, డిపిసి మరియమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షల విలువైన 115 సెల్‌ఫోన్లు రికవరి

బాధితులకు అందజేత

జిల్లా ఎస్‌పి కె.నర్సింహ్మా వెల్లడి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సెల్‌ఫోన్లు చోరీ కావడం, పొగోట్టుకున్నవారికి సంబంధించి రూ.20 లక్షల విలువైన 115 సెల్‌ఫోన్లను పోలీసులు రికవరి చేశారు. పోర్టల్ నందు ఫిర్యాదు చేసుకున్న బాధితులకు తిరిగి వారికి అందజేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి కె.నర్సింహా సెల్‌ఫోన్ల రికవరి సంబంధించిన విషయాలను వెల్లడించారు. ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్‌కు ప్రతి ఒక్కరికి నిత్యసవరమైందని, దీని కమ్యూనికేషన్ కోసం ఆన్‌లైన్, విద్య, బ్యాంక్ అకౌంట్స్, పాస్‌వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వాటిని ఫోన్లలో నిక్షిప్తం చేసుకోవడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్లు పొగొట్టుకున్న అందులో ఉన్న సమాచారం పోవడంతో అవి నేరస్తులకు దొరికితే బ్యాంకులోని డబ్బులను కాజేయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం జిల్లాలో 350 మొబైల్ ఫోన్లు పోయినట్లు సిఇఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇందులో ఇప్పటి వరకు 250 ఫోన్లను రికవరి చేసి బాధితులకు అందజేశామన్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా తమ శాఖ పనిచేస్తుందన్నారు. మొబైల్ ఫోన్లు పోయినా, చోరికి గురైనా పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎ స్‌పి రవీందర్‌రెడ్డి, డిఎస్‌పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ నాగభూషణ్‌రావు, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ శివకుమార్ ఐటికోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.

## జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఉదయాదిత్య భవన్లో తహసీల్దార్లు , సర్వేయర్లు,సీనియర్,జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తో రెవెన్యూ సదస్సుల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదన్నారు. 3 నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్‌డిఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి ఉన్నారు.

**రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలే:**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులతో కోరారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలను ప్రదర్శించాలని, అదే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, అత్యవసర సేవలను అందించే వైద్య ఆరోగ్య, ఫైర్ ,ఆర్అండ్ బి తదితర శాఖలు వారి శాఖల ద్వారా ముఖ్యమైన సేవలు ప్రజలకు తెలిసే విధంగా ప్రదర్శించాలని అన్నారు.రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా పోలీస్ పరేడ్ మైదానంలో విద్యార్థుల సాంసృతిక ప్రదర్శనలు నిర్వహించాలని డీఈఓ ను ఆదేశించగా, వేడుకలకు వచ్చే వారందరికి కుర్చీలు, తాగునీరు ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, వేడుకల నిర్వహణలో భాగంగా పోలీస్ తరఫున అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ప్రజా ఆరోగ్యానికి ప్రాముఖ్యత

**ప్రజాపక్షం/ నిడమనూరు:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి ప్రాముఖ్యత ఇస్తుందని నాగార్జునసాగర్ శాసనసభ్యుడు కుందూరు జయవీర్ రెడ్డి తెలిపారు. శనివారం నిడమనూరు మండల కేంద్రంలో ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ పుట్ల శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నిడమనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దురదృష్టవశాత్తు విద్యుత్ ఘాతానికి నెల రోజుల్లోనే నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మండల పరిధి పార్వతీపురం గ్రామంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ కేస రవి, తాసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో బోనగిరి రమేష్, మండల వైద్యాధికారి అరవింద్ కుమార్, డాక్టర్ రమ్య, సూపర్వైజర్లు స్టెల్లా,రజని మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగి జీవితంలో పదవీవిరమణ తప్పనిసరి



ప్రజాపక్షం/బిజినేపల్లి : విధుల్లోచేరిననాటి నుంచి అహర్నిశలు కృషిచేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ పేర్కొన్నారు. తహసీల్దార్ జనుంపల్లి శ్రీరాములు పదవి విరమణ సందర్భంగా సహచర సిబ్బంది ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో శనివారం కలెక్టర్ మాట్లాడుతూ తనకు కేటాయించిన విధులపట్ల నిబద్ధతతో పనిచేశారని సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు. . అనంతరం ఉద్యోగులు, వివిధపార్టీల నాయకులు, రైతులు తహసీల్దార్ విధులను ప్రశంసిస్తూ మాట్లాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ తహసీల్దార్ శ్రీరాములు దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్‌కలెక్టర్ అమరేందర్, ఆర్‌డిఓ సురేష్, ఎంపిడిఓ కథలప్ప, డిప్యూటి తహసీల్దార్ రవికుమార్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్రాలవద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా



ప్రజాపక్షం/పాన్‌గల్ :మండల పరిధిలోని కేతేపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని శనివారం రైతులతో కలిసి బిజెపి నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపిఅసెంబ్లీ కో కన్వీనర్ సంఘనమోని అన్వేష మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు విక్రయించేందుకు తీసుకువెళ్లినప్పటికి ఐకెపి నిర్వాహకులు, సింగిల్ విండో నిర్వాహకులు కొనుగోలు చేయకపోవడం పట్ల కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వనపర్తి జిల్లా బిజెవైఎం ప్రధాన కార్యదర్శి , వనపర్తి జిల్లా బిజెపి కౌన్సిల్ మెంబర్ , ఎం.రామకృష్ణ, బిజెపి నాయకులు , రైతులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులకు దూరం




ప్రజాపక్షం / వనపర్తి టౌన్ :పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, ఇలాంటి దుర్వ్యసనాల వలన కుటుంబాలు ఎన్నో వీధిన పడ్డాయని వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్. సునీత అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు దూరంగా ఉండి సమాజానికి సానుకూల ఆదర్శవంతునిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా దూమపానం చెయ్యం అని పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని మా కుటుంబ సభ్యులను స్నేహితులను పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంచడానికి ప్రే రేపిస్తామని న్యాయవాదులు , కోర్టు సిబ్బంది చే ప్రతి జ్ఞ చేయించారు. సీనియర్ సివిల్ జడ్జి జి. కళార్చన, జూ నియర్ సివిల్ జడ్జి బి.శ్రీలత,కోర్టుసిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక వికాసానికి దోహదం



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి: క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) 2025 మూడవ రోజు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించి ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు క్రీడాకారులను నిర్వాహకులు ఎమ్మెల్యేకి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్‌లో మెలుకువలు నేర్చుకోవాలని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుడా చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అచ్చుగట్ల అంజయ్య, గుండా మనోహర్, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం /వనపర్తి ప్రతినిధి: పట్టణ కేంద్రంలోని దాచ లక్ష్మ య్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కేశపోగు సునీత కుమార్తె వివాహానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం పట్టణ నాయకులు , కార్యకర్తలు , బంధుమిత్రులతో కలిసి ఆయన ఫోటోలు దిగుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ , వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చీర్ల చందర్ , వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, పెబ్బేరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వనపర్తి జిల్లా ఎంపిపి,మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్ పనులను వెంటనే రద్దు చేయాలి



ప్రజాపక్షం/కొత్తకోట:కొత్తకోట మండలం అమడబాకుల గ్రామానికి చెందిన పులిగుట్ట ప్రాంతంలో అక్రమ మైనింగ్ పనులను వెంటనే రద్దు చేయించాలని అమడబాకుల గ్రామస్తులు పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ విషయంపై గ్రామస్తులకు అనుకూలంగా స్పందించి ఈ లీజుకును వెంటనే రద్దు చేయాలని అధికారులకు ఆజ్ఞాపించడం జరిగింది.

## నర్సరీకి రక్షణగా ఇనుప గేటు ఏర్పాటు



ప్రజాపక్షం/వీపనగండ్ల:గ్రా మ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన నర్సరీకి ఇనుప గేటు లేకపోవడంతో పశువులు గొర్రెలకు నర్సరీలో పెంచుతున్న మొ క్కలు ఆహారంగా మారాయి. మండల పరిధిలోని కల్వరాలలో గ్రామ పం చాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీలో వివిధ రకాల మొక్కల ను పెంచుతున్నారు. నర్సరీ ద్వారం వద్ద రక్షణగా గేట్ లేకపోవడ ంతో ప శువులు గొర్రెలు నర్సరీ లోకి వెళ్లి మొక్కలను తినిపాడు చేసేవని, విషయం తె లుసుకున్న నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల న ర్సింహ , మండల అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ పంచాయతీ నిధుల ద్వారా నర్సరీకి ఇనుప గేట్ ని తయారు చేయించి ఏర్పాటుచేయటానికి కృషి చేసిన నాగర్‌కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారికిగ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# వేగవంతంగా... ధాన్యం కొనుగోలు

### జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి:ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడంతోపాటు వర్షాలకుముందే ధాన్యం తరలింపు ప్రక్రియ పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలంలోని కల్వకోల్ గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరికొనుగోలుకేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి.అమరేందర్‌తో కలిసి రైతుల నుండి సేకరిస్తున్న వరికొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీలకొరతలేదని, తేమశాతం 17వరకు ఉన్నావెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలుకేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలీలకొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. వాతావరణమార్పుకు అనుగుణంగా రైతులుసైతం పంటకోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకంచేసేవరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్‌లుకప్పి ఉంచాలని రైతులకు సూచించారు. కలెక్టర్‌వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింహ్మారావు, డిఎంసివిల్ సప్లై రాజేందర్, కొల్లాపూర్ ఆర్‌డిఒ భన్సీలాల్, పెద్దకొత్తపల్లి తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**విద్యార్థులు ప్రావీణ్యం సాధించాలి :** కొల్లాపూర్ పట్టణంలోని మినీస్టేడియంలో ఇండోర్‌స్టేడియాన్ని జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ అధికారులతో కలిసి పరిశీలించారు. వేసవిశిక్షణ శిబిరాలు విద్యార్థులకు చదువుతోపాటు కళలపట్ల అవగాహన పెంచుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. శనివారం పట్టణంలోని మినీస్టేడియంలో రత్నగిరిఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సాంస్కృతిక కళాశిక్షణ తరగతులను సందర్శించారు. మే 18న ప్రారంభమైన కళాశిక్షణా తరగతుల్లో వివిధ కళల్లో ప్రావీణ్యంపొందిన పేరిణి, బోనాలకోలాటం, కర్నాటక సంగీతం, పెయింటింగ్, ఫోక్‌డ్యాన్స్ ప్రదర్శనలను తిలకించారు. ఆయనవెంట అదనపు కలెక్టర్ పి.అమరేందర్, జిల్లాయువజన క్రీడలశాఖ అధికారి సీతారాంనాయక్, కొల్లాపూర్ ఆర్‌డిఒ భన్సీలాల్, కొల్లాపూర్ తహసీల్దార్, రత్నగిరిఫౌండేషన్ కోకన్వీనర్ ధర్మతేజ ఉన్నారు.

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లెల చిన్నారెడ్డి:**తెలంగాణరాష్ట్ర 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్రప్రభుత్వం నియమించిన ముఖ్యఅతిథిగా తెలంగాణరాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి హాజరుకానున్నట్లు శనివారం జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 2న పరేడ్‌మైదానంలో అవతరణ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పలుశాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించామన్నారు. డిఇఒ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు, మైక్ ఇతర సదుపాయాలుడిపిఆర్‌ఒ నిర్వహించాలన్నారు.

**తక్కువ పెట్టుబడితో నిలకడైన ఆదాయం :** కొల్లాపూర్ పట్టణ సమీపంలోని సిమెంటు, మట్టి ఇటుకల తయారీయూనిట్లను జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ శనివారం సందర్శించి ఇటుకలయూనిట్ల ద్వారా వస్తున్న ఆదాయంపై ఆరాతీశారు. కొల్లాపూర్‌కు చెందిన గోపాల్ సిమెంట్ ఇటుకలతయారీ కేంద్రాన్ని, కురుమయ్య తయారుచేస్తున్న మట్టి ఇటుకల తయారీకేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అక్కడ జరుగుతున్న ఇటుకల ప్రక్రియలను పరిశీలించారు. యజమానులతో మాట్లాడుతూ ఇటుకల తయారీభవన నిర్మాణానికి మూల సదుపాయంకలిగించడమేకాకుండా,గ్రామీణప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని తెలిపారు. ప్రభుత్వాల ప్రోత్సాహంతో రుణ సౌకర్యా లు, సబ్సిడిలు లభిస్తున్నాయని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇటుకల తయారీ లాభదాయకంగా కొనసాగుతుందని కలెక్టర్‌కు యజమానులు వివరించారు. అదనపుకలెక్టర్,కొల్లాపూర్‌ఆర్‌డిఒ,కొల్లాపూర్‌తహసీల్దార్‌ఉన్నారు.

## ‘కార్డన్‌సెర్చ్’ కార్యక్రమం నిర్వహణ



ప్రజాపక్షం/ మహబూబ్ నగర్ ప్రతినిధి: జిల్లా ఎస్పీ డి. జానకి , ఐపీఎస్ ఆదేశాల మేరకు, కమ్యూనిటీ కనెక్టింగ్ కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ రూరల్ పరిధిలో కెటిఆర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ వద్ద కార్డాన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు నేతృత్వంలో నిర్వహించగా, దాదాపు 450 ఇళ్లను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సరైన ఆధారాలు లేని 23 ద్విచక్ర వాహనాల, 3 ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. క్రిమినల్ మూకలు, చోరీలకు పాల్పడే గుంపుల పై నిరంతరంగా నిఘా కొనసాగుతోంది. ప్రజలు పోలీసులతో కలిసి సహకరించి భద్రతా వాతావరణం ఏర్పడేలా చేయాలి అని అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల రక్షణే మ లక్ష్యం. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్, సిఐపి మహబూబ్ నగర్ రూరల్ 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, విజయ్ కుమార్, ఎస్ఐ యంబియస్‌ఆర్ రూరల్, హన్వాడ్, కొయిల్కొండ ఎస్‌ఐలు,పీఎస్‌ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## దేవాదాయ భూములను వెంటనే సర్వే చూపిస్తాం



### ఎమ్మార్వో శేఖర్

ప్రజాపక్షం/అడ్డాకుల:అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామంలో శనివారం శ్రీశ్రీ అభయ వీరాంజనేయ స్వామి , శ్రీ బురుజు గడ్డ ఆంజనేయస్వామి శ్రీ లోకేశ్వర స్వామి వారిని అడ్డాకుల తాహసిల్దార్ శేఖర్ దర్శించుకున్నారు. గ్రామంలోని పెద్దలు, యువకులు ఆహ్వానం మేరకు తాహసీల్దారు శేఖర్ ఉదయం గ్రామంలోని శ్రీశ్రీ అభయ వీరాంజనేయ స్వామి వారిని దేవాలయంలో దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం తాహసీల్దార్ ని గ్రామస్తులు సన్మానించడం జరిగింది. మళ్లీ ఊరు బయట శ్రీశ్రీ బురుజు గడ్డ అంజనేయస్వామి శ్రీ లోకేశ్వర స్వామిని దర్శించుకోవడం జరిగింది. గ్రామస్తులు బురుజుగడ్డ ఆంజనేయస్వామి లోకేశ్వర స్వామికి చెందిన భూములను సర్వే చేపించి హద్దులు చూపాలని ఎమ్మార్వో ని కోరడం జరిగింది. వెంటనే ఎమ్మార్వో త్వరలో సర్వేయర్‌ను పంపించి కొలతలు చేపించి హద్దులు చూపిస్తామని గ్రామస్తులకు చెప్పడం జరిగింది. గ్రామస్తులు ఎమ్మార్వో కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోతో పాటు గ్రామస్తులు కోట్ల ప్రతాప్ రెడ్డి, యం .శ్రీధర్ యాదవ్, యాదయ్య, సాగర్, ఆలయ పూజారులు, తారకేశ్వర్ స్వామి, గౌని శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, హనుమంతు రెడ్డి, డీలర్ జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గౌని ప్రవీణ్ కుమార్ రెడ్డి, బాలచందర్ యాదవ్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల పౌర హక్కులపై అవగాహన



ప్రజాపక్షం/ నారాయణపేట్ : ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుందని నారాచణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతంగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ, ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్, రెవెన్యూ శాఖల అధికారుల సమన్వయచంతో పౌరహక్కుల రక్షన దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత, వినియోగించే విదానం ల గురించి, పోక్సో చట్టం, పౌర హక్కుల రక్షణ చట్టం మొదలగు చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలన పై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళల పై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ పెద్దలు, ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
# అద్భుతాలు సృష్టించారు


### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అద్భుతాలు సృష్టించారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఒసి సమావేశ మందిరంలో పదవతరగతి పాసైన విద్యార్థులకు ఎమ్మెల్యే సౌజన్యంతో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి భారీగా విద్యార్థులు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో మీరు సాధించిన ఫలితాలు కార్పోరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో సమానంగా వచ్చాయని ఆయన చెప్పారు. తాను ఎమ్మెల్యే విజయం సాధించిన వెంటనే నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి అక్కడ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడం, డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందించడంతో 45 శాతం ఉన్న ఫలితాలు ఒకేసారి 20 నుంచి 30 శాతం పెరిగాయని ఆయన తెలిపారు. ఈ సారి మరింత శ్రద్ధ వహించి ఎఎంఒ, సిఎంఒ, ఎంఇఒ, డిఇఒ లను కోఆర్డినేషన్ చేయడంతో గతంలో కంటే మెరుగ్గా ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఆయన చెప్పారు. ఇంకా కొన్ని పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తక్కువగా ఉందని, అలాంటి పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు తప్పకుండా దినపత్రికలు చదివే అలవాటు చేసుకోవాలని, పత్రికలు చదివితే ఎన్నో పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని, ఆయన చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పిస్తే అత్యున్నతమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ కళాశాలల్లో నిష్ణాతులైన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని ఆయన చెప్పారు. గత విద్యా సంవత్సరం ఆధ్వర్యంలో ఇచ్చిన ఎప్సెట్ నీట్ కోచింగు పొందిన విద్యార్థులకు ఇంజనీరింగు, అగ్రికల్చర్, ఫార్మసీలలో 114 మందికి రాష్ట్రస్థాయి ర్యాంకులు వచ్చాయని, వచ్చే విద్యా సంవత్సరం రెండింతలు ర్యాంకు మన మహబూబ్‌నగర్ బిడ్డలు సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మన మహబూబ్‌నగర్ బిడ్డలకు కాస్తప్రోత్సాహం ఇస్తే చాలు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని ఆయన చెప్పారు. రానున్న రెండు సంవత్సరాలు చదువు పైన శ్రద్ధ వహించి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎలాంటి వసతులు కావాలన్నా తప్పక కల్పిస్తామని ఆయన హామీఇచ్చారు. అనంతరం 500 మార్కులు పైన వచ్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడి చైర్మన్ లక్ష్మ ణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, డిఇఒ ప్రవీణ్ కుమార్, డిఐఇఒ కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతచారి,సిఎంఒ,ఎఎంఒడి.శ్రీనివాస్‌తదితరులు ఉన్నారు.

# అవినీతి బిఆర్‌ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు

### కల్వకుంట్ల కవిత డ్రామా వెనుక కాంగ్రెస్ హస్తం
### ఆరు గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకే ఎత్తుగడ
### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి: కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్ర ధాన పాత్రధారిగా ‘చార్ పత్తా’ సినిమాను నడిపిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇలాంటి డ్రామాలతో సాధించిందేమీ లేదన్నారు. ఇందులో కెసిఆర్ జోకర్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పా ర్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండడంతో వారి దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. శనివారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడారు. పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రధాని మోడీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసిందన్నారు. రైతుల విషయంలో కెసిఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు. అన్నీ గాలికి వదిలేసి 18 నెలలుగా టైంపాస్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నారన్నారు. బిఆర్‌ఎస్ సర్కా రు అవినీతి విషయంలో కెసిఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తామన్నారని, ఫోన్‌ట్యాపింగ్, ఫాంహౌజ్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కెసిఆర్, కెటిఆర్‌లను అరెస్టు చేస్తామని చెప్పి మాట తప్పారన్నారు. వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదన్నారు. ఈటల రాజేందర్, హరీష్‌రావు భేటీ అయ్యారనే విషయం తనకు తెలియదన్నారు. ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా అన్నారు. అ సలు బిఆర్‌ఎస్ అంటేనే కుటుంబ, అవినీతి పార్టీ అన్నారు. కవితను అరెస్టు చేయకుండా ఉండడానికి బిజెపితో కలవడానికి బిఆర్‌ఎస్ ప్రయత్నించిందని, కానీ అట్లాంటి అవినీతి, కుటుంబ పార్టీని మేం దగ్గరకు సైతం రానియ్యలేదన్నారు. ఎన్ని డ్రామాలాడినా బిఆర్‌ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కలిసి బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయని, ఎన్ని కుట్రలు చేసినా బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకోలేరన్నారు.

## రాఫేల్ విషయంలో రాహుల్ డిమాండ్‌లో తప్పేముంది

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వియస్.బోస్

ప్రజాపక్షం/హైదరాబాద్: యుద్ధ విమానాల కొనుగోలు సమయంలో అతి ప్రతిష్టాత్మకంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, పార్లమెంట్‌లో ప్రతిపక్షాల అభ్యంతరాలు, సూచనలు కాదని దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను కాదని ఫ్రాన్స్‌లోని యుద్ధాల తయారీ దస్సాల్ట్ కంపెనీతో అధిక ధరలకు ఒప్పందం చేసుకోవటం దేశ స్వావలంభనకు ప్రతీకగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలలో ఒకటైన హెచ్‌ఎఎల్‌ను కాదని రాఫేల్ ఒప్పందం మోడీ ప్రభుత్వం చేసుకున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.యస్.బోస్ అన్నారు. పార్లమెంట్లోని పతిపక్షం సుప్రీంకోర్టులో ఈ ఒప్పందంపై కేసు వేస్తే దేశ భద్రతకు సంబంధించిన విషయంగా చెప్పి కేసు లేకుండా చేశారన్నారు. రాహుల్ గాంధీ దేశ భద్రత కోసం పాకిస్తాన్ యుద్ధంలో రాఫేల్ యుద్ధ విమానాల పనితీరు సమర్థత ఏమిటో తెలుసుకోవాలని కోరటంలో తప్పేముందని బోస్ ప్రశ్నించారు. రాఫేల్ యుద్ధ విమానాలు ఎన్ని పాకిస్తాన్ యుద్ధ విమానాలను కూల్చాయి, ఎన్ని రాఫేల్ యుద్ధ విమానాలు కూల్చివేయబడ్డాయో తెలియజేయాలని అడగటంలో తప్పేముందో మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. రాఫేల్ యుద్ధ విమానాలు బాగా పనిచేస్తే భారతదేశంలోని ప్రభుత్వరంగ సంస్థలు నిర్మించిన బ్రహ్మోస్‌ను అందరు ఎందుకు పొగుడుతున్నారో అర్థం చేసుకోవాలని హితవుపలికారు. రాఫేల్ యుద్ధవిమానాలపై ప్రశ్నించిన రాహుల్ గాంధీని పాకిస్తాన్ పొమ్మంటే, రాఫేల్ ఒప్పందం చేసుకున్నవారు, ఒప్పందానికి సహకరించిన వారు ఫ్రాన్స్‌కు పోతారా అని అన్నారు. ఆనాడు రాహుల్‌గాంధీ హెచ్‌ఎఎల్‌కు అండగా నిలబడి ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అందుకు ఆయనకు ఇప్పుడు ప్రశ్నించే హక్కు ఉందని, ప్రశ్నినందుకు నింధించి, అవమానపరిచే హక్కు ఎవరికీ లేదన్నారు. ‘‘మేక్ ఇన్ ఇండియా’’కు, ‘‘స్వావలంభనకు’’ తేడా తెలియని మోడీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. స్వావలంభన అంటే దేశం అన్ని విధాల తన కాళ్ళ మీద తాను నిలబడి ఎదగటమని, మేక్ ఇన్ ఇండియా అంటే ఆదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులు ఎదగటం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలను మభ్యపెట్టటం మోడీ మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వరంగంలో నిర్మించిన బ్రహ్మోస్ గురించి ప్రజలకు చెపుతున్న మోడీ రాఫేల్ గురించి కూడా చెప్పాలని కోరారు. రాఫేల్ పాకిస్తాన్ యుద్ధంలో సమర్థవంతంగా పనిచేస్తే దాని ఒప్పందాన్ని కొనసాగించాలని, లేదంటే ఆ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పందాన్ని రద్దు చేయటం లేక కొనసాగించటంలో గల కారణాలను ప్రజలకు తప్పనిసరిగా తెలియజేయాలని, ఇది ప్రజల హక్కు అని ఆయన అన్నారు.

స్పోర్ట్స్ ఫోకస్

# క్రీడ

# అథ్లెట్లకు అగ్నిపరీక్ష




**పురుషులకు 100 మీటర్ల పరుగు (స్ప్రింట్), హైజంప్ విభాగాల్లో, అదే విధంగా మహిళలకు 1,500 మీటర్ల పరుగు, 5000 మీటర్ల పరుగు విభాగాల్లో పోటీల నిర్వహణ**

ప్రపంచ అథ్లెటిక్స్‌లో 'డైమండ్ లీగ్'కు ప్రత్యేక స్థానం ఉంది. అథ్లెట్లకు అగ్నిపరీక్షలా నిలిచే ఈవెంట్స్‌లో ఇది ఒకటి. వరల్డ్ అథ్లెటిక్స్ (డబ్ల్యుఎ) నిర్వహించే వార్షిక అవుట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఈవెంట్ ఇది. 2025 డైమండ్ లీగ్ ఏప్రిల్ 26న మొదమైంది. ఆగస్టు 28న ముగుస్తుంది. జూన్ 6న రోమ్ (ఇటలీ)లోని స్టేడియో డైంపికోలో జరిగే ఐదో డైమండ్ లీగ్ కోసం అథ్లెటిక్స్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2010లో డైమండ్ లీగ్ ఫౌండేషన్ ప్రారంభమైన తర్వాత, ఉన్నత స్థాయి అథ్లెటిక్స్ సిరీస్‌కు పునాది పడింది. సంవత్సరం పొడవునా వివిధ వేదికలపై పోటీలను నిర్వహిస్తారు. మొత్తం 15 డైమండ్ లీగ్ పోటీల్లో ఈవెంట్ల సంఖ్య 32. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్ తర్వాత ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో గొప్ప ఈవెంట్‌గా డైమండ్ లీగ్‌ను పేర్కొంటారు. ఈ ఏడాది డైమండ్ లీగ్ ఏప్రిల్ 26న జియామెన్ (చైనా)లో జరిగింది. జియామెన్ ఎగ్రెట్ స్టేడియం ఈ పోటీలకు ఆతిథ్యమిచ్చింది. మే మూడున రెండో డైమండ్ లీగ్ రెండో దశ షాంగై (చైనా)లో జరిగింది. యాంగ్జీ డెల్టా అథ్లెటిక్స్ డైమండ్ గాలాగా దీనిని పేర్కొన్నారు. మూడో విడత పోటీలు దోహా (కతార్)లోని సుహీమ్ బిన్ హమాద్ స్టేడియంలో జరిగాయి. మే 25న మోరాకోలోని రాబాత్ నగరంలో ఉన్న ఇంటర్నేషనల్ బహమ్మద్ VI డి'అథిటిస్మే డి రబాత్ స్టేడియంలో నాలుగో విడత పోటీలు జరిగాయి. ఆరో దశ పోటీలకు రోమ్ వేదిక కానుంది. పురుషులకు 100 మీటర్ల పరుగు (స్ప్రింట్), హైజంప్ విభాగాల్లో, అదే విధంగా మహిళలకు 1,500 మీటర్ల పరుగు, 5000 మీటర్ల పరుగు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది డైమండ్ లీగ్‌లో మిగతా దశల విషయానికి వస్తే, ఆరో విడత పోటీలు జూన్ 12న ఓస్లో (నార్వే)లోని బిస్లెట్ స్టేడియంలో, ఏడవ విడత పోటీలు జూన్ 15న స్టాక్‌హోమ్ (స్వీడన్)లోని స్టాక్‌హోమ్ ఒలింపిక్ స్టేడియంలో, ఎనిమిదవ విడత జూన్ 20న పారిస్ (ఫ్రాన్స్)లోని స్టేడాసెబాస్టియన్ చార్లెటీలో జరుగుతాయి. అదే విధంగా తొమ్మిదో విడత పోటీలకు జూలై 5న, యూజీన్ (అమెరికా)లోని హెవార్డ్ ఫీల్డ్ ఆతిథ్యమిస్తుంది. పదో విడత పోటీలను జులై 11న ఫాంట్విల్లె (మొనాకో)లోని లూయిస్ II స్టేడియంలో, పదకొండో లీగ్ లండన్ (గ్రేట్ బ్రిటన్)లోని లండన్ స్టేడియం, పన్నెండవ దశ ఆగస్టు 196న చోర్జోవ్ (పోలాండ్)లోని కమిలా స్లోయోవ్‌స్కా మెమోరియల్ సేటడియంలో, పదమూడవ పోటీసులు లాసాన్ (స్విట్జర్లాండ్)లోని స్టేడియం ఒలింపిక్ డిలా ఫౌండైన్‌లో ఆగస్టు 20న జరుగుతుంది. పధ్నాలుగో డైమండ్ లీగ్ పోటీలకు బ్రస్సెల్స్ (బెల్జియం) వేదికమవుతుంది. ఈ పోటీసలు ఆగస్టు 22న జరుగుతాయి. ఇక చివరిదైన 15వ డైమండ్ లీగ్‌ను జ్యూరిచ్ (స్విట్జర్లాండ్) ఆగస్టు 27, 28 తేదీల్లో నిర్వహించనుంది.

## తిరుగులేని సొటొమెయర్

పురుషుల హైజంప్ విభాగంలో జేవియర్ సొటొమెయర్‌కు తిరుగులేని రికార్డు ఉంది. అత్యంత మెరుగైన మొదటి మూడు ప్రదర్శనలు అతనివే కావడం విశేషం. క్యూబాకు చెందిన ఈ సూపర్ అథ్లెట్1993 జులై 27న 2.45 మీటర్లు (8 అడుగులా, 1/4 అంగుళాలు) ఎత్తును పూర్తి చేసి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. అంతకు ముందు, 1989 జులై 29న 2.43 మీటర్లు (8 అడుగులు), 1988 సెప్టెంబర్ 8న 2.43 మీటర్లు (7 అడుగులా, 11.5 అంగుళాలు) ఎత్తుతో అతను రికార్డు పుస్తకాల్లో నిలిచాడు. మొదటి రెండు స్థానాలు అతనివే కాగా, మూడో స్థానాన్ని కతార్‌కు చెందిన ముతాజ్ ఎస్సా బర్షిమ్‌తో పంచుకుంటున్నాడు. బర్షిమ్ కూడా 2.43 మీటర్లు (7 అడుగులా, 11.5 అంగుళాలు) ఎత్తును లంఘించాడు. స్వీడన్‌కు చెందిన పాట్రిక్ జొబెర్గ్ 2.42 మీటర్లు (7 అడుగులా, 11.5 అంగుళాలు) ఎత్తును పూర్తి చేశాడు. సొటొమెయర్ ఖాతాలో ఇదే ఎత్తు ఉండడంతో, బొబెర్గ్ తన రికార్డును అతనితో పంచుకోవాల్సి వస్తున్నది. సొటొమెయర్ వంటి అసాధారణ ప్రతిభావంతుడి స్థాయి ప్రదర్శన ఈసారి డైమండ్ లీగ్‌లో ఉంటుందా అనేది అనుమానమే. అయితే, హైజంప్ విభాగంలో విజేత అతని రికార్డుకు ఎంత చేరువుగా ఉంటాడన్నది చూడాలి.




జేవియర్ సొటొమెయర్

## స్ప్రింట్‌పైనే ఆసక్తి!

డైమండ్ లీగ్‌లో మొత్తం 32 విభాగాల్లో పోటీలు ఉన్నప్పటికీ, పురుషుల 100 మీటర్ల పురుగుపైనే ప్రపంచ వ్యాప్తంగా అథ్లెట్లు ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. ఈ విభాగంలో తిరుగులేని 'స్ప్రింట్ రారాజు' ఉసేన్ బోల్ట్ నెలకొల్పిన రికార్డును ఎవరైనా ఛేదించగలుగుతారా? అన్నది అనుమానమే. మొదటి రెండు ఫాస్టెస్ట్ టైమింగ్స్ బోల్ట్ పేరిటే ఉండడం గమనార్హం. మూడో ఉత్తమ ప్రదర్శనను అతను టైసన్ గే (అమెరికా), యొహాన్ బ్లేక్ (జమైకా)లతో పంచుకుంటున్నాడు. జమైకాకు చెందిన ఈ 'పరుగు వీరుడు' బోల్ట్ 2009, ఆగస్టు 16న, బెర్లిన్ వేదికగా, 9.58 సెకన్లలో లక్ష్యాన్ని చేరి ప్రపంచ రికార్డు సృష్టించాడు. రెండో అత్యుత్తమ టైమింగ్ 9.63 సెకన్లను అతను 2012 ఆగస్టు 6, లండన్‌లో నెలకొల్పాడు. అంతకు ముందు, 2008లో బీజింగ్ ఒలింపిక్స్‌లో అతను 9.69 సెకన్లలో గమ్యాన్ని చేరి, స్వర్ణ పతకం కైవసం చేసుకున్నాడు. ఇదే సమయాన్ని 2009, సెప్టెంబర్ 20న టైసన్ గే షాంగైలో నమోదు చేశాడు. 2012 ఆగస్టు 23న జమైకాకే చెందిన యొహాన్ బ్లేక్ కూడా 9.69 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తి చేసి, ప్రపంచ మూడో ఉత్తమ ప్రదర్శనను బోల్ట్, బ్లేక్‌తో కలిసి పంచుకుంటున్నాడు. ప్రపంచ అథ్లెటిక్స్ లేదా డైమండ్ లీగ్ పోటీలు జరుగుతున్న ప్రతిసారీ, 100 మీటర్ల పరుగుపైనే అభిమానులు దృష్టి కేంద్రీకరించడం ఆనవాయితీ. ఈసారి స్ప్రింట్ కిరీటం ఎవరికి దక్కుతుందో చూడాలి.



ఉసేన్ బోల్ట్



## ఆసక్తిగొలిపే పరుగు

అంతర్జాతీయ మహిళల అథ్లెటిక్స్ పోటీల జాబితాలో 5000 మీటర్ల పరుగు ఆలస్యంగా చేరింది. 1980 దశకం వరకూ మహిళలకి ఎక్కువగా 3000 మీటర్ల పరుగు మాత్రమే ఉండేది. అయితే, 1988లో 5000 మీటర్ల పరుగు రంగ ప్రవేశం చేసింది. ప్రపంచ అథ్లెటిక్స్‌లో ఇది ఒక ఈవెంట్‌గా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్‌లో చోటు సంపాదించడానికి మరో ఎనిమిది సంవత్సరాలు నిరీక్షించాల్సి వచ్చింది. 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో మహిళల 5000 మీటర్ల పరుగు తొలిసారిగా ఒలింపిక్ ఈవెంట్‌గా ప్రవేశపెట్టారు. ఇలావుంటే, ఈ విభాగంలో తొలి ప్రపంచ రికార్డు వాంగ్ జున్షియా (చైనా) నమోద చేసింది. 1995లో ఆమె లక్ష్యాన్ని 14 నిమిషాలా, 28 సెకన్లలో చేరింది. అయితే, ఈ రికార్డు ఎక్కువ కాలం కొనసాగలేదు. 1997లో సుందే బాయే (ఇథియోపియా) 14:28.09 టైమింగ్‌తో కొత్త రికార్డు నెలకొల్పింది. 2008లో తిరునేష్ ది బాబా 14:11.15 సమయంతో ఒలింపిక్ గోల్డ్ గెలిచింది. గెన్జెబె దిబాబా (తిరునేష్ సోదరి) – 2015 లో 14:15.41 సమయంతో రికార్డు నెల కొల్పింది. 2020లో లేట్సెన్బెట్ గిదే (ఇథియోపియా) 14:06.62లో గమ్యాన్ని చేరడం ద్వారా దిబాబా రికార్డును బద్దలు కొట్టింది. కాగా, ఇథియోపియాకే చెందిన గుడాఫ్ సెగే 2023లో 14 నిమిషాలా, 00.21 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకొని కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ ఆమె రికార్డు కొనసాగుతున్నది. మిడిల్ లాంగ్ డిస్టెన్స్ కేటగిరీకి చెందిన ఈ 5000 మీటర్ల పరుగులో స్టామినా, టైమ్ మేనేజ్‌మెంట్, ఫైనల్ ల్యాప్‌లో వేగం అనేవి అత్యంత కీలకం. 400 మీటర్ల ట్రాక్ పై 12.5 రౌండ్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. రన్నింగ్‌లో నెగటివ్ స్ప్రింట్ స్ట్రాటజీ (మొదట నెమ్మదిగా, చివరలో వేగంగా) ఎక్కువగా ఉపయోగిస్తారు. అందుకే, ఈ పోటీలు చివరి వరకూ ఉత్కంఠ సృష్టిస్తాయి. విజేత ఎవరైనప్పటికీ, అంతర్జాతీయ వేదికలపై ఐదు కిలోమీటర్లు పరుగుతీయడం సామాన్యమైన విషయం కాదు. కాబట్టే, డైమండ్ లీగ్ మహిళల 5000 మీటర్ల పరుగులో పాల్గొనడాన్నే విజయంగా భావించాలి. వారి శారీరక, మానసిక దృఢత్వానికి జేజేలు పలకాలి.




గుడాఫ్ సెగే

# దేశ సంపద కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీల వద్దే కేంద్రీకృతం

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** మోదీ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదరికం, నిరుద్యోగం రెట్టింపు అయ్యాయని, ఇళ్లు లేని నిరుపేదలు పెరిగి పోయారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. వరంగల్ నగరంలోని తమ్మెర భవన్ శివనగర్‌లో శనివారం సిపిఐ వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం జరిగింది. ఈసమావేశానికి గన్నారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. ప్రధాని మోదీ దృష్టి అంతా కార్పొరేట్ శక్తుల పైనే ఉండడంతో పేదల సంక్షేమాన్ని పట్టించుకోవడంలేదన్నారు. దేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషించిన బిజెపి యుద్ధోన్మాదానికి కూడా తెరలేపిందని, మతోన్మాదులు, యుద్ధోన్మాదులతో దేశానికి ప్రమాదకరం అని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పేరు మీద ధనస్వామ్యం, భూస్వామ్యం, ఫాసిజం రాజ్యమేలుతున్నాయని ధ్వజమెత్తారు. గుత్తా కోటీశ్వరులకు రైట్‌ఆఫ్ లోన్స్ పేరుతో రూ.16 లక్షల 35 వేల కోట్లు రద్దు చేయడాన్ని ఆక్షేపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతు పెట్టినటువంటి పెట్టుబడికి రెట్టింపు ఖర్చు ఇచ్చినప్పుడే మద్దతు ధర లభిస్తుందని, దానికి కేవలం రూ.119 లక్షల కోట్లు మాత్రమే ఖర్చవుతుందని, దీనిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతు ఆత్మహత్యల పాలై ఆహార కొరత ముప్పు కలుగుతుందని తెలిపారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లు ఆర్థిక, సాంఘిక, రాజకీయ, ఉద్యోగ, కాంట్రాక్టు రంగాలలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో చత్తీస్ ఘడ్‌లో విప్లవ కారులను ఎన్ కౌంటర్‌ల పేరుతో హత్య చేయడాన్ని ఆపి శాంతి చర్చలు చేయాలని హితువు పలికారు. దేశంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వీరోచిత విప్లవాల చరిత్ర కలిగి న శ్రమ జీవుల పార్టీ సిపిఐ అన్నారు. దశాబ్దాలుగా ప్రజాసమస్యలపై అలుపెరుగని పోరాటాలను సిపిఐ నిర్వహించిందని చెప్పారు.

**జూలై 30,31 వరంగల్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలి : మేకల రవి**

జూలై 30, 31 తేదీల్లో వరంగల్‌లో నిర్వహించనున్న సిపిఐ వరంగల్ జిల్లా సదస్సును మహాసభను చేయాలని సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి విజ్ఞప్తి చేశారు. జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా మహాసభల నిర్వహణకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కె బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు దండు లక్ష్మ ణ్, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, గుండె భద్రి, గుంపెల్లి మునీశ్వర్, వీరగోని శంకరయ్య, సంగి ఎలెంధర్, కందిక చెన్నకేశవులు, జన్ను రవి తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల అనుసంధానం
# ప్రాజెక్టును వెంటనే ఆపాలి

ఎమ్మెల్సీ సత్యం డిమాండ్



**ప్రజాపక్షం/మునుగోడు:** బచావత్ ట్రిబనల్ 1980 ఒప్పందాని కి వ్యతిరేకంగా గోదావరి జలాలను కొల్లగొట్టే బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును వెంటనే ఆపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెలికంటి సత్యం డిమాండ్ చేశారు.గోదావరి నది జలా లు సముద్రంలో వృధాగా కలుస్తున్నావన్న పేరుతో రాయలసీమ జిల్లాలకు పెన్నా నది పరివాహక ప్రాంతాలకు తరలించే విధంగా ప్రాజెక్టు గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడం కారణంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. నివారం మునుగోడు మండల కేంద్రలో జరిగిన సిపిఐ నియోజవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీ నెలికంటి సత్యం నది జలాల విషయమై మాట్లాడారు కేంద్రలో మోడీ ప్రభుత్వానికి చంద్రబాబు ప్రభుత్వం అండదండలు ఉండటంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులతో పాటు ఆర్థిక సహకారం అందించే విధంగా చంద్రబాబు పావులు కలుపుతున్నారు అని ఆరోపించారు. ఇచ్చంపల్లి నుండి గోదావరి జలాలను తరలించే ప్రతిపాదనను తెలంగాణ ప్రభు త్వం వ్యతిరేకించడంతో గోదావరి జలాలు దిగువకుపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ పరిధి నుండి వాటిని తరలించవచ్చునని కేంద్రం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కుట్రల కారణంగా రానున్న రోజుల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరగనుందని హెచ్చరించారు. నదీ జలాల సాధన కొరకు తెలంగాణలోని అన్ని రాజకీయ పార్టీలు కేంద్ర చర్యలను వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా నిజమైన లబ్ధి దారులకు అధికారులు పరిశీలించి నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల్లో సిపిఐ తమ బలాలను నిరూపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శి చాపల శ్రీను అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, గురుజ రామచంద్రం, బులుగూరి నరసింహ,తీర్పారి వెంకటేశ్వర్లు,నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి,దుబ్బాక భాస్కర్, బిక్షం రెడ్డి, రమేష్,బూడిద సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా సరిహద్దుల పరిష్కారం : తోట

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** భూభారతి ద్వారా సరిహద్దుల సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్‌సి కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన అత్యవసర సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి పైలెట్ ప్రాజెక్టుగా ప్రకటించిన ములుగు జిల్లా వెంకటాపూర్(రామప్ప) మండలంలో కూడా సరిహద్దుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదన్నారు. ఇక దేశమంతటా ఎలా పరిష్కరిస్తారన్నారు. కనుక వెంటనే భూమి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా పారదర్శకంగా ఉండే విధంగా ప్రతి పేదవాడికి ఇండ్లు అందించాలని సూచించారు. అలాగే మావోయిస్టుల ఏరివేతను ఆపివేసి చర్చలు జరపాలని నక్సలైట్లు ఉగ్రవాదులు కాదన్నారు. ఆర్థిక, సామాజిక అంశంగా చూడాలని, వారు పోరాడేది అందరూ సమానత్వంగా ఉండాలని కోరుకుంటారన్నారు. కనుక వెంటనే చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ కూడా పూర్తిగా అమలు కావడం లేదన్నారు. మంత్రులు, అధికారులు చెప్పే వాటికి చేసే వాటికి పొంతన లేదన్నారు. కనుక పాలకులు, అధికారులు వెంటనే తమ డిమాండ్లను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజద్ పాష, సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# మారణకాండను నిలిపివేయాలి

సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం




**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మారణ హోమాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజల ఆకలి పోరాటం నుండి ప్రజలు చిందించిన రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా అని ఎర్రజెండను అంతం చేయడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు.శుక్రవారం సాయంత్రం స్థానిక భాస్కర రావు భవన్‌లో జరిగిన సిపిఐ లెనిన్ నగర్ శాఖ 28వ డివిజన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో లెనిన్ నగర్‌ను ఏర్పాటు చేసి డివిజన్‌లో నెలకొన్న అనేక సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో సిపిఐకి ఉందని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో 28వ డివిజన్ నుండి పోటీ సిపిఐ పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోయే ఓడిపోవడం జరిగిందని ఈసారి 28వ డివిజన్‌లో అందరూ సమిష్టిగా పనిచేసే సిపిఐ ని గెలిపించుకోవాలని ఆయన కోరారు. రామగుండం నగర పరిధిలో ప్రజా సమస్యలపై పోరాడడంలో పార్టీ ఇచ్చిన పిలుపుల్లో లెనిన్ నగర్ శాఖ నాయకులు ముందు ఉంటారని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. అలాగే సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె. కనకరాజ్ మాట్లాడుతూ గతంలో మంచినీటి పెద్దడిని వివరించాలని అదేవిధంగా డ్రైనేజీ రోడ్లు నిర్మించాలని తరపున పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు స్వల్ప ఓట్లతో ఓడిపోయిన ఇక్కడ ప్రజల్లో అభిమానం అలాగే ఉందని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐని ఈ డివిజన్ నుండి గెలిపించాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తూ పార్టీ నాయకులకు అనేక సూచనలు సలహాలు ఇస్తూ వాటిని ప్రాంతంలో ముందుకు నడిపిస్తున్న కామ్రేడ్ ఆసాల మధునయ్యను ఘనంగా సన్మానించారు.ఈ మహాసభలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్ళ పెల్లి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, మర్కా పూరి సూర్య, రేణిగుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేష్, టి రమేష్ కుమార్, అసాల రమ, వై లెనిన్,చిలుముల రాజయ్య ,అసాల నవీన్, శనిగరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిపిఐ 28వ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.కార్యదర్శిగా సిరిసిల్ల మల్లేష్ సహాయ కార్యదర్శి గా తాళ్లపల్లి సురేందర్, కోశాధికారిగా బూడిద మల్లేష్ తో పాటు 21 మంది కౌన్సిల్ సభ్యులను 9 మంది కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నారు.

## పార్టీలకు అతీతంగా
# పేదలకు ఇందిరమ్మ ఇండ్లు




సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ డిమాండ్

**ప్రజాపక్షం/అచ్చంపేట :** రాజకీయపార్టీలకు సంబంధంలేకుండా ఇళ్లులేని ప్రతిపేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సిపిఐజిల్లా కార్యదర్శి బాల్‌నర్సింహ్మా అన్నారు. శనివారం పట్టణంలోని టిఎన్‌జిఓ భవనంలో సిపిఐ 18వ మహాసభలు నిర్వహించారు. ఈమహాసభలు స్థానిక నాయకులు పెరుమాల్ల గోపాల్, మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా బాల్‌నర్సింహ్మా మాట్లాడుతూ నల్లమలలోని ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, పార్టీలపేర , వర్గాలపేరుతో ఎంతో నష్టపోతున్నారన్నారన్నారు. దశాబ్దాలకాలంనుంచి పేపర్ పరిశ్రమ, ఇతర పరిశ్రమలు పెడతామని హామీలు ఇచ్చి మర్చిపోయారన్నారు. నల్లమలలో పరిశ్రమలుపెడితే నిరుద్యోగులకు ఉపాధికల్పించినవారు అవుతారని అన్నారు. రాజీవ్‌యువవికాస పథకం అమలుచేస్తామని ఇంతవరకు చేయలేకపోతున్నారన్నారు. రైతు రుణమాఫీ ఇంకాపూర్తిగా జరగలేదన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వరం రిజర్వాయర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.30లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. బల్మూర్ మండలం జిన్నుకుంటస్టేజివద్ద లెదర్‌పార్కు 17 సంవత్సరాల నుండి మూతపడిందని వెంటనే వినియోగంలోకి తేవాలని డిమాండ్‌చేశా రు. నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు లేవని వెంటనే ఏర్పాటుచేయాలన్నారు. నేటికి గ్రామీణప్రాంతంలో కనీస సౌకర్యాలులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు కేశవులుగౌడ్, రాష్ట్ర సిపిఐ నాయకులు డాక్టర్ శ్రీను, మల్లేష్, పార్వతమ్మ, పాండు, విష్ణు, రాములు పాల్గొన్నారు.

# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## వేసవి శిక్షణా తరగతులు విద్యార్థులకు ఎంతో మేలు : ఉపేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/సరూర్‌నగర్ : వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కెపురం డివిజన్‌లోని వాసవికాలనీలోని ఆర్యవైశ్య భవనంలో లైట్ సంస్థ, లిటిల్ బుద్ధ చిల్డ్రన్స్ క్లబ్, సరస్వ తి స్మై మానసిక స్కూల్ డైరెక్టర్ శ్యామల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బాలబాలికల వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఉపేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, వైదేహి ఆశ్రమం అధ్యక్షులు మురళీధర్, రచయిత సామాజిక కార్యకర్త డైరెక్టర్ పెండెం కృష్ణకుమార్, డాక్టర్ సంతోషి, సర్వలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా ఎంతకాలం పదేళ్ల పాలన అంటారు?

- మీరొచ్చి 16 నెలలైంది ఒక్క పని అయినా మొదలు పెట్టారా?
- నగర సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌ను నిలదీసిన ఎంఎల్ఎ అక్బరుద్దీన్ ఒవైసీ



ప్రజాపక్షం/హైదరాబాద్ : ఇంకా ఎంతకాలం గత పదేళ్లు.. పదేళ్ల పాలన అంటారు?, మీరు అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్నాయి, ఒక్క పని అయినా మొదలు పెట్టారా?, ఏ పార్టీ ప్రభుత్వం వచ్చినా.. పాతబస్తీకి అన్యాయమే జరుగుతుంది, మాటలు చెప్పి చెవులను కుషి చేయడం తప్పా.. ఆచరణలో ఏం జరగడం లేదని ఎంఐఎం శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసి తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. నగరంలో తూర్పు, పడమరలలో జరుగుతున్న అభివృద్ధి పాత నగరంలో ఎందుకు జరగడం లేదని హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను నిలదీశారు. తీరా వర్షాకాలం వచ్చాక నాలాల పూడికతీత పనులకు టెండర్లు పిలిచారని, ఎప్పుడు పనులు చేస్తారని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్, అధికార యంత్రాంగంపై అక్బరుద్దీన్ ఒవైసి సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఉక్కిరిబిక్కిరి అయ్యారు. బిజెపికి చెందిన ఎంపి ఈటల రాజేందర్, ఎంఎల్ఎ రాజాసింగ్ సైతం నాలాల పూడికతీత, వరద ముంపుపై ప్రశ్నల వర్షం కురిపించారు. హైదరాబాద్ నగరంలో రహదారుల పరిస్థితి అధ్వానంగా మారిందని బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి దాసోజు శ్రవణ్ అన్నారు. రోడ్లపై ప్రయాణిస్తే నడుం, ఒళ్లు నొప్పులకు గురికావాల్సి వస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో భూమి అందుబాటులో లేనందున ఒఆర్‌ఆర్, ట్రిబుల్ ఆర్ మధ్యలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశంపై సమాలోచనలు చేయాలని కాంగ్రెస్ ఎంఎల్‌సి అద్దంకి దయాకర్ సూచించారు. హైదరాబాద్ నగర ప్రజాప్రతినిధులు సమస్యలపై ముకుమ్మడి దాడితో అధికార యంత్రాంగం తెల్లమొహం వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు అధికార యంత్రాంగం పొడిపొడిగా సమాధానాలు ఇవ్వడంతో పాటు చేస్తాం.. చూస్తాం అంటూ సమాధానాలు ఇచ్చారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో శనివారం హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. అయితే సమావేశం రాజీవ్ యువ వికాసం, పౌరసరఫరాలు, టిజిఎస్ ఆర్‌టిసి, విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, డబుల్‌బెడ్‌రూమ్, మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, సీనియర్ సిటీజన్, ఆరోగ్యం, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, చేయుత, ల్యాండ్ బ్యాంక్ మేనేజ్‌మెంట్ పోర్టల్, విద్య, జిల్లా ప్రణాళిక తదితర అంశాలు సమావేశంలో ఎజెండాలో చర్చించాల్సి ఉండగా, ఎజెండాను పక్కన పెట్టేశారు. హైదరాబాద్ నగరంలో నెలకొన్న నాలాల విస్తరణ, పూడికతీత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వైద్యం ఆరోగ్య సమస్యలపై ముకుమ్మడిగా ప్రజాప్రతినిధులు మంత్రిని నిలదీశారు. ప్రభుత్వం హైదరాబాద్‌పై ప్రత్యేక పోకాస్ పెట్టిందని, ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసి, సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి ప్రభాకర్ హామీనిచ్చారు.

### కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదు పనులెలా చేస్తారు.. : అక్బరుద్దీన్

కాంట్రాక్టర్లకు బిల్లు ఇవ్వకపోతే పనులు ఎలా చేస్తారని అక్బరుద్దీన్ ఒవైసి ప్రశ్నించారు. నాలాల పూడికతీత కోసం టెండర్లు ఆహ్వానించినా కాంట్రాక్టర్ల నుంచి స్పందన లేదని, తీరా వర్షాలు కురుస్తున్న ప్రస్తుత తరుణంలో టెండర్లు పిలిస్తే పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. నాలాల్లో పూడిక తీయడం, మట్టిని పక్కనే వేయడంతో తిరిగి వర్షాలు కురిసిన సమయంలో మళ్లి మట్టి నాలాల్లోకి చేరుతుందన్నారు. దీంతో నిధుల వృధాతో పాటు వరద ముంపు తలెత్తుతుందన్నారు. అధిత్య బిల్డర్స్, అపర్ణ బిల్డర్స్ బల్కాపూర్ నాలా దిశ మార్చారని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. కిర్లోస్కర్ కమిటీ నివేదిక ప్రకారం నాలా ఆధునికరణ ఎప్పుడు పూర్తి చేస్తారన్నారు. నగరంలో ఉన్న విద్యా సంస్థల్లో అగ్ని ప్రమాద నివారణాలు చర్యలు తీసుకోవడం లేదని అక్బరుద్దీన్ ఒవైసి అన్నారు. పాత బస్తీలో చేపట్టిన ఫ్లైఓవర్ల పనులు సాగడం లేదన్నారు. సైదాబాద్ సంతోష్‌నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు ఎప్పుడు పూర్తి చేస్తారని, రోడ్లు విస్తరిస్తున్నారని, పాతబస్తీలో కనీసం సిగ్నళ్లు కూడా ఏర్పాటు చేయడం లేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వంద పడకల ఆస్పత్రి నిర్మిస్తామని చెప్పారని, ఎప్పుడు నిర్మిస్తారని ప్రశ్నించారు. జిహెచ్‌ఎంసి, ట్రాఫిక్ పోలీసులు వీధి వ్యాపారులను వేధింపులకు గురి చేస్తున్నారని, వీధి వ్యాపారంపై ఆధారపడి నగరంలో 8 లక్షలకు పైగా జీవనం గడుపుతున్నారని, వారి ఉపాధిని కొల్లగొడుతారా? అంటూ అధికారులపై తీవ్ర స్థాయిలో అక్బరుద్దీన్ ఒవైసి విరుచుకపడ్డారు. వీధి వ్యాపారులకు మోడల్ మార్కెట్లు నిర్మిస్తామని, చార్మినార్ పాదాచారుల ప్రాజెక్టుతో ఉపాధి కోల్పోయిన వీధి వ్యాపారులకు సాలార్‌జంగ్ మ్యూజియం వద్ద హాకర్స్ బ్రిడ్జి నిర్మిస్తామని ప్రతిపాదనలు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వాన్నంగా మారిందని, ఎక్కడ చూసిన డంపింగ్‌యార్డులే దర్శనమిస్తున్నాయని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జి హెచ్‌ఎంసి నుంచి రావాల్సిన సెస్సు నిధులు అందుతున్నాయా? అని జలమండలి ఎం.డి అశోక్ రెడ్డిని ప్రశ్నించారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ కొత్తగా వచ్చినందున త్వ రలోనే సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని అశోక్ రెడ్డి తెలిపారు.

### శ్మశానంలో డంపింగ్‌యార్డు నిర్మిస్తారా? : ఈటల

మచ్చబొల్లారంలో ప్రైవేట్ వ్యక్తులు దానం చేసిన 15 ఎకరాల స్థలంలో హిందు శ్మశాన వాటిక ఏర్పాటు చేశారని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఆ శ్మశాన వాటికలో జిహెచ్‌ఎంసి డంపింగ్‌యార్డు ఏర్పాటు చేసిందన్నారు. ప్రైవేట్ హిందు శ్మశాన వాటికలో ఎలా డంపింగ్‌యార్డు ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. అల్వాల్ డిప్యూటి కమిషనర్ దగ్గరుండి మరి డంపింగ్‌యార్డు నిర్మాణం చేయిస్తున్నారని అన్నారు. డంపింగ్‌యార్డు అక్కడి నుంచి తొలగిస్తారా? లేదా? తామే తొలగించామంటారా? అని ప్రశ్నించారు. డంపింగ్‌యార్డు కాదని, చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందని అధికారులు చెప్పగా, అక్కడ రాంకి అనే సంస్థ నిర్మాణం జరుపుతుందని, రాంకీ అంటేనే పెద్ద మాఫీయా అని, దాని వెనుక ఎవరు అంతా తెలుసు అని, శ్మశానంలో డంపింగ్‌యార్డు తొలగించాలని రాజేందర్ అన్నారు.

### నగరానికి గోదావరి, కృష్ణా జలాలు తెస్తాం : మంత్రి

గడచిన పదేళ్లకాలంలో నగరానికి తాగునీరు తేవడంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని మంత్రి ప్రభాకర్ అన్నారు. 15 టిఎంసిల నీరు నగరానికి తరలించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. వర్షాకాలంలో సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## హిందూస్తాన్ ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఎన్నికలు నిర్వహించాలి

ప్రజాపక్షం/ఖైరతాబాద్ : తమకు న్యాయం జరగాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం హిందూస్తాన్ ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని సొసైటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సొసైటీ అధ్యక్షులు జి.నాగేశ్వరరావు, సెక్రటరీ ఎ.పృథ్వీరాజ్, కోశాధికారి వి.రఘునందనరావు , కన్వీనర్ కె.కె.డి. ప్రసాద్ , లక్ష్మి మీడియతో మాట్లాడారు. కొంతమంది కమిటీలో సభ్యత్వం ఉండి భూములను అమ్ముకొనేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఎన్నికలు జరగకుండా 2020 నుంచి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. 1982లో సర్వే నంబర్ 77 హాఫీజ్‌పేటలో సుమారు 62 ఎకరాల భూమిని కొనుగోలు చేశామన్నారు. ఇందులో 80శాతం స్థలాలు హెచ్‌సిఎల్ ఉద్యోగులకివ్వగా, మిగిలిన 20శాతం స్థలాలు హెచ్‌ఎంటి, ఇతర ప్రైవేట్ సంస్థలకు కేటాయించడమైందన్నారు. ఈ భూముల్లో ప్రైవేట్ వ్యక్తులు కబ్జాకు పాల్పడ్డారని కొన్నిరోజుల్లో కోర్టు నుంచి తీర్పులు రానున్నాయని తెలిపారు. సొసైటీ సభ్యత్వ ఓటరు లిస్ట్‌లో చనిపోయిన 56 మంది స్థానాల్లో తప్పుడు జాబితా ఇచ్చి కొత్తగా 26 మంది ఓటర్లను తయారుచేసిన ప్రస్తుత అఫిషియల్ పర్సన్ ఇన్‌చార్జి కమిటీ విధానాలకు అడ్డుకట్ట పడాలంటే సొసైటీ ఎన్నికలు నిర్వహణ తప్పనిసరి అని పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మానవతా దృక్పథంతో ఆలోచించి, తమకు సహకారం అందేలా ఆదేశాలివ్వాలని వారు కోరారు.


## విదేశీ విద్య పథకం ఉపకార వేతనం దరఖాస్తులకు ఆహ్వానం

జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి కోట్ల నవీన్ కుమార్ రెడ్డి

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి : విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించాలనుకొనే పేద మైనారిటీ విద్యార్థుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'ముఖ్యమంత్రి విదేశీ విద్య పథకం' ఉపకార వేతనాన్ని పొందుటకు స్ప్రింగ్ సీజన్ 2023 అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కోట్ల నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకం ద్వార లబ్ధి పొందాలనుకునే విద్యార్థులు ఎంపిక చేయబడిన విదేశాలలోని యూనివర్సిటీలలో ఒకటి జనవరి 2025 నుంచి 30వ తేది జూన్ 2025 వరకు ప్రవేశం పొంది ఉండాలన్నారు. అర్హత గల వారు ఒకటవ తేది జూన్ 2025 నుంచి 30 జూన్ 2025 వరకు ఆన్ లైన్ ద్వారా www.telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లోదరఖాస్తుచేసుకోవాలన్నారు. పథకం వివరాలు, అర్హత,దరఖాస్తు చేసుకొనే దేశాలు ,విద్యార్హతలు మొదలైన వివరముల తోపాటు ఎంపిక విధానము పై వెబ్ సైట్ లో పోదు పరిచి నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారి నవీన్ కుమార్ రెడ్డి వివరించారు.

## రైతులు ఆర్థికంగా రాణించేందుకే వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రయోగం


వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియా, సుధీర్,శ్రీ కృష్ణ



ప్రజాపక్షం/షాబాద్ : రైతులు ఆర్థికంగా రాణించేందుకు వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రయోగం చేస్తున్నట్లు వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రియా, సుధీర్, శ్రీకృష్ణ, దిలీప్‌లు పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రియా, సుధీర్ శ్రీకృష్ణ, దిలీప్‌లు మాట్లాడుతూ.. రైతులకు స్థిరమైన వ్యవసాయ విధానాల తప్పని సరిగా పాటించాలన్నారు. ఆదునూతన ఆధునిక వ్యవసాయం చేసినప్పుడే పంటలు అధికంగా పండి మంచి దిగుబడి వస్తుందన్నారు. ఆధునిక సాంకేతికత ప్రయోగాలు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, రోబోటిక్స్, కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ వంటి సదుపాయాలను వినియోగించి వ్యవసాయంలో అధిక ఆదాయం పొందేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. రైతు పోల్లాల నుండి మట్టిని పరిక్షలు చేయించిన అనంతరం పంటలు వేయాలన్నారు. మెరుగైన గడ్డి జాతుల ద్వారా పశువులకు ఆరోగ్యమైన మేత అందించాలన్నారు. రైతులు మండలంలోని వివిధ గ్రామాల రైతు వేధికలో వ్యవసాయ అధికారులను కలిసి సలహాలు, సుచనలు తీసుకోని పంటలు సాగు చేస్తే మంచి లాభాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు వెంకటేష్, శంకర్‌లాల్, ఎఇఒలు గీత, మనీషా తదితరులు ఉన్నారు.

## జలమండలి అధికారుల పనితీరుపై బిజెపి నాయకుల అగ్రహం

బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని బృందావన్ మెడోస్, బృందావన్ మెడోస్ పేస్1, శ్రీ శ్రీనివాస కాలనీ, సౌభాగ్య కాలనీ, జక్కిడి కాలనీ, మహాలక్ష్మి నగర్, పాపిరెడ్డి కాలనీ, భవాని ఎన్‌క్లేవ్, జక్కిడి రామస్వామి కాలనీ, గాయత్రి నగర్, శ్రీ గాయత్రి నగర్, విజయ్ శ్రీకాలనీలో నూతన డ్రైనేజీ పైప్‌లైన్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శనివారం జలమండలి ప్రధాన కార్యాలయంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్‌తో కలిసి ధర్నా నిర్వహించారు. సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ కొన్ని కాలనీలకు గత కొన్ని ఏళ్ల క్రితం వేసిన డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తిగా అసంపూర్తిగా ఉండడంతో ఎక్కడో ఒక్క దగ్గర డ్రైనేజీలు లీక్ అవుతున్నారని, జలమండలి అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే పాత లైన్‌లకు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు అనుగుణంగా పనులు చేపడతాం

ఎల్‌బి నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మధుయాష్కీ గౌడ్



ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ : ప్రజలకు అనుగుణంగా కాలనీలు అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపి, ఎల్‌బి నగర్ ఇంచార్జి మధుయాష్కీ గౌడ్ అన్నారు. శనివారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వనస్థలిపురం ఫేస్2 కాలనీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి బికెఎస్ గ్రౌండ్ అభివృద్ధి కోసం రూ.30లక్షల నిధులు కేటాయించడంతో స్థానిక కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి గ్రౌండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు గత కొన్ని నెలలుగా పార్కు స్థలంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని, ప్రశ్నించిన వారిపై యువత మత్తులో దౌర్జన్యాలకు దిగి కాలనీ వాసులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కాలనీ వాసులు మధుయాష్కీ గౌడ్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు తిరుగుతున్న బిఆర్ఎస్ నేతలు అక్కడ ప్రజల అవసరాల అనుగుణంగా పనులు చేసిన విషయాన్ని తెలుసుకోవాలన్నారు. స్థానిక ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి ఇగోను పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి పనిచేయాలని తెలిపారు. కాంట్రాక్టులు కమిషన్ల కోసం పనిచేసిన బిఆర్ఎస్ నేతలు జిహెచ్‌ఎంసి నిధులను కూడా కాలేశ్వరంకు తరలించారని ఆరోపించారు. గ్రేటర్‌లో ప్రజలు చెల్లిస్తున్న పన్నులను వారి అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. బికేఎస్ గ్రౌండ్‌లో పార్కు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్, యోగ షెడ్ మౌలిక, సదుపాయలు కల్పనకు కృషి చేస్తామన్నారు. కాలనీలో నాలుగు రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.60లక్షల నిధులు కార్పొరేటర్ మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఎల్‌బి నగర్ అభివృద్ధికి రూ.180 కోట్ల నిధులు వేచ్చిచ్చిందని మరిన్ని నిధులు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నేలపాటి రామారావు, పాశం అకోశ్ గౌడ్, నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్, బీమిడి రామకృష్ణారెడ్డి, గణేష్, డాక్టర్ సెల్ శ్రీనివాస్ చారి, ఎస్టీ సెల్ రమేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సాయి కిరణ్ గౌడ్, బాల్‌రెడ్డి, కవితచ భాను, కాలనీ వాసులు శోభ, సబీర రామ్‌రెడ్డి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి క్లర్క్ సంపత్‌పై విజిలెన్స్ విచారణ చేపట్టాలి



ప్రజాపక్షం/ ఖైరతాబాద్ : సింగరేణిలో అవినీతి ఆరోపణలపై తొలగించబడి, మళ్లీ విధుల్లోకి చేరిన క్లర్క్ జి.కె.సంపత్‌కుమార్‌ను అరెస్టు చేసి, ఆయనపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి,బిసి, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్, ప్రధానకార్యదర్శి కోట శివశంకర్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గోళ్ళ రమేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెడికల్ అన్‌ఫిట్‌లు, బదిలీల పేరుతో అమాయక కార్మికుల వద్ద నుంచి సంపత్ రూ.కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. దీనిపై ఎసిబికి ఫిర్యాదు చేయగా, ఇతని బ్యాంకు ఖాతాల్లో సుమారు రూ.2కోట్లు లవాదేవీలు జరిగినట్టు గుర్తించారని పేర్కొన్నారు. గతంలో సంపత్‌ను అరెస్టు చేసి, రెండు నెలలు చర్లపల్లి జైలుకు తరలించారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం సంపత్‌కుమార్‌ను అరెస్టుచేయకపోతే, సింగరేణి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ కార్మికులతో కలిసి సామూహిక నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకానికి ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు

ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి: 2025–26 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథ కము క్రింద డే స్కాలర్స్, రెసిడెన్సియల్ పాఠశాలలలో చేరదలచిన షెడ్యూల్డ్ కులాల బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా రంగారెడ్డి జిల్లా షె డ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు తెలిపారు. 2025–26 విద్యా సంవత్సరమునకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథ కము క్రింద డే స్కాలర్స్,రెసిడెన్సియల్ పాఠశాలలలో ఒకటవ తరగతిలో డే స్కాలర్స్ గా ప్రవేశము కొరకు05 నుండి06 సంవత్సరములలోపు అనగా 01072019 నుం డి 30062020 వరకు పుట్టిన వారు 5వ త రగతిలో రెసిడెన్సియల్ స్కూల్ యందు ప్రవేశము కొరకు 9 నుండి 10 సంవత్సరములలోపు అనగా 01072015 నుండి 30062016 వరకు పుట్టిన షెడ్యూల్డ్ కులాల కు చెందిన అర్హులైన బాలబాలికలు దరఖా స్తు చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా అభ్యర్థులు రంగారెడ్డి జిల్లా వాస్తవ్యులై ఉండాలని,అభ్యర్థి తల్లి దండ్రుల వార్షిక ఆదాయము రూ.1,50, 000 లలోపు గ్రామీణ ప్రాంతాలవారికి, పట్టణ ప్రాంతములవారికి రూ. 2.00,000 లలోపు ఉండవలన్నారు. అంతేకాకుండా ఒక కుటుంబము నుండి ఒక విద్యార్థికి మాత్రమే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకము క్రింద డే స్కాలర్స్,రెసిడెన్సియల్ పాఠశాలల క్రింద అవకాశము కల్పించబడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకోనే వారు కులము, ఆదాయము, నివాస ధ్రువపత్రములు మీ సేవ ద్వారా పొంది యుండవలెనని చెప్పారు. బాలుర బాలికల పాఠశాలల యందు ప్రవేశమునకు ఫారములు తేది. 31–05–2025 నుండి తేది. 16–06– 2025 వరకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము,రంగారెడ్డి జిల్లా, కలెక్టర్ కాంప్లెక్స్ కొంగరకలాన్ లో పొందవలసిందిగా జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు స్పష్టం చేశారు.
పూర్తీ చేసిన దరఖాస్తు ఫారముల ను తమ కొంగరకలాన్ కార్యాలయములో నేరుగాగాని లేక పోస్టుద్వారా గాని లెదా 16–06–2025న సాయంత్రం గం.5.00 లలోపు అందేలా పంపించాలని జిల్లా షె డ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామారావు పేర్కొన్నారు.ఆ తరువాత వచ్చిన దరఖా స్తులు ఎట్టి పరిస్థితిలో స్వీకరించబడవు అని ఆయన తెలిపారు.


## పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్



ప్రజాపక్షం/ఎల్‌బినగర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవతో ప్రజలు రోగాల బారిన పడకుండా తగ్గిన చర్యలు తీసుకుంటుందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. శనివారం హస్తినాపురం డివిజన్‌లోని నందనవనంతో పాటు ఇతరాల కాలనీలో తిరుగుతూ సానిటేజేషన్‌పై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ, పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్‌ను జిహెచ్‌ఎంసి ఎల్‌బి నగర్ డిప్యూటీ కమిషనర్ ఇస్లావత్ సేవా నాయక్, శానిటేషన్ డిఈ నగేష్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోని సీజనల్ అంటూ వ్యాధులకు దూరంగా ఉండాలని వారు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో తమ తమ ఇంటి వద్ద పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా కాలనీ పరిశుభ్రంగా ఉంటుందని అందరి సహకారంతో సీజనల్ వ్యాధులను దరిచేరకుండా ఉండవచ్చని సూజత నాయక్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సతీష్ గౌడ్, మమత మల్లేష్ గౌడ్, జిహెచ్‌ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నదే లక్ష్యం : వీర్లపల్లి





ప్రజాపక్షం/కొత్తూరు: అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఆ దిశగా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలు పెట్టామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం నందిగామ మండల పరిధిలోని మోత్కులగూడ, ఈదులపల్లి, శ్రీనివాసులగూడ, మాజీద్ మామిడిపల్లి, మొదళ్ళగూడ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల కు భూమి పూజ చేయడంతో పాటు లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మా ట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులను ఇస్తున్నామని వివరించారు. గ్రామీణ ప్రాంత పేదలకు సొంతింటి కల నేరవేర్చాలంటే ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని గుర్తు చేశారు. రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదలందరికి ఇందిర మ్మ ఇళ్లు ఇచ్చి తీరుతామని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తరువాతే పేదల కష్టాలను తెలుసుకొని ఏడాదిలోపే అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంతోపాటు నగదును సైతం విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. నిరంతరం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడంతోపాటు వచ్చే ఐదేళ్లల్లో నిరుపేదలు లేకుండా చేయాలన్నదే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అ ధ్యక్షుడు జంగ నర్సింహాలు యాదవ్, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు సతీష్ తదిత రులు పాల్గొన్నారు. అనంతరం షాద్‌నగర్ కోర్టు అవరణలో సిసి రోడ్డుతోపాటు అదనపు బిల్డింగ్ నిర్మాణం చేందుకు కృషి చేయాలని స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్‌ను బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సవేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండిబావి శ్రీనివాస్‌రెడ్డిలు వినతి పత్రం ఇచ్చారు. బార్ అసోసియేషన్ నేత లు వినతిపత్రం ఇచ్చిన వెంటనే డిఈకి ఫో న్ చేసి కోరు భవనంలో చేపట్టాల్సిన పనుల వివరాలు సేకరించాలని ఎమ్మెల్యే అదేశించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నర్స వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరగానే తక్షణమే సంబంధిత శాఖ అధికారులను అదేశించడం ఎంతో అభినందనీయమని అన్నారు.

## శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయ చైర్మన్‌గా దేవర లింగారెడ్డి



ప్రజాపక్షం/ సరూర్‌నగర్ : దిల్‌షుఖ్‌నగర్‌లోని ప్రసిద్ధిగాంచిన గడ్డిఅన్నవర క్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్‌గా దేవర లింగారెడ్డి శనివారం ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, మాజీ చైర్మన్ ఊర నర్సింహగుప్త, దేవర లింగారెడ్డిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ తాను చైర్మన్‌గా నియమితులు కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనపై పెద్దలు పెట్టిన నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా ఆలయ అభివృద్ధే లక్ష్యంగా పాటుపడుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి వీరేశం, వక్కలంక శ్రీనివాసరావు, చిదర నాగేందర్, పాల్థి శ్రీనివాస్, బచ్చు సత్యనారాయణ, కుమారస్వామి, వసంత్‌మనోహర్, రాములు, మహేందర్‌రెడ్డి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## పొగాకుకు దూరం...దూరం




**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** ప్రాణాంతక వ్యాధులకు దారి తీసే కారకాల్లో ప్రధానమైన పొగాకు సేవించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమాగౌరి సూచించారు. ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లిలోని యూపిహెచ్‌సి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ర్యాలీ అనంతరం ఆమె మాట్లాడారు.యువత పొగాకు సంబంధిత అలవాట్లకు బానిస కాకుడా ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవరచుకోవాలన్నారు. డా. బి.మల్లేశ్వరి మాట్లాడుతూ శుభ్రంగా శ్వాస తీసుకోండి, పచ్చగా కల కాలం జీవించండి అంటూ సందేశమిచ్చారు. కూకట్‌పల్లి యూపిహెచ్‌సి వైద్యాధికారి డా.మమత తదితరులు పాల్గొన్నారు.

## రోగికి పునర్జన్మనిచ్చిన ప్రతిమ ఆసుపత్రి వైద్యులు



**ప్రజాపక్షం/హైదరాబాద్:** హైదరాబాద్ కాచిగూడలోని ప్రతిమ ఆసుపత్రికి నిరాశాజనకమైన పరిస్థితిలో వచ్చిన మంచిర్యాలకు చెందిన 43 ఏళ్ళ దినేష్ అనే రోగికి అరుదైన చికిత్సలతో వైద్యులు పునర్జన్మనిచ్చారు. ఇతను నెక్రోటైజింగ్ ప్యాంక్రియాటైటిస్, సెప్టిసిమియా, బహుళ అవయవ వైఫల్యం, మూత్రపిండ, గుండె వైఫల్యం, హెపాటిక్, ఎఆర్‌డిఎస్, టాక్సిక్, మెటబాలిక్ ఎన్సెఫలోపతి, ఆల్కహాలిక్, అన్ కంట్రోల్ డయాబెటిస్, ఫిమోసిస్‌తో బాధపడుతున్నట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్, లిపిడాలజిస్ట్, హెచ్‌ఓడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడిసిన్, అకాడెమిక్స్, మెడికల్ సర్వీసెస్ డాక్టర్ హరిచరణ్ నేతృత్వంలో ఆసుపత్రి బృందం సకాలంలో స్పందించి వైద్య నిర్వహణకు సంబంధించి నిపుణుల నిర్ణయంతో, రోగికి సమర్థవంతంగా చికిత్స చేసి హెమోడైనమిక్‌గా స్థిరమైన స్థితితో డిశ్చార్జ్ చేసారు. ప్రతిమ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ డైరెక్టర్ డాక్టర్ హరిణిరావు పూర్తి సహకారంతో డాక్టర్ సుప్రియ సమన్వయంతో, క్రిటికల్ కేర్ బృందం, డాక్టర్ రేచల్ (కార్డియాలజిస్ట్), డాక్టర్ సాయి దేదీప్య(పల్మోనాలజిస్ట్), నర్సింగ్ సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేసి రోగి దినేష్‌కు పునర్ జన్మనిచ్చారు. ఈ సందర్భంగా రోగి దినేష్ అయన కుటుంబ సభ్యులు డాక్టర్ హరిచరణ్‌కు, ప్రతిమ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నాలాల కబ్జాలపై ఫిర్యాదులకు ఆహ్వానం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మురుగు, వరద నీరు రహదారులను ముంచెత్తి ట్రాఫిక్ అంతరాయాలకు కారణమౌతోంది. ఈ సమస్యలపై హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) దృష్టి సారించింది. ఇప్పటికే చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్న హైడ్రా వర్షాకాలం కావడంతో నాలాల ఆక్రమణలపై ప్రధానంగా దృష్టి పెట్టింది. నాలాల ఆక్రమణలు, ఇబ్బందులపై ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించాలని హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ సూచించారు. ఈనెలలో అవసరమైతే జులై నెలలో కూడా నాలాల సమస్యలపైనే ఫిర్యాదులు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఓఆర్ ఆర్ పరిధిలో నాలాల కబ్జాలకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నాలా ఆక్రమణకు గురైనట్టు రుజువు చేసే చిత్రాలు పాతవి, ప్రస్తుతానివి కూడా తీసుకువచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని ఆయన కోరారు.

## డిసిఎం డ్రైవర్‌కు రిమాండ్

### రైతు మృతిలో అదుపులోకి..

**ప్రజాపక్షం/నవాబుపేట్:** మద్యం మత్తులో డ్రైవింగ్ చేసి ఓ రైతు మృతికి కారణమైన డీసీఎం డ్రైవర్ ను రిమాండుకు తరలించినట్లు నవాబు పేట్ ఎస్ఐ అరుణ్ కుమార్ తెలిపారు.శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం వట్టిమీనేపల్లి గ్రామానికి చెందిన గొల్ల కిష్టయ్య అనే రైతు పొలం దెగ్గర నిలబడి ఉండగా శంకర్ పల్లి వైపు నుండి వస్తున్న డీసీఎం డ్రైవర్ మద్యం మత్తులో నిర్లక్ష్యంగా అతివేగంగా వచ్చిన డీసీఎం ఢీకొనడంతో రైతు కిష్టయ్య అక్కడికక్కడే మృతి చెందిన సంగతి తెలిసిందే.వారి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై అరుణ్ కుమార్ నిందితుడు డీసీఎం డ్రైవర్ హత్యర్ సందీప్ ని అదుపులోకి తీసుకున్నారు. దీంతో నిందితున్ని కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ అరుణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించివాహనాలను నడపరాదని హెచ్చరించారు.

## నిరాధారంగా అట్రాసిటి కేసు పెట్టారు

**ప్రజాపక్షం/ఘట్‌కేసర్ :** కావాలని కొందరు వ్యక్తులు తనపై కక్షపూరితంగా అట్రాసిటీ కేసు పెట్టారని రియల్టర్ చెరుకు శివారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలానగర్ వెంచర్‌లో ప్లాట్ ఓనర్స్ పక్షాన పోరాడుతున్నందుకు కొందరు వ్యక్తులు కావాలని తనపై మొగులయ్యతో పోచారం ఐటికారిడార్ పోలీసుస్టేషన్‌లో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించారని తెలిపారు. తాను ఎవరినీ తిట్టలేదని మేడిపల్లి పోలీసుస్టేషన్‌లో మొగులయ్యపై తానే ఫిర్యాదు చేశానన్నారు. కేసు కొనసాగుతుండగా అతన్ని తిట్టే అవకాశంగానీ అవసరంగానీ తనకు లేదని స్పష్టం చేశారు. తనపై పెట్టిన కేసు వీగిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్లాట్లు కొనుగోలు సమయంలో మొగులయ్య పక్షానే తాను ఉన్నట్లు శివారెడ్డి చేప్పారు.

## టి.యాదయ్య గౌడ్ కోలుకోవాలి

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో విశ్రాంతి తీసుకొంటున్న మల్కాజిగిరి సిపిఐ కార్యదర్శి టి.యాదయ్య గౌడ్ త్వరలో కోలుకోవాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విఎస్ బోస్ ఆకాంక్షించారు. మండల సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు, ఏఐటియుసి నేతలు ఎస్,కె అజీజ్, ఆర్,వెంకటేష్‌లతో కల్సి శనివారం ఆయనను పరామర్శించారు.

## రాష్ట్రావతరణ వేడుకలకు మహేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జూన్ 2న మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జరుగనున్న కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ గౌతం పేర్కొన్నారు.

## తహసీల్దార్ వహీద్‌ఖాతూన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/చౌడపూర్:** పరిగి నియోజకవర్గంలోని చౌడపూర్ మండల నూతన తహసీల్దార్‌గా వహీద్‌ఖాతూన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తహసీల్దారను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం మండల పార్టీఅధ్యక్షులు ఆశోక్‌కుమార్ , సలీమ్ , వెంకటయ్య గౌడ్ , రాము , చెన్నయ్య, గోపాల్ , కార్యాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా

**ప్రజాపక్షం/తాండూరు:** తాండూరు పట్టణంలో అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించారు. పట్టణంలోని ప్రధాన రహదారులను అక్రమించుకుని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తెలుత్తున్నాయి.అక్రమ నిర్మాణాలను తొలగించాలని కోరినా స్పందించకపోవడంతో కూల్చి వేతకు పూనుకున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి హెచ్చరించారు.

# ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజం

### జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్






**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతి ఉద్యోగికి తాము అందించిన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని జిహెచ్‌ఎంసి కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. జిహెచ్‌ఎంసి పరిధిలో వివిధ కేటగిరీలలో పనిచేసిన 21 మంది ఉద్యోగులకు ఉద్యోగ వయోపరిమితి పూర్తయిన నేపథ్యంలో జిహెచ్ ఎంసి ప్రధాన కార్యాలయంలో శనివారం పదవీవిరమణ వీడ్కోలు సభను నిర్వహించి, వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు సర్వీస్ పెన్షనరీ బెన్ ఫిట్స్ పత్రాలు కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ పదవీవిరమణ పొందుతున్న ఉద్యోగులందరూ తమ ఉద్యోగ జీవితంలో ఎంతో నిబద్ధత, అంకిత భావంతో సేవలందించారన్నారు. రిటైర్‌మెంట్ పొందిన వారు వారి కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ ఆసక్తులకు ప్రాధాన్యం ఇస్తూ ఆరోగ్యంతో, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు సి.ఎన్. రఘు ప్రసాద్, వేణుగోపాల్, అడ్మిన్ జాయింట్ కమిషనర్ శ్రీనివాస్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా, ఏఎంసిలు జీవన్ కుమార్, శారద తదితరులు పాల్గొన్నారు.

### పదవీవిరమణ పొందిన వారి వివరాలు..

అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు జె.శ్రీనివాసరావు, ఎం.సాయి శ్రీనివాస్, డి.నర్సింహా రెడ్డి, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎస్.లలిత కుమారి, సీనియర్ అసిస్టెంట్‌లు కె.వి. సువర్ణ, టి.కృష్ణమూర్తి, సీనియర్ ఆడిటర్ జి.నాని బాబు, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్ నాగరాజు, జూనీయర్ అసిస్టెంట్ బి.కృష్ణారావు, టెక్నికల్ ఇన్ స్పెక్టర్ బి.లక్ష్మి నారాయణ, డ్రైవర్లు బి.కృష్ణ, ఎ.శంకర్, ఫీల్డ్ వర్కర్ బి.విశ్వనాథ్, మేస్త్రీ మారగోని రాములు, శానిటరీ జవాన్ ఎం.రమేష్, స్వీపర్ పి.బాలమణి, కామాటీలు డి.పున్నయ్య, దేవేందర్, బి.యాదయ్య, మజ్దూర్ ఎస్.ముత్యాలు, మాలి వెంకటేశ్‌లు ఉన్నారు.

### డ్రైనేజీ లీకేజీ మరమ్మతు పనులు చేపట్టాలి

మలక్ పేట్ డ్రైనేజీ లీకేజీ మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మలక్‌పేట్ ఆర్‌యుబి వద్ద డ్రైనేజీ లీకేజిని పరిశీలించారు. గత రాత్రి నుండి లీకేజీ కావడంతో వరద నీరు నిలువ కుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అంతకు ముందు కమిషనర్ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌తో కలిసి కుత్బుల్లాపూర్ సర్కిల్‌లో పనులను పరిశీలించారు. కమిషనర్ ఫాక్స్ నగర్ చెరువును పరిశీలించారు. జాతీయ రహదారి 44 నుండి చింతల్ వరకు చేపట్టే రోడ్డు వెడల్పు ప్లాన్‌ను పరిశీలించారు. పైప్ లైన్ రోడ్డులో స్టీల్ బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఫాక్స్ సాగర్ చెరువు నుండి కెమికల్ నాలా వరకు చేపట్టిన మురుగు నీరు మళ్లింపు, పైప్ లైన్ పొడిగింపు పనులను సమీక్షించారు. డ్రైనేజి డైవర్షన్ పొడిగింపు పైప్ లైన్ పనులు, రోడ్డు విస్తరణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్, ఎస్‌ఎన్‌డిపి చీఫ్ ఇంజనీర్ కోటేశ్వరరావు,జోనల్ ఎస్ఈ చిన్నా రెడ్డి, చెరువుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ ప్రయోజనాలు విడుదల చేయాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పెండింగ్‌లో ఉన్న ఉద్యోగ విరమణ చేసిన వారి ప్రయోజనాలను తక్షణమే విడుదల చేయాలని జిహెచ్‌ఎంసి మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ డిమాండ్ చేశారు. జిహెచ్‌ఎంసిప్రధానకార్యాలయంలో శనివారం ఐఎన్‌టియుసి అనుబంధ మున్సిపల్ సహకార్ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిల్ షరీఫ్ నేతృత్వంలో ఉద్యోగ విరమణ చేసి ప్రయోజనాలుపొందని జిహెచ్‌ఎంసి రిటైర్డ్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. సమస్యల పరిష్కరానికి తక్షణ చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఆదిల్ షరీఫ్ మాట్లాడుతూ కార్పొరేషన్‌కు చాలా సంవత్సరాలుగా సేవలందిస్తున్నప్పటికీ, ఉద్యోగుల పెన్షన్, ఇతర పదవీవిరమణ తర్వాత ప్రయోజనాలను సకాలంలో చెల్లించకపోవడం దారుణమన్నారు. అధికారుల జాప్యంతో పదవీవిరమణ చేసిన ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై ఆందోళన వ్యక్తం చేశారు. వీరిలో చాలా మంది తాము కష్టపడి సంపాదించిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి ఉద్యోగులకు పదోన్నతులు, వైద్యపరమైన కారణాల వల్ల బదిలీ, సుదూర ప్రాంతాలకు బదిలీ, హెల్త్ కార్డు, శానిటరీ జవాన్ల బదిలీ, శానిటరీ జవాన్లకు ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు వంటి ప్రధాన సమస్యలు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిహెచ్‌ఎంసి కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ.వి.ఎస్. గాంధీ, అదనపు ప్రధాన కార్యదర్శి కె. శివ కుమార్, మహిళా కమిటీ చైర్‌పర్సన్ ఎల్. మెర్సీ, జోనల్ అధ్యక్షులు వై. యాదగిరి, కె. రాజు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి




**ప్రజాపక్షం/అల్వాల్ :** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో అభ్యాస జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యాస కాలేజీ యాజమాన్యం పేర్కొన్నారు. అల్వాల్ పట్టణ కేంద్రం లోని రాజీవ్ గాంధీ సర్కిల్ సిండికేట్ రైతు సేవ పరపతి సంఘం భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన అభ్యాస కాలేజీని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి మన్ననలను పొందాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన పిల్లలకు మరియు సింగిల్ పేరెంట్ విద్యార్థులకు కాలేజీ ఫీజులో 40 శాతం రాయితీ ఉంటుందని, అదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశంతో శ్రీ అభ్యాస జూనియర్ కాలేజీని నెలకొల్పడం జరిగిందని యాజమాన్యం వెల్లడించారు. కాలేజీ యజమాన్యం విశాల్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, పూర్ణ గౌడ్, వినీత్, సిండికేట్ రైతు సంఘం చైర్మన్ తోట గోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు అశోక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్, శ్రీశైలం గౌడ్, వెంకటేష్ వెంకట్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుల్లో ఇబ్బందులు కలిగించొద్దు

### అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మేడ్చల్‌ప్రతినిధి:** జిల్లాలోని గ్రామా ల్లో జూన్ 3 నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సుల విషయమై ముందస్తుగా విస్తృత ప్రచారం చేసి గ్రామవాసులు అధక సంఖ్యలో వినియోగించే ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి తెలిపారు శనివారం కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన అవగాహనా సదస్సులో అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసంబంధిత సమస్యల విషయం ఆయా గ్రామవాసులు తమ అర్జీలతో పాటు సంబంధిత డాక్యుమెంట్ల ప్రతులు వెంట తెచ్చుకొనేలా సూచించాలన్నారు. తమ అర్జీలను నిర్దేశిత ఫారాలలో సక్రమంగా నివేదించేలా చూడాలన్నారు. తమ వద్దకు వచ్చిన అర్జీలనను కేటగిరీల వారీగా అంశాలను పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అధికారులు, సిబ్బందికి సూచించారు. అర్జీలలో సర్వే నంబర్లు, భూ విస్తీర్ణం, ఏ విధంగా వారికి సంక్రమించిందన్న పూర్తి వివరాలు తప్పని సరిగా పొందుపరచేలా చేయాలన్నారు. అర్జీలు ముందుగా ధరణిలో ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలని, అర్జీలకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అవసరమైన మేరకు నోటీసులు జారీ చేయాలని, క్షేత్ర పరిశీలన చేయాలని, ప్రతి రోజు సాయంత్రం వరకు సదస్సులో వచ్చిన ధరఖాస్తులపై నివేదిక సాయంత్రం సమర్పించాలన్నారు. ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని ప్రభుత్వ అధీనంలో ఉండేఆ చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణలో ఏవైనా సందేహాలుంటే ఆర్డీఓలనను సంప్రదించాలన్నారు. ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్లు, తాగు నీరు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

## విత్తనాలు కొనే ముందు రశీదు తప్పనిసరి

### జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి



**ప్రజాపక్షం/పూడుర్:** రైతులు విత్తనాలు కొనే ముందు తప్పనిసరిగా రసీదు పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు తమ పంటలను పండించేందుకు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. పూడూర్ మండల పరిధిలోని కుత్బల్లాపూర్ గ్రామోలో పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల నుండి గడ్డి మందును తట్టుకును పత్తి విత్తనాలు తీసుకొని ల్యాబ్ కు పంపించి ఆ విత్తనాలు నాణ్యత కలిగిన విత్తనాల లేదా అని పరిశీలించారు . రైతులు విత్తనాలు ,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో దుకాణదారుని వద్ద తప్పనిసారిగా రసీదు తీసుకోవాలని సూచించారు. నాసిరకం విత్తనాలు విక్రయిస్తున్నాట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు రైతులు దుకణదారులకు నుండి తమ పేరుమిద రషిదు పొందలని అన్నారు. అధిక దిగుబడి రావాలంటే రైతులు పంట మార్పిడి చేయాలని పేర్కోన్నారు. డివిజన్ అధికారి లక్ష్మి కుమారి, మండల వ్యవసాయ అధికారి తులసిరామ్, ట్రైనింగ్ ఎస్ఐ ప్రవిణ్‌కుమార్, ఏఈఓలు తదితరులు పాల్గోన్నారు.


## ఎంసి నరసింహారెడ్డికి ఆత్మీయ వీడ్కోలు



**ప్రజాపక్షం/అల్వాల్ :** అల్వాల్ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ నరసింహారెడ్డి గత నలభై సంవత్సరాలుగా అలుపెరగని విధి నిర్వహణలో వివిధ హోదాలలో విధులు నిర్వర్తించి పదవి విరమణ చేసిన నరసింహారెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సభను అల్వాల్ జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ లు రాజ్ జితేందర్ నాథ్ విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి సబితా అనిల్ కిషోర్ గౌడ్ హాజరై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నరసింహారెడ్డి అంకితభావంతో పనిచేసి విధినిర్వహణలో ప్రజలకు అధికారులకు సమన్వయం చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాత్ర కీలకంగా ఉందని కొనియాడారు. సౌమ్యుడు మితభాషి అయినటువంటి ఏఎంసీని శేష జీవితము ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో కొనసాగాలని ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మున్సిపల్ సూపరింటెంట్ స్వామి నారాయణ, మదన్మోహన్, సాయి, అర్టికల్చర్ అధికారి వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు.. నూతన విధానాలతో ముున్ముందుకు..

### వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్







**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నూతన విధానలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. కలెక్టర్ కార్యాలయంలో రెండు రోజుల పాటు సెంట్రల్ స్కేర్ ఫౌండేషన్ ,విద్యాశాఖ సంయుక్తంగా ఎంఈఓ సిహెచ్‌ఎం,డిఆర్పి ,సెక్టోరల్ అధికారులకు 2025–26 విద్యా సంవత్సరానిక సంబంధించిన ఎఫ్ఎల్ఎన్ కోసం జిల్లా వార్షిక ప్రణాళిక వర్క్‌షాప్‌లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమీవేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రాథమిక స్థాయిలో సులభతరంగా గుర్తించే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు. మండల స్థాయి ఉపాధ్యా ,కాంప్లెక్స్ సమావేశల్లో ఎప్పటికప్పుడు వినూత్నంగా సులభతరంగా అర్థమయ్యేవిధంగా భోదన జరిగే విధంగా తర్ఫీదు ఇవ్వాలని తెలిపారు. ఆట పాటలతో ఉపాధ్యాయులను అనుకిరంచే విధంగా భోదన సాగించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి సిఎస్ఎఫ్ ప్రాజెక్టు లీడ్ జెస్తా మేజెజర్ అయుషి తదితరులు పాల్గోన్నారు.

### 3 నుండి టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు

పదవ తరగతి అడ్వాన్స్ సప్తమెంటరీ పరీక్షలు జున్ 3 నుండి 13వరకు జరుగుతాయి. లోటుపాట్లు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. ఆయనమాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5203మంది విద్యార్థులు పారీక్షలకు హజరు కాబోతున్నారని తెలిపారు.జిల్లా స్థాయిలో పరీక్షల నిర్వహణపై సమిక్ష సమావేశం నిర్వహించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

### పేద కుటుంబానికి సొంత ఇల్లు

కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఎంపీడిఓ ,మున్సిపల్ కమిషనర్లు ,ఎంపిఓ ,పంచాయతీ కార్యదర్శులు వార్డు అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ ద్వారా సమిక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించాలన్నారు. మొదటి విడుతలో మంజూరు అయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందిన 45 రోజుల్లో గౌండింగ్‌అయ్యేలాచూడాలనితెలిపారు. ఇంటి నిర్మాణం 600 చదరపు గజాల లోపు ఉండాలని, లబ్దిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మిగిలిపోయిన మరమత్తు పనులను త్వరలో పూర్తి అయ్యేలా ఎంపీడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 331 పాఠశాలల్లో మరమ్మతు పనులను పునఃప్రారంభానికంటే ముందుగానే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

### ప్రతి చెంచు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

జిల్లాలోని 583 చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను అదేశించారు. ఇంటి స్థలం లేనప్పటికీ చెంచుకుటుంబాలకు ఇంల్లు మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ హౌసింగ్ పిడి కృష్ణయ్య డిపిఓజయసుద డిటిడిఓ కమలాకర్‌రెడ్డి తదితరులుపాల్గోన్నారు.

### బియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

మూడు నెలలకు సంబంధించి బియ్యం పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మన రాష్టంలో అత్యధిక వర్షపాతాలు ఉన్నాయని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు గుర్తించి కార్డుదారులకు జున్, జులై, అగస్టు నెలల బియ్యం పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వికారాబాద్ జిల్లా నందు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యమును కొనాలని సంకల్పించి ఇప్పటివరకు 67, 750 మెట్రిక్ టన్నులుసేకరించామని, 104కోట్ల రూపాయలు రైతులకు ఖాతాలకు జమ చేశామన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అని తెలియజేశారు.

# క్రీడ



## గంభీర్ సెలక్ట్ చేయడు..

### రిజెక్ట్ మాత్రమే చేస్తాడు: అతుల్ వాసన్

టీమ్ఇండియా జూన్ 20 నుంచి ఇంగ్లాండ్‌లో పర్యటించనుంది. ఇందులోభాగంగా అయిదు టెస్టుమ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఈనేపథ్యంలో ఇటీవలే ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టును బిసిసిఐ సెలక్టర్లు ప్రకటించారు. ఇందులో శ్రేయస్ అయ్యర్‌కు స్థానం దక్కలేదు. నిజానికి అతడు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ప్రస్తుత ఐపిఎల్‌లోనూ చక్కగా రాణిస్తున్నాడు. అయినా జట్టులో చోటు దొరకలేదు. ఇదే విషయమై విలేకర్లు ప్రశ్నిస్తే బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ అసలు కారణం ఏంటో వివరించే ప్రయత్నం చేశాడు. కానీ టీమ్ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ మాత్రం 'నేను సెలక్టర్‌ను కాదు..' అని జవాబిచ్చాడు. టీమ్ఇండియా మాజీ పేసర్ అతుల్ వాసన్ ఒక ఓటీటీ షోలో ఈ అంశం మీద మాట్లాడుతూ 'గంభీర్ సెలక్ట్ చేయడు.. కేవలం రిజెక్ట్ మాత్రమే చేస్తాడు' అంటూ చురకలంటించాడు. భారత జట్టు ఎంపికలో కోచ్‌కు కూడా కీలక పాత్ర ఉంటుందని వివరించాడు. శ్రేయస్ అయ్యర్‌ను టీమ్‌లోకి ఎందుకు తీసుకోలేదో అతడు వివరంగా చెప్పి ఉండాల్సిందని ఈసందర్భంగా అతుల్ వాసన్ అన్నాడు. శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై పలువురు క్రీడాభిమానులు, విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి జట్టులో చోటు కల్పించకపోవడం సరైన నిర్ణయం కాదంటున్నారు.

## అతనితో విభేదాల్లేవ్..

### ఆ వార్తలను నమ్మొద్దు: శుభ్‌మన్ గిల్



హార్దిక్ పాండ్యాతో విభేదాలు అంటూ వచ్చిన వార్తలపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పందించాడు. హార్దిక్ పాండ్యాతో తనకు ఎలాంటి విభేదాలు లేవని, సోషల్ మీడియాలో చూసే ప్రతీ విషయాన్ని నమ్మవద్దని అభిమానులను కోరాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 20 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్యా ఒకరినొకరు చూసుకోకపోవడం, విష్ చేసుకోకపోవడం చర్చనీయాంశమైంది. టాస్ సందర్భంగా ఈ ఇద్దరూ షేక్ హ్యాండ్ ఇచ్చుకోలేదని, ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరిగింది. హార్దిక్ పాండ్యా షేక్ హ్యాండ ఇచ్చేందుకు ప్రయత్నించినా.. గిల్ పట్టించుకోకుండా పక్కకు వెళ్లిపోయాడని, ఆ తర్వాత గిల్ ఔటైనప్పుడు హార్దిక్ దూకుడుగా సెలబ్రేట్ చేసుకున్నాడని నెటిజన్లు కామెంట్ చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలను కూడా వైరల్ చేశారు. దాంతో ఈ ఇద్దరి మధ్య విభేదాలు ఉన్నాయని చాలా మంది భావించారు. టీమిండియా కెప్టెన్సీ విషయంలో ఇద్దరి ఇగో క్లాష్ మొదలైందని చాలా మంది అనుకున్నారు. అయితే, ఈ ప్రచారంపై శుభ్‌మన్ గిల్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా స్పందించాడు. హార్దిక్ పాండ్యాతో కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన శుభ్‌మన్ గిల్.. తమ మధ్య మంచి అనుబంధం, ప్రేమ మాత్రమే ఉన్నాయని స్పష్టం చేశాడు. 'ప్రేమకు మించి ఏది లేదు.. ఇంటర్నెట్‌లో చూసే ప్రతీది నమ్మవద్దు'అనే క్యాప్షన్‌తో హార్దిక్ పాండ్యాను ట్యాగ్ చేస్తూ పోస్ట్ చేశాడు. రోహిత్ శర్మ వారసుడిగా శుభ్‌మన్ గిల్‌కు టీమిండియా టెస్ట్ టీమ్ సారథ్య బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఇంగ్లండ పర్యటనతో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలను స్వీకరించనున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన గుజరాత్ టైటాన్స్.. కీలక ఎలిమినేటర్‌లో ఓటమిపాలైంది. ఆఖరి వరకు పోరాడినా గుజరాత్‌కు విజయం దక్కలేదు.

## డబుల్ సెంచరీతో అదరగొట్టిన కరుణ్ నాయర్..



కరుణ్ నాయర్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి మరోసారి ఎంట్రీ ఇవ్వనున్నాడు. డొమెస్టిక్ సీజన్‌లో అద్భుతంగా రాణించి సెలెక్టర్ల దృష్టిలో పడ్డాడు. దాంతో ఇద్దరు సీనియర్ల రిటైర్మెంట్.. కీలక ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపికయ్యాడు. ఈ పర్యటనకు ముందు ఇంగ్లాండ్‌లో పర్యటించే భారతఏ జట్టులోనూ చోటు దక్కింది. కీలక మ్యాచ్‌లకు ముందు సన్నాహకంగా ఎంపిక చేయగా.. బ్యాటింగ్‌తో అద్భుతంగా రాణించాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్ట్‌లో డబుల్ సెంచరీ చేరశాడు. కాంటర్‌బరీలో ఇండియా–ఏ–ఇంగ్లాండ్ లయన్స్ మధ్య నాలుగు రోజుల మ్యాచ్ నిన్న మొదలైన విషయం తెలిసిందే.
భారత సీనియర్ జట్టు పర్యటనకు ముందు సన్నాహకంగా ఇంగ్లాండ లయన్స్‌తో జరిగిన ఈ రెండు మ్యాచ్‌ల సిరీస్ కోసం బీసీసీఐ పలువురు ఆటగాళ్లను పంపింది. తొలి మ్యాచ్‌లో కరుణ్ మూడవ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. తొలిరోజునే సెంచరీ చేశాడు. మొదటిరోజు ఆట ముగిసే వరకు 186 పరుగులతో అజేయంగా నిలిచాడు. రెండోరోజు ఫోర్ కొట్టి డబుల్ సెంచరీ పూర్తి చేశాడు. రెండోరోజు టీమిండియా 557 పరుగులు చేసి ఆల్ అవుట్ అయ్యింది. కరుణ్ నాయర్ 281 బంతుల్లో 26 ఫోర్లు, సిక్సర్ తో 204 పరుగులు చేసి.. జమాన్ అక్తర్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. భారత్ 51 పరుగుల వద్ద యశస్వి జైస్వాల్, అభిమన్యు ఈశ్వర్ వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత సర్ఫరాజ్ ఖాన్‌తో కలిసి కరుణ్ నాయర్ మూడో వికెట్‌కు 181 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. సర్ఫరాజ్ తృటిలో సెంచరీ మిసయ్యాడు. 119 బంతుల్లో 13 ఫోర్ల సహాయంతో 92 పరుగులు చేసిన తర్వాత పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత కరుణ్ నాల్గవ వికెట్‌కు ధ్రువ్ జురెల్‌తో కలిసి 195 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 120 బంతుల్లో 11 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 94 పరుగులు చేసిన తర్వాత జురెల్ అవుట్ అయ్యాడు. ఇక తెలుగు ఆటగాడు నితీశ్‌రెడ్డి ఏడు పరుగులు చేసి అవుట్ అయ్యాడు.



## జూన్ 6న అఖిల్ వివాహం

### సిఎంను ఆహ్వానించిన నాగార్జున

అక్కినేని అఖిల్ వివాహం జూన్ 6వ తేదిన జరుగనుంది. ఈమేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన అక్కినేని నాగార్జున తన కుమారుడు అఖిల్ పెళ్ళి ఆహ్వాన పత్రిక అందించారు. జూబిలీ హిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నాగార్జున,అమల భేటి అయ్యారు. ప్రముఖ పెయింటింగ్ ఆర్టిస్ట్ జైనాబ్ రవుడ్జి అనే అమ్మాయిని పెళ్ళి చేసుకోబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవుడ్జి కుమార్తె. కొద్ది రోజులు ప్రేమలో మునిగి తేలుతున్న అఖిల్ అక్కినేని, జైనాబ్ పెద్దలను ఒప్పించి పెళ్లికి ఆహ్వానించారు.

## ప్రభుత్వాలు దాసరి పేరిట అవార్డులివ్వాలి



దాసరి ఫిల్మ్ అవార్డ్స్ వేడుకలో వక్తల అభిలాష!!

దాసరి సప్తమ వర్ధంతి సందర్భంగా ప్రముఖ నిర్మాత భీమవరం టాకీస్ అధినేత తుమ్మలపల్లి రామసత్యనారాయణ దాసరి ఫిల్మ్ అవార్డ్స్ వేడుకను ఘనంగా నిర్వహించారు. దాసరి శిష్యులు ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ వేడుకలో వంశీ రామరాజు, జైహింద్ గౌడ్ దర్శకుడు బాబ్జి, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభు. నాగబాల సురేష్, వైజాగ్ శేషమాంబ తదితరులు దాసరి స్మారక పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు, సన్మాన గ్రహీతలు దాసరితో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకొని, ఆయన వ్యక్తిత్వాన్ని కొనియాడారు. సినిమా రంగానికి సంబంధించి అన్ని కీలక శాఖల్లోనే కాకుండా రాజకీయాలు, పత్రికా రంగంలోనూ చెరగని ముద్ర వేసి, తెలుగు సినిమా పరిశ్రమకు పెద్ద దిక్కుగా భాసిల్లిన దాసరి పేరిట తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు అవార్డులు నెలకొల్పాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# రీల్

## గద్దర్ సినీ అవార్డ్స్ 2014..

### సెకండ్ బెస్ట్ ఫిల్మ్ 'పాఠశాల'




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుంచి 2024 వరకు విడుదలైన సినిమాలకు ప్రతిష్ఠాత్మక గద్దర్ సినీ పురస్కారాలను ప్రకటించింది. ఒక్కో ఏడాదికిగానూ ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తమ చిత్రాల్ని పురస్కారాలకు ఎంపిక చేసింది. 2014 గాను సెకండ బెస్ట్ ఫిల్మ్‌గా 'పాఠశాల' చిత్రం ఎంపికైయింది. రాకేశ్ మహంకాళి, పవన్ కుమార్ రెడ్డి నిర్మాణంలో మాహి వి రాఘవ దర్శకత్వం వహించిన 'పాఠశాల' ఐదుగురు మిత్రులు, ఐదు వారాలపాటు, 5000 కిలోమీటర్ల ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ, యువత, స్నేహం, ఆత్మవిశ్వాసం వంటి విలువలను అందంగా చూపించే ఒక అద్భుతమైన కథ. మనసుల్ని తాకిన గొప్ప కథనం, ఆకట్టుకునే సంగీతం, అద్భుతమైన విజువల్స్ మేళవింపుతో ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల నుండి విశేషంగా ఆదరణ పొందింది. ఇప్పుడు 2014 గాను సెకండ బెస్ట్ ఫిల్మ్‌గా ప్రతిష్ఠాత్మక గద్దర్ సినీ అవార్డ్‌కు ఎన్నికయ్యింది. ప్రతిష్ఠాత్మక గద్దర్ ఫిల్మ్ పురస్కారాల్లో 2014గాను సెకండ బెస్ట్ ఫిల్మ్‌గా పాఠశాల చిత్రం ఎంపికకావడం పట్ల చిత్ర నిర్మాతలు ఆనందం వ్యక్తం చేశారు. 'పాఠశాల' చిత్రం గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2014లో రెండవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ ఎంపిక కావడం గౌరవంగా భావిస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గుర్తింపు మా చిత్రానికి ఉన్న శాశ్వతమైన ప్రభావాన్ని, విలువలను మరింత బలపరుస్తోంది' అన్నారు.

## శ్రీశ్రీశ్రీ రాజావారు జూన్ 6న విడుదల



నార్నే నితిన్, చిత్ర పరిశ్రమలోకి ఎన్టీఆర్ బావమరిదిగా ఎంట్రీ ఇచ్చి వరుస విజయాలు అందుకుంటన్నారు. నార్నే నితిన్ తాజాగా జాతీయ అవార్డు విన్నర్, 'శతమానం భవతి' దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో శ్రీ శ్రీ శ్రీ రాజావారు' సినిమా చేశారు. శనివారం ప్రసాద్ ల్యాబ్ లో ఈ సినిమా ట్రైలర్ విడుదల చేశారు. జూన్ 6న ప్రేక్షకుల ముందుకు సినిమా రాబోతోంది. హీరోయిన్‌గా సంపద నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై చింతపల్లి రామారావు నిర్మించారు. సిగరేట్ తాగే అలవాటు ఉన్న అబ్బాయి జీవితంలో అమ్మాయి ప్రవేశించిన తరువాత అమ్మాయి పెట్టిన కండీషన్ ప్రకారం సిగరేట్ తాగడం మానేశాడా? లేదా? అనే కథాంశంతో వినోదాత్మకంగా తెరకెక్కించిన సినిమా అని దర్శకుడు సతీష్ వేగేశ్న తెలిపారు. కో ప్రొడ్యూసర్ సుబ్బారెడ్డి వ్యవహరించిన ఈ సినిమాలోని ఇతర పాత్రల్లో రఘు కుంచే, రచ్చ రవి నటించారు. మళయాళ సంగీత దర్శకుడు కైలాషా మీనన్ సంగీతం అందించారు.



## వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి

పలువురు నేతలు డిమాండ్

**ప్రజపక్షం/హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని పలువురు రాజకీయ పార్టీలు నాయకులు, ప్రజా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వం వాస్తవాలు దాచి మోసం చేస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణచట్టాన్ని నిరసిస్తూ వందత్ ఈ ఇస్లామి ఇన్ హైదరాబాద్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఉభయ తెలుగు రాష్ట్రాల అఖిల పక్ష జెఎసి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జాతీయ కార్యదర్శి , మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా, తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ సింహాద్రి, ముస్లిం సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండ రాం, మాజీ ఎంపి వి.హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దిడ్డి సుధాకర్ సహా పలు ప్రజా సంఘాల ప్రతినిధులు ధర్నాకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అజీజ్ పాషా మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను కొల్లగొట్టేందుకే బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిందని ఆగ్రహంవ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ అండతో ముస్లింలకు వ్యతిరేకమైన వక్ఫ్ చట్టాన్ని తీసుకొచ్చి ముస్లింలు, మసీదుల ఆస్తులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఇది కేవలం వక్ఫ్‌తో ఈ సమస్య సమిసి పోదని, ఇతర మతాల ధార్మిక సంస్థలకూడ మతతత్వ కేంద్ర ప్రభుత్వం ఇదే విధంగా చొరబడి కబళించేస్తుందన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని ఆయన కోరారు. ఇతర నేతలు మాట్లాడుతూ దేశ రక్షణ బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని, కాపలాదారు సరిగా పని చేయకపోతేనే ఉగ్రవాదులు మన ఇంట్లో చొరబడుతారని వ్యాఖ్యానించారు. కేంద్ర పాలకులు దేశాన్ని హిందూ రాష్ట్రంగా కాకుండా బిజెపి రాష్ట్రంగా మార్చాలని ప్రయత్నిస్తోందనివారు ఆరోపించారు. ఎవరు అడగకుండానే ముస్లింలకు వ్యతిరేకంగా ట్రిపుల్ తలాక్, వక్ఫ్ వంటి చట్టాలను తెచ్చి బలవంతంగా రుద్దే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే సవరించిన వక్ఫ్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాడ్ చేశారు.



నాగోల్, బండ్లగూడలోని 'ప్రజాపక్షం' కార్యాలయంలో జరిగిన సీనియర్ సబ్ ఎడిటర్ లలితా త్రిపురసుందరి ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న నవచేతన విజ్ఞాన సమితి అధ్యక్షులు పల్లా వెంకటరెడ్డి, కార్యదర్శి బిఎస్ఆర్ మోహన్‌రెడ్డి, కోశాధికారి ఉజ్జిని రత్నాకర్ రావు, ప్రజాపక్షం ఎడిటర్ మక్కెన సుబ్బారావు, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్‌కుమార్ ఇతర సిబ్బంది తదితరులు

## పేదల ఇళ్ల కూల్చివేతలు ఆపండి

### మోదీకి నారాయణ లేఖ



**న్యూఢిల్లీ:** సుందరీకరణ పేరిట పేదల తొలగింపు ఆక్షేపణీయమని, ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని సిపిఐ కార్యదర్శి కె.నారాయణ డిమాండ్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీలోని మద్రాసీ క్యాంపు జంగాపురా బిలో పేదల ఇళ్ల కూల్చివేతలను ఖండించారు. ఈ కూల్చివేతలను ఆపాలని తక్షణమే ఆదేశాలివ్వాలని కోరుతూ ఆయన శనివారం ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. ఝుగ్గి మురికవాడలతో పాటు మద్రాసీ క్యాంపులో కూల్చివేతలను నిలిపివేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకూ జీవిక హక్కు ఉందని, శ్రమజీవులు ఎంతో కష్టంతో గూడు నిర్మించుకుంటే... సుందరీకరణ నెపంతో వాటిని కూల్చేస్తారా? ఇదేనా మీరు చెప్పే సబ్ కా సాథ్, సబ్ కా వికాస్‌కు అర్థమంటూ మోదీని నారాయణ ప్రశ్నించారు. తక్షణమే కూల్చివేతలు, బుల్డోజర్లను ఆపాలన్నారు. ఎక్కడైతే పేదల ఇళ్లు కూల్చారో అక్కడే బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి, వారికి ఫ్లాట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమిళనాడు నుంచి 50–60ఏళ్ల కిందట వచ్చి ఢిల్లీలో స్థిరపడిన ఈ బస్తీ ప్రజలకు న్యాయం చేయాలని నారాయణ కోరారు. ఈ బస్తీకి 45 కిమీల దూరంలోని నరేలాకు వెళ్లిపోవాలని, తక్షణమే ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని మద్రాసీ క్యాంపు ప్రజలకు ఢిల్లీ ప్రభుత్వం నోటీసులు ఇచ్చిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ బస్తీ ప్రజలు ఢిల్లీలోనే నిరుపేదలని, రోజువారీ కూలీలుగా, పారిశుద్ధ్య కార్మికులుగా, వీధి విక్రేతలుగా చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారన్నారు. బస్తీని ఖాళీ చేయించడమంటే వారికి ఉపాధి లేకుండా చేయడమే కాకుండా వారి పిల్లలను విద్యకు దూరం చేయడమే అవుతుందని నారాయణ ఆందోళన వ్యక్తంచేశారు. పేదల గుడిసెల తొలగింపు పనుల్లో చాలా రాష్ట్రాల ప్రభుత్వాలు నిమగ్నమయ్యాయని, మురికివాడలు ఖాళీ చేయిస్తూ పేదలకు నిలువ నీడ లేకుండా, ఉపాధి లేకుండా చేస్తున్నారని పేర్కొన్నారు. 'బుల్డోజర్లు ఆపాలని దయచేసి ఆదేశాలివ్వండి. దేశంలోని నిరుపేదలకు వ్యతిరేకమైన ఈ విధానాన్ని రద్దు చేయండి' అని ప్రధానిని కోరారు. కూల్చివేతలను ఆపడమే కాక అక్కడే పేదలకు ఇళ్లు కట్టి ఇవ్వాలని కూడా నారాయణ డిమాండ్ చేశారు.

## అడ్డుకోవడం దుర్మార్గం

**(మొదటి పేజీ తరువాయి)**

ఇజ్రాయిల్ బాంబుల వర్షం కురిపిస్తుండడమే కాకుండా వారికి ఇతర దేశాల నుంచి అందుతున్న ఆహారం, మందులను కూడా అడ్డుకోవడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు. హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో శనివారం 'పీపుల్స్ సాలిడారిటీ ఫర్ పాలస్తీన్' ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, తెలంగాణ జన సమితి (టిజెఎస్) అధ్యక్షులు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. అజీజ్ పాషా మాట్లాడుతూ యుద్ధం కారణంగా గాజాలో 20 లక్షల మంది ఆకలి దప్పికలతో చనిపోయే ప్రమాదం ఏర్పడిందని, ఈ ప్రజలకు తక్షణమే ఆహారం అందే విధంగా ఇజ్రాయిల్‌పై ప్రపంచ దేశాలు ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. స్వాతంత్రోద్యమం ముందు నుంచి కూడా మన దేశం పాలస్తీనాతో మైత్రీ బంధం కొనసాగిస్తుందని, ఆ దేశం ఏలాంటి అపదలో ఉన్నా ఆదుకుంటూ వచ్చిందన్నారు. అయితే ప్రస్తుతం ఇజ్రాయిల్‌తో అనేక వ్యాపార ఒప్పందాలు కుదుర్చకున్న ప్రధాని మోదీ తటస్థ వైఖరి అవలభిస్తున్నారని, దీనిని వీడి గాజాపై తక్షణమే యుద్ధం ఆపేలా ఇజ్రాయిల్‌పై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రొఫెసర్ కోదండరా మ్ మాట్లాడుతూ ఇజ్రాయిల్‌కు తన దే శాన్ని పరిరక్షించుకోవడంలో ఎవరికీ అభ్యంతరం లేదని, అయితే గాజాలో పాల స్తీనా ప్రజలపై కొనసాగిస్తున్న అమానవీయంగా దాడి చేయడం గర్హనీయమన్నారు. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయడమే లక్ష్యంగా కార్పొరేటింగ్ బాంబింగ్‌కు పాల్పడుతోందని, దీనిని ప్రపంచ దేశాలన్నీ తీవ్రంగా ఖండించాల్సిన అవసరముందన్నారు. యుద్ధం పేరుతో 50 వేలమందిని చంపివేయడం, లక్ష మందికి పైగా గాయాలకు గురిచేయడం సాధారణ విషయం కాదన్నారు. ఇలాంటి దుర్భర పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పాలస్తీనాలో శాంతిని నెలకొల్పేలా మన దేశం కూడా కృషి చేయాల్సి ఉందని, ఇందుకు అనుగుణంగా ప్రధాని మోదీ చర్యలు తీసుకోవాలన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ యుద్ధం కారణంగా గాజాలో చిన్న పిల్లలు మహిళలు చెత్త కుప్పల్లో ఆహారం వెతుక్కుని తినాల్సిన పరిస్థితులు రావడం కంటే దౌర్భాగ్యం ఏమి ఉండదని, ప్రపంచ వ్యా ప్తంగా మానవత్వం అనేది నశించిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అబ్బాస్ మాట్లాడుతూ యుద్ధం పేరుతో అమెరికా గాజాను ఆక్రమించుకోవాలని చూడడం సామ్రాజ్యవాద కాం క్షకు నిదర్శమన్నారు. ఎఐ టెక్నాలజీని వినియోగించుకుని పిల్లలపై రిమోట్ గన్స్ ప్రయోగించడం అత్యంత దారుణమన్నారు. యుద్ధం ఆపకపోతే ఇజ్రాయిల్‌తో చేసుకున్న వ్యాపార ఒప్పందాలను పునర్ సమీక్షించాల్సి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దేశానికి స్పష్టం చేయాలన్నారు.

## స్మృతి నష్టమే (మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. మోడీ, అమిత్‌షా ల ప్రకటనల ద్వారా రక్తపిపాస నరహంతక స్వభావాన్ని చాటుకున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. శాంతి చర్చలకు పలుమార్లు లేఖలు రాసినా పట్టించుకోలేదని ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఏప్రిల్ ఒకటి నుంచి ఇప్పటి వరకు 85 మంది మావోయిస్టులను హత్య చేశారని తెలిపారు. ఏప్రిల్ 24 నుండి మే ఎనిమిది మధ్య కర్రెగుట్టల్లో 31 మందిని హత్య చేశారన్నారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాడుతున్న 540 మందిని హత్య చేసి మావోయిస్టు రహిత భారత్ ఏర్పాటు కోసం 31 మార్చి 2026ను డేడ్‌లైన్‌గా ప్రకటించారని లేఖలో తెలిపారు. బసవరాజ్ 51 ఏళ్ల విప్లవోద్యమంలో వివిధ హోదాలలో పని చేశారని 1975లో వరంగల్ ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాడికల్ విద్యార్థి సంఘం ఏర్పాటుతో ప్రారంభమైన ఆయన విప్లవోద్యమ జీవితం సిపిఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ కార్యదర్శి వరకు సాగిందన్నారు. గంగన్న పేరుతో దళ కమాండర్‌గా బాధ్యతలు చేపట్టారని ఆ తర్వాత డివిజన్ కమిటీ కార్యదర్శిగా దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యునిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా, పోలీట్ బ్యూరో సభ్యునిగా అన్నింటి కంటే సెంట్రల్ మిలటరి కమిషన్ ఇంచార్జిగా బాధ్యతలు చేపట్టారన్నారు. 2017 నుంచి మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా బసవరాజ్ పని చేశారన్నారు. పీపుల్స్ లేబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ) బలోపేతానికి ఆయన కృషి చేశారన్నారు. 1972లో చార్‌మజూందర్ చనిపోయిన నాటి నుంచి ఆ తర్వాత అనేక మంది మరణించినప్పుడు విప్లవోద్యమం పని అయిపోయిందని ప్రచారం చేశారని కానీ అది ప్రచారంగానే మిగిలిపోయిందన్నారు. తమ జీవిత కాలం విప్లవోద్యమానికి అంకితమై పనిచేసిన అమరుల స్మారకార్థం జూన్ 11 నుంచి ఆగస్టు మూడు వరకు దేశ వ్యాప్తంగా బసవరాజ్ సహా 27 మంది అమరుల స్మారక సభలు నిర్వహించాలని మావోయిస్టు పార్టీ పిలుపునిస్తుందని లేఖలో పేర్కొన్నారు. జూన్ 10న భారతదేశ బంద్‌ను పాటించాలని మావోయిస్టు పార్టీ కోరింది. అమరుల ఆశయ సాధన కోసం విప్లవోద్యమంలో భాగస్వాములు కావాలని మావోయిస్టు పార్టీ లేఖ ద్వారా పిలుపునిచ్చింది.

## గాలి అప్పీల్ పిటిషన్ చెల్లదు

### సీబీఐ కౌంటర్ పిటిషన్ దాఖలు

**ప్రజపక్షం/హైదరాబాద్:**
ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి దోషిగా తేల్చుతూ సీబీఐ కోర్టు తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని హైకోర్టులో సీబీఐ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. గాలి ఇతరులు దోషులని కింది కోర్టు తీర్పు చెప్పిందని, దోషిగా ఉన్న వ్యక్తి ఏస్థాయిలోని వారైనా ఒక్కటేనని చెప్పింది. దోషులకు ప్రత్యేకతలు ఏమీ ఉండవంది. సీబీఐ కోర్టు విధించిన శిక్ష అమలును నిలిపివేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. శిక్షను నిలిపివేయకపోతే గాలి ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గానికి ఏం నష్టం వస్తుందో కూడా వివరించలేదని తప్పుపట్టింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ మే 6న సీబీఐ కోర్టు తీర్పు చెప్పింది. ఓఎంసీ డైరెక్టర్లు బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దన్‌రెడ్డి, గాలి పీఏ మెహఫజ్‌అలీఖాన్, గనుల శాఖ మాజీ డైరెక్టర్ వి.డి. రాజగోపాల్‌లకు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఎమ్మెల్యే గాలి జనార్దన్‌రెడ్డి అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు.

## ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ

**(మొదటి పేజీ తరువాయి)**

ఖండాల వారీగా ప్రతి ఖండం నుంచి 10 మందిని విజేతలుగా ప్రకటించి వారిని ఫైనల్ ఈవెంట్ కు పరిచయం చేశారు. ఫాస్ట్ ట్రాక్ విన్నర్‌లో ఆసియా నుంచి గెలుపొందిన మిస్ ఇండియా నందిని గుప్తా ఆ తర్వాత పోటీల నుంచి నిష్క్రమించారు. విభాగాల వారీగా సాగిన పోటీలు ప్రతి ఖండం నుంచి 10 మందిలో 5 మందిని ఎంపిక చేశారు. ఆతర్వాత జరిగిన పోటీల్లో టాప్ ఫోర్‌ను ఎంపిక చేశారు. ఈ పోటీల్లో ముగ్గురిని వెనక్కి నెట్టి థాయిలాండ్ దేశ సుందరి ఓపల్ సుచాత ప్రపంచ సుందరిమణి కిరీటాన్ని దక్కించుకుంది. ఈ పోటీల్లో ద్వితీయ స్థానంలో అమెరికా ఖండం నుంచి మార్టినిక్ దేశ సుందరి తృతీయ స్థానంలో ఆఫ్రికా నుంచి ఇథియోపియా దేశ సుందరిమణి, నాల్గో స్థానం యూరోప్ నుంచి పోలాండ్‌కు చెందిన దేశ సుందరీ ఎంపికయ్యారు. అదే విధంగా కరోనా సమయంలో సోనిసూద్ అందించిన మానవతా చర్యలకు గుర్తింపుగా ఆయనకు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ (మానవతావాది) అవార్డు అందజేశారు. అదేవిధంగా మిస్ వరల్డ్ గ్లోబల్ అంబాసిడర్‌గా సుధా రెడ్డి నియమించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com